RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 24-04-2026 శుక్రవారం | సంపుటి : 13 | సంచిక : 53 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal
Follow us on


# సమ్మె ఉధృతం

## ముమ్మరంగా ధర్నాలు, నిరసనలు, నేడు మళ్లీ చర్చలు



- పంథా మార్చి కార్మికుల నిరసనలు
- ఉదయం నుంచి అన్ని డిపోల ముందు ధర్నాలు
- పోలీసు బందోబస్తు మధ్య ప్రైవేట్ డ్రైవర్లతో బస్సులు నడిపేందుకు ప్రభుత్వం యత్నం
- పలుచోట్ల అడ్డుకున్న కార్మికులు
- పోలీసులతో వాగ్వాదం
- నర్సంపేట లో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం
- సమ్మెకు మద్దతు పలికిన బీఆర్ఎస్, బీజేపీ

### సంయమనం పాటించాలని మంత్రుల విన్నపం



వరంగల్ జిల్లా నర్సంపేటలో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) : తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు విజయవంతం అయింది. గురు వారం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట కార్మికులు ధర్నా లు చేపట్టారు. ఉదయం నుంచే డిపోల ఎదుట బైఠాయించి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినా దాలు చేశారు. దీంతో పలు జిల్లాల్లో ఆర్టీసీ కార్మికు లను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశా రు. ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న జేఏసీ నేతలను సైతం పోలీసులు అడ్డుకుని అరె స్టులు చేశారు. ఈ క్రమంలో హైదరా బాద్‌లో ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న తో పాటు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

ప్రభుత్వానికి కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉంది : తలసాని

కార్మికుల ఆందోళనల్లో బీజేపి శ్రేణులు పాల్గొంటారు : రాంచందర్ రావు

# డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యా యత్నం

# అమెరికా నౌకా దళ కార్యదర్శి రాజీనామా



వుదయం డెస్క్, ఏప్రిల్ 23 : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, అమెరికా నావికాదళ కార్యదర్శి జాన్ ఫెలాన్ తన పదవికి తక్షణమే రాజీనామా చేశారని పెంటగాన్ బుధవారం ప్రకటించింది. ట్రంప్ పరిపాలనలో ఉన్నత స్థాయిలో జరిగిన నిష్క్రమణలలో ఇది తాజాది. నావికాదళ అండర్ సెక్రటరీ హంగ్ కావో తాత్కాలిక కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెంటగాన్ ప్రతినిధి సీన్ పార్నెల్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో ధృవీకరించారు. ఫెలాన్ ఆకస్మిక నిష్క్రమణకు అధికారిక కారణం ఏదీ వెల్లడించలేదు. ఇటీవలి నెలల్లో తమ పదవులను విడిచిపెట్టిన సీనియర్ సైనిక అధికారుల పెరుగుతున్న జాబితాకు ఫెలాన్ నిష్క్రమణ కూడా తోడైంది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ రాండీ జార్జ్‌ను పదవి నుంచి వైదొలగమని కోరిన కొద్దికాలానికే ఈ పరిణామం చోటుచేసుకుంది.



# పురా వైభవానికి పులకించిపోయిన ఆదివాసీలు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (ఎఎంఎస్) : చారిత్రక చార్మినార్ ప్రాంగణం ఆదివాసీల రాకతో కోలా హలంగా మారింది. గురువారం ఉదయం ఆదివాసీ బృందం భాగ్యనగరానికి చిహ్నమైన ఈ కట్టడాన్ని సందర్శించింది. వారికి పర్యాటక శాఖ అధికారులు మంగళ వాయిద్యాల నడుమ సాదరంగా ఆహ్వానం పలికారు. సన్నాయి మేళాలు, డోలు దరువులతో మార్మోగుతున్న పరి సరాల మధ్య వారికి తిలకం దిద్ది, సాంప్రదాయబ ద్ధంగా ఘన స్వాగతం పలికారు. మొదటిసారిగా చార్మినార్‌ను సందర్శించిన ఆదివాసీలు దాని నిర్మాణ శైలిని చూసి అబ్బురపడ్డారు. ప్రాచీన కాలం నాటి శిల్పకళా వైభవం తమను ఎంతగానో ఆకట్టుకుందని పలువురు పేర్కొన్నారు. విదేశీ పర్యాటకులతో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఆ అనుభూతిని జ్ఞాపకాలుగా నిలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. నగరానికి వస్తే చార్మినార్ చూడాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నామన్నారు. ఇక్కడి స్వాగతం, ఆ మర్యాదలు మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయి అని హర్షం వ్యక్తం చేశారు. చార్మినార్ విశిష్టతను, దాని వెనుక ఉన్న చారిత్రక నేపథ్యాన్ని పర్యాటక శాఖ అధికారులు వారికి వివరంగా వివరించారు. కొందరు ఆ అద్భుత దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించారు. నగర పర్యటనలో భాగంగా తమకు లభించిన ఈ గౌరవం, ఆత్మీయత మర్చిపోలేమని ఆదివాసీ బృందం సంబురపడింది.

# ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## నర్సంపేటలో డ్రైవర్ ఆత్మహత్యాయత్నంపై ఆర్టీసీ సిబ్బంది జెఎసి ప్రకటన




హైదరాబాద్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని చేసిన ఆత్మహత్యాయత్నానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేసింది. సమ్మె డిమాండ్ల పరిష్కారం విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన అబద్ధాలు, ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగే సమస్యలను పరిష్కరించడానికి మొండి వైఖరి అవలంబిస్తున్నందుకు తట్టుకోలేక శంకర్ గౌడ్ మనోవేదనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించింది. ఈ మేరకు గురువారం ఆర్టీసీ జేఏసీ హైదరాబాద్ లో అత్యవసర సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. ఈ కార్యక్రమాలను అన్ని డిపోలకు చెందిన జేఏసి నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

### ఎంత మంది బలి కావాలి

ఆత్మహత్యాయత్నం చేసిన శంకర్ గౌడ్ 70 శాతం కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని ప్రస్తుతం ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని జేఏసీ తెలిపింది.

# మౌలాలిలో నార్కోటిక్స్ దాడి

రూ.17 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్
69.600 కిలోల అల్ప్రజోలామ్ స్వాధీనం
ముగ్గురు నిందితులు అరెస్ట్

# ప్రజాస్వామ్య విప్లవం

## తమిళనాడు, బెంగాల్‌లో ఊహించని స్థాయిలో పోలింగ్

**బెంగాల్ 91.46 %**

**తమిళనాడు 84.4 %**

*పశ్చిమ బెంగాల్‌లో, రాష్ట్రంలోని 294 స్థానాలకు గాను 152 స్థానాలకు మొదటి దశలో దాదాపు 3.60 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీకి, రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్న బీజేపీకి మధ్య హోరాహోరీగా హోరు సాగుతున్నది.*



వుదయం డెస్క్, ఏప్రిల్ 23 : ఏప్రిల్ 9వ తేదీన కేరళ, అస్సాం, పుదుచ్చేరిలలో పోలింగ్ ముగియడంతో, తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లోని 294 స్థానాలలో 152 స్థానాలకు గురువారం పోలింగ్ ముగిసింది. సాయంత్రం అయిదు గంటల సమయానికి తమిళనాడులో 82.4 వోటింగ్ శాతం నమోదు కాగా, పశ్చిమ బెంగాల్ తొలి దశలో 89.93 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇంకా పోలింగ్ సాగుతోంది. అధికారంలో ఉన్న పార్టీలకు, ఎన్డీయే కూటమికి మధ్య తీవ్రమైన పోటీతో జరుగుతున్న ఈ ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేసేందుకు తరలి రావడం విశేషం. మండుటెండలను కూడా లెక్క చేయకుండా మహిళలు, వృద్ధులు సహా ఈసారి ఓటు వేసినట్టు ఓటింగ్ శాతాలు స్పష్టం చేస్తున్నాయి. ఇంతటి వోటింగ్ శాతం ఎప్పుడూ మార్పునే సూచిస్తుంది. తమిళనాడులో, ప్రధానంగా డీఎంకే నేతృత్వంలోని కూటమి, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ మధ్య జరుగుతున్న త్రిముఖ పోటీలో 4,023 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 5.73 కోట్లకు పైగా ఓటర్లు నిర్ణయించనున్నారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తుండగా, ఏఐఏడీఎంకే నాయకుడు ఎడప్పాడి పళనిస్వామి ఐదేళ్ల తర్వాత తిరిగి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ద్రవిడ దిగ్గజాలకు గట్టి పోటీ ఎదురవుతోంది. నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎన్నికల రంగ ప్రవేశం ఈ పోటీకి ఒక కొత్త కోణాన్ని జోడించింది. పశ్చిమ బెంగాల్‌లో, రాష్ట్రంలోని 294 స్థానాలకు గాను 152 స్థానాలకు మొదటి దశలో దాదాపు 3.60 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మొదటి దశ పోలింగ్, మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీకి, రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్న బీజేపీకి మధ్య పోటీని పెంచింది. 142 స్థానాలకు, ముఖ్యంగా కోల్‌కతా, దాని చుట్టుపక్కల జిల్లాలపై దృష్టి సారించే రెండవ దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. రెండు రాష్ట్రాల్లోనూ పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. కేరళ, అస్సాం, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరితో పాటు, తమిళనాడు ,పశ్చిమ బెంగాల్‌లలో ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది.

**బెంగాల్ తొలి దశ పోలింగ్ లో చెదురు మదురు ఘటనలు**

గురువారం పశ్చిమ బెంగాల్ ఎన్నికల మొదటి దశ పోలింగ్ అనుకున్నంత సాఫీగా జరగలేదు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కొనసాగుతున్నప్పటికీ, ముర్షిదాబాద్, మాల్దా, సిలిగురితో సహా పలు నియోజకవర్గాల్లో ఘర్షణలు, హింసాత్మక ఘటనలు, ఈవీఎంలలో సాంకేతిక లోపాలు చోటుచేసుకోవడంతో పశ్చిమ బెంగాల్‌లో పోలింగ్ ఉద్రిక్తంగా సాగింది.

**ముర్షిదాబాద్‌లోని నావ్డాలో హింస :** ముర్షిదాబాద్‌లో పోలింగ్ ఉద్రిక్తతంగా సాగింది. ముఖ్యంగా నావ్డా అసెంబ్లీ నియోజకవర్గంలో పరిస్థితి తీవ్రంగా కనిపించింది. టిఎంసి, ఆమ్ జనతా ఉన్నాయన్ పార్టీ (ఎయుజెపి) వ్యవస్థాపకుడు హుమాయూన్ కబీర్ బుధవారం రాత్రి బాంబు పేలుడు చోటు చేసుకున్న ప్రాంతానికి వెళ్లినప్పుడు గందరగోళం చెలరేగింది. నావ్డాలోని పోలింగ్ స్టేషన్‌కు 50 మీటర్ల దూరంలో బాంబుదాడి ఘటనలో పలువురు వ్యక్తులు గాయపడ్డారు. బాంబు దాడి, తదుపరి హింసాత్మక ఘటనలు ముర్షిదాబాద్‌లో భద్రతా ఏర్పాట్లపై తీవ్ర ఆందోళనలను రేకెత్తించాయి. టిఎంసి, ఎయుజెపి కార్యకర్తల మధ్య రాళ్ల దాడి కూడా జరిగినట్టు వార్తలు వచ్చాయి. ఎయుజెపి వ్యవస్థాపకుడు హుమాయూన్ కబీర్ ఆ ప్రాంతానికి రావడంపై నిరసన తెలుపుతున్న టిఎంసి కార్యకర్తలు పోలీసులతో గొడవకు దిగడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. టిఎంసి మద్దతుదారులు ఒక ఎయుజెపి కార్యకర్త వాహనాన్ని ధ్వంసం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.

**ముర్షిదాబాద్ హింసపై హుమాయూన్ కబీర్**

హింసకు స్పందిస్తూ, తన మద్దతుదారులపై లాఠీ ఛార్జీ చేసిన నావ్డా పోలీసు అధికారి ఆ పని చేయకుండా ఉండాల్సింది. ఎన్నికల కమిషన్ వారిపై చర్య తీసుకోవాలి. ఇక్కడ ఒక కొత్త అధికారిని వేయాలి. అప్పటివరకూ నేను నిరసనలో కూర్చుంటాను అని హుమాయున్ కబీర్ అన్నారు.

**ముర్షిదాబాద్ హింసపై టిఎంసి ప్రతిస్పందన**

ఎయుజెపి వ్యవస్థాపకుడు హుమాయూన్ కబీర్‌ను టిఎంసి బ్లాక్

# నన్ను వివాదంలోకి లాగొద్దు

మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణే




# మందుపాతరలు అమర్చే పడవలను ధ్వంసం చేయండి

అమెరికా నౌకాదళానికి ట్రంప్ ఆదేశాలు

# భారత్ గొప్ప దేశం

## దాని అధినేత నాకు ఉత్తమ మిత్రుడు

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన



వుదయం డెస్క్, ఏప్రిల్ 23 : భారత దేశాన్ని నరక కూపం అని పేర్కొన్న వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివరణ జారీ చేశారు. దీనిపై న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ, ట్రంప్ భారతదేశాన్ని తనకు చాలా మంచి స్నేహితుడు నాయకత్వం వహిస్తున్న గొప్ప దేశంగా భావిస్తున్నారని పేర్కొంది. భారతదేశం ఒక గొప్ప దేశం, దాని అత్యున్నత స్థానంలో నాకెంతో సన్నిహిత మిత్రుడు ఉన్నారు, అని అధ్యక్షుడు పేర్కొన్నారని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

# ఎరువుల యాప్ కేసులో కౌంటర్ వేయండి

## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) : రాష్ట్రంలో యూరియా విక్రయాల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' పై హైకోర్టు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ యాప్ ఏర్పాటు, విధి విధానాలపై కౌంటర్ దాఖలు చేయాలని వ్యవసాయ శాఖను ఆదేశించింది. యూరియా కోసం యాప్ తీసుకురావడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ యాప్ రైతులకు ఇబ్బందికరంగా మారిందని దీనిని వ్యతిరేకిస్తూ రైతులు ధర్నా చేస్తున్నారని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. అయితే ప్రభుత్వం తరపు న్యాయవాది వాదన వినిపిస్తూ యూరియా సరఫరాలో పారదర్శకత కోసంమే ఈ యాప్ తెచ్చామని కోర్టుకు విన్నవించారు. యూరియాపై ప్రభుత్వం భారీగా సబ్సిడీ ఇస్తోందన్నారు. అర్హులైన రైతులకు మాత్రమే యూరియా చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కోర్టుకు వివరించారు.

# కాళేశ్వరం కేసులో కేసీఆర్ కు ఊరట కలిగించింది రేవంత్ రెడ్డే

## కేంద్రబొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) : కాళేశ్వరం అవినీతి కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమని కేంద్రబొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.

# పెట్రోల్ ధరలు పెరగవు

- పెట్రోలియం శాఖ స్పష్టీకరణ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (వుదయం) : ఐదు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయ న్న వార్తలను పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ గురువారం తోసిపుచ్చింది. ఆ వార్తలు నకిలీవని పేర్కొంటూ, ఇంధన ధరలలో ఎలాంటి మార్పు లేదని పునరుద్ఘాటించింది. పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు సంబంధించిన కొన్ని వార్తా కథనాలు వస్తున్నాయి. ప్రభుత్వం అటువంటి ప్రతిపాదనను ఏదీ పరిశీలనలో లేదని ఇందుమూలంగా స్పష్టం చేయడమైంది అంటూ మంత్రిత్వ శాఖ ఎక్స్‌పై చేసిన పోస్టులో స్పష్టీకరణ ఇచ్చింది. ఇలాంటి వార్తా కథనాలు పౌరులలో భయాందోళనలను సృష్టించేందుకు ఉద్దేశించినవి, ఇవి దురుద్దేశపూరితమైనవి, తప్పుదోవ పట్టించేవి, అని కూడా పేర్కొంది.

# ప్రపంచ ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్‌గా తెలంగాణ

## ప్రెసిషన్ ఇంజనీరింగ్ పరిశ్రమలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్కులు లీన్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ : మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్, ఏప్రిల్ 23 (ఎఎంఎస్) : తెలంగాణను కేవలం తయారీ కేంద్రంగా మాత్రమే కాకుండా 'గ్లోబల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ప్రెసిషన్ ఇంజనీరింగ్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





యాలాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రశాలు చేసుకోవాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. గురువారం యాలల మండల కేంద్రంలోని అలవేలు, సుజాత తదితరులు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం లో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపే దలందరికీ

ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం తెలిపారు.

తాండూరు నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఇంకా మిగిలిన లబ్ధిదారులు అందరికీ రెండో విడతలు ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రెండో విడత ఇల్లు మంజూరు చేసి లబ్ధిదారులందరినీ ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాలాల పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, జిల్లా ఆప్షన్స్ సంఘం మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కోహీర్ ఏం పి డి ఓ ఉదేశ్య పూర్వకంగా సస్పెండ్ చేయించారు

### బిలాల్ పూర్ పంచాయతీ కార్యదర్శి పీచ్యరాగడి (డిప్యుటేషన్)శ్వేత ఆవేదన....



కోహిర్ ఎప్రీల్ (వుదయం) ప్రతినిధిసంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలో పంచాయతీ కార్యదర్శి గ పని చేస్తున్న , నాపై వ్యక్తిగతంగా కక్ష కట్టి ఉద్దేశపూర్వకంగా కోహిర్ ఎంపీడీఓ ఇన్చార్జి డిపిఓ జిల్లా పరిషత్ సీ ఇ ఓ నన్ను సస్పెండ్ చేయడం అన్యాయం అని బిలాల్ పూర్ పంచాయతీ కార్యదర్శి శ్వేత ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంపీడీవో చాలాసార్లు డబ్బులు డిమాండ్ చేశారు. పలుమార్లు నేను ఇవ్వను అని చెప్పడంతో నాపై కక్షగట్టి నాపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసి ఇబ్బందులు గురిచేశారు.

గతంలో నే సి ఈ ఒ ఇంచార్జి డి పి ఓ నారాయణఖేడ్ వెళ్తా అని రాసి ఇవ్వు లేదంటే సస్పెండ్ చేస్తా అని బెదిరించడం జరిగింది.ఇవిషయాన్ని కమిషనర్ కి 08-04-2026 నాడు తెలియజేయడం జరిగింది.

ప్రస్తుత కోహీర్ ఎం పి డి ఓ పలు సార్లు మేము డబ్బులు ఇవ్వవలసిందిగా ఒత్తిడి కి గురి చేశారు ఒత్తిడి కి చాలా సార్లు డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇక పై డబ్బులు ఇవ్వను అని తెలిపేసరికి నా పై పగ ద్వేషం పెంచుకొని మేము పై అధికారులం మేము అనుకుంటే ఏం అయినా చేస్తాం మేము పెన్ను పెడితే ఏం అయినా అవుతది అని బెదిరించడం జరిగింది. విషయాన్ని కలెక్టర్ కి 17-04-2026 పిర్యాదు చేయడం జరిగింది అన్నింటికి సంబంధించి డి ఎల్ పి ఓ 15-04-2026 నాడు ఎంక్వైరీ చేయడం జరిగింది.కానీ ఇట్టి ఎంక్వైరీ నీ పరిగణన లో కి తీసుకోకుండా ఎం పి డి ఓ లెటర్ ఆధారంగా చేసుకుని నేను ప్రస్తుత సర్పంచ్, ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అనుమతితో డబ్బులు తీసుకున్నాను దానికి సంబంధించి అన్ని ఎం బి ,బిల్లు లు, నోట్ ఫైల్ నా దగ్గర ఉన్నది. వీటిని పట్టించుకోకుండా నిధులు దుర్వినియోగం చేశారని కక్ష్య పూర్వకంగా సస్పెండ్ చేయడం జరిగింది. వెంటనే నా సస్పెండ్ ను వెనకకి తీసుకొని నాకు ఉద్యోగం ఇవ్వాలని.. లేనిచో పంచాయతీ రాజ్ కమీషనర్ కు మానవ హక్కులు సంఘానికి పిర్యాదు చేస్తాను అనీ ఆవేదన చేస్తూ పత్రిక ప్రకటన లో విడుదల చేశారు

## అధికారంలో ఒక మాట.. ప్రతిపక్షంలో మరో మాట తగదు

**మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**



సంగారెడ్డి వుదయం జిల్లా ప్రతి నిది.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఏ పార్టీ అయినా సరే---రాష్ట్రంలో అయినా, కేంద్రంలో అయినా---ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా మాట్లాడటం సరైంది కాదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, డిమాండ్లు చేయడం సహజమేనని, కానీ అదే పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను, డిమాండ్లను పూర్తిగా మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు.రాజకీయాల్లో ఈ విధమైన ద్వంద్వ వైఖరి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్ర సగటుకన్నా మెరుగ్గా ఎస్సీ క్రైస్తవులు, కంసాలీలు

### 56 ప్రధాన కులాల మధ్య భారీ అసమానతలు..
### తెలంగాణలోని 242 కులాలపై కులగణన నివేదిక

వికారాబాద్ ఏప్రిల్ 23 (వుదయం బ్యూరో)

రాష్ట్రంలోని 56 ప్రధాన కులాల మధ్య వెనకబాటు తనంలో గణనీయమైన తేడాలున్నట్లు 'సీబీఐ' (క్యాస్ట్ బ్యాక్వర్డ్ నెస్ ఇండెక్స్) నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం.. ఓసీ కేటగిరీలో ఉన్న రెడ్లు, కాపులు, వెలమలు, కమ్మలు, రాజులు, జైనులు, అయ్యంగార్లు, బ్రాహ్మణులు, కోమట్లు తక్కువ వెనకబడిన కులాల జాబితాలో ఉన్నారు. భూమి, విద్య, ఉపాధిరంగాల్లో మెరుగైన అవకాశం రావటంతో ఈ వర్గాలు తక్కువ వెనకబాటుతో ఉన్నట్లు నివేదికలో పేర్కొంది. అత్యంత వెనకబడిన కులాలు, తక్కువ వెనుకబాటు కలిగిన కులాల మధ్య సూచీ స్కోరులో 100 పాయింట్ల తేడా ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర సగటు స్కోరు 81 కాగా... తక్కువ వెనకబడిన కులాలు సుమారు 60 పాయింట్లు తక్కువగా ఉన్నాయి. అత్యంత వెనకబడిన కులాలు కనీసం 30 పాయింట్లు ఎక్కువగా ఉన్నాయి. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే... బీసీ వర్గాలు తక్కువ వెనకబాటుతనంలో ఉన్నాయి. ముఖ్యంగా బీసీ–సీ కేటగిరీలో ఉన్న ఎస్సీ క్రైస్తవులు, బీసీ– బీలోని కంసాలీలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు సీబీఐ నివేదిక వెల్లడించింది. ఈ లెక్క ప్రకారం బీసీ వర్గాలు సమానంగా వెనకబడలేదని, కొన్నివర్గాలు సామాజికంగా, ఆర్థికంగా ఓసీ వర్గాలకు సమానస్థాయిలో అభివృద్ధి చెందాయని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. కాగా ఈ అధ్యయనం కేవలం 56 కులాలకు మాత్రమే పరిమితం కాకుండా.. రాష్ట్రంలోని మొత్తం 242 కులాలపై నిర్వహించింది. నో క్యాస్ట్, ఇతర వర్గాలను కూడా ఇందులో చేర్చారు. సుమారు 3.55 కోట్ల మంది ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని ఆధారంగా తీసుకొని కులగణన విశ్లేషణ చేపట్టినట్లు నివేదిక వెల్లడించింది.

నివాస ప్రాంతాలే జీవన స్థితిగతులకు సూచికలు

ప్రజల జీవన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ఈ నివేదికను రూపొందించింది. ఆదాయం, ఉపాధిరంగాల్లో మార్పులుండగా.. జీవన



ప్రమాణాలు మాత్రం ప్రజల స్థిరమైన అభివృద్ధి స్థాయిని ప్రతిబింబిస్తాయని నివేదిక వెల్లడించింది. పరిశుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు, గృహ సౌకర్యాల లాంటి ప్రాథమిక అవసరాలతో వర్గాల మధ్య ఉన్న అసమానతలు స్పష్టంగా బయటపడుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, దూర ప్రాంతాల్లో నివసించేవారు అభివృద్ధికి దూరంగా ఉన్నట్లు వెల్లడించింది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, రవాణా లాంటి కీలక సేవలు వీరికి అందటంలేదు. ఇళ్ల పరిమాణం, గదులసంఖ్య లాంటి అంశాలు కూడా వెనకబాటు తనాన్ని సూచిస్తున్నాయి. రెండు గదుల కంటే తక్కువున్న ఇళ్లలో నివసించే కుటుంబాలు తక్కువ జీవన ప్రమాణాలతో, మూడు లేదా అంతకంటే ఎక్కువ గదులున్న ఇళ్లలో నివసించేవారు ఎక్కువ జీవన ప్రమాణాలతో ఉన్నారు. మరుగుదొడ్ల వసతి లేకపోవటం... ఆరోగ్య సమస్యలకు దారితీస్తోంది. మహిళలు, వృద్ధుల జీవనశైలికి అడ్డంకిగా మారుతోంది. విద్యుత్తు సౌకర్యం లేకపోవటంతో విద్య, ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంటింటికి పైపులైను ద్వారా శుభ్రమైన తాగునీరు అందుబాటులో లేకపోవటంతో మహిళలపై తాగునీటి సేకరణ భారం పెరుగుతోంది.

అగ్రవర్ణాలకు వసతులెక్కువ... వెనుబడిన వర్గాలకు తక్కువ

కులాల మధ్య జీవన పరిస్థితుల్లో కూడా తీవ్ర అసమానతలున్నట్లు సీబీఐ నివేదిక స్పష్టంచేసింది. ముఖ్యంగా అగ్రవర్ణాలకు చెందిన ఓసీలు కాపులు, బ్రాహ్మణులు, రాజుల లాంటివారు జీవన పరిస్థితుల్లో ముందంజలో ఉన్నారు. వీరికి గృహాలు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్తు, పైపులైన్ తాగునీరు లాంటి వసతులు అందుబాటులో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. చారిత్రకంగా విద్య, భూమి, ఉపాధిలో ఉన్న ఆధిక్యం ఇప్పుడు జీవన ప్రమాణాల్లో కూడా కనిపిస్తోంది. ఎస్సీ మాదిగలు, బేడ, ఎస్టీ కోలం, కోయ, గోండు వర్గాలు తీవ్ర వెనకబాటులో ఉన్నట్లు తేలింది. మౌలిక వసతుల కొరతతో వీరి జీవన ప్రమాణాలు దిగువ స్థాయిలో ఉన్నాయి. బీసీ వర్గాల్లో విభిన్న పరిస్థితులు నెలకొన్నాయి. బీసీ– సీ కేటగిరీలోని ఎస్సీ క్రైస్తవులు.. వెలమలు, కమ్మలు, కోమట్లు, రెడ్లతో సమానస్థాయిలో ఉన్నారు. బీసీ–డీ మాలి, ఒడ్డెర, ఎస్సీ మహార్లు, ఎస్సీ మాల సాలే వర్గాలు వెనకబాటుతనంలో కొనసాగుతున్నాయి.

అయ్యంగార్లలోనే కులాంతర వివాహాలు అధికం

రాష్ట్రంలో కులాంతర వివాహాలు అత్యధికంగా చేసుకుంటున్న సమాజికవర్గాల్లో అయ్యంగార్లు (అయ్యర్) మొదటి స్థానం(12 శాతం)లో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో బీసీ– సీ వర్గంలోకి వచ్చే ఎస్సీ క్రిస్టియన్లు (9.9 శాతం) ఉన్నారు. ఓసీ కులాల్లో అయ్యర్ల తర్వాత అత్యధికంగా కులాంతర వివాహాలు చేసుకుంటున్నవారిలో రాజు, కాపు, బ్రాహ్మణ, ముస్లిం, కమ్మ, జైనులు ఉన్నారు. బీసీల్లో ఎస్సీ క్రిస్టియన్ల తర్వాత బీసీ–ఏ వర్గంలో భాగమైన గంగిరెద్దులవారు, అగ్నికుల క్షత్రియులు, జంగాల వారు అధికంగా కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. ఎస్టీల్లోని కొలాము (2.6)ల్లో అతి తక్కువగా కులాంతర వివాహాలు జరుగుతున్నాయి.

31శాతం కుటుంబాల వార్షికాదాయం రూ.లక్షలోపే

రాష్ట్రంలోని 31 శాతం కుటుంబాల వార్షికాదాయం రూ.లక్షలోపే ఉందని సర్కారు తెలిపింది. బేడ, వడ్డె, ఎరుకల, ముదిరాజ్, మాదిగ కులాలవారి ఆదాయం అతితక్కువగా ఉండగా.. వెలమ, కమ్మ, రాజు, బ్రాహ్మణ, కాపు, వైశ్య కులాలవారిలో ఆదాయం ఎక్కువగా ఉన్నట్టు వెల్లడించింది. ప్రాంతాల వారీగా చూస్తే.. గ్రామాల్లో అత్యధిక శాతం కుటుంబాల వార్షికాదాయం రూ.లక్ష లోపే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్టీ, బీసీ కులాల్లో చాలా వరకు అతితక్కువ ఆదాయ వర్గంలో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో సగటు వార్షికాదాయం రూ.1.50 లక్షల వరకు ఉందని సర్కారు తెలిపింది. కొన్ని కులాల్లో మాత్రం రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్నట్టు వెల్లడించింది

# సంగారెడ్డి యువతకు సువర్ణావకాశం

### ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ప్రారంభం
### మై భారత్ ద్వారా దరఖాస్తులు

సంగారెడ్డి, ఏప్రిల్ 23:వు దయం జిల్లా ప్రతి నిది. యువతకు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ప్రారంభమైంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థల్లో పని అనుభవాన్ని పొందే అవకాశం కల్పిస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాకు చెందిన అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మై భారత్ (వీ దీప్తుతీఫ్) జిల్లా కేంద్రం సూచించింది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 9,000 స్టైపెండ్‌తో పాటు ఒకేసారి రూ. 6,000 జాయినింగ్ గ్రాంట్ అందజేస్తారు. ఇంటర్న్‌షిప్ వ్యవధి 6 లేదా 9 నెలలుగా ఉంటుంది.

**అర్హతలు**

18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ప్రస్తుతం పూర్తి స్థాయి ఉద్యోగంలో ఉండకూడదు. 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం**

అభ్యర్థులు తమ విద్యార్హతలు, ఆసక్తి ఉన్న రంగాన్ని బట్టి అధికారిక పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు.

మరిన్ని వివరాలకు 9963056730 ను సంప్రదించవచ్చు.

## శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



**కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి కొనియాడారు.**

వనపర్తి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని స్థానిక భగీరథ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వేడుకలకు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐ డి ఓ సి ఆవరణలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు సైతం హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని కొనియాడారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారని అన్నారు. భగీరథ జయంతి సందర్భంగా సగరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు, సగర సంఘం నాయకులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సరం పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి)



తెలంగాణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు గురువారం తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల (మహిళలు) యందు ఇంపాక్ట్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినుల తల్లిదండ్రుల సమక్షంలో నూతన విద్యా సంవత్సరం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ సమీపంలో ఉన్న పోచమ్మగడ్డ తండాకు చెందిన గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ రాజేష్, పంచాయతీ బోర్డు సెక్రటరీ ఆనంద్,తెలంగాణ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ( మహిళలు ) ప్రధాన ఆచార్యులు, అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. ఈ సమావేశం లో 2026-27 విద్యాసంవత్సరం కొరకు విద్యార్థినుల ప్రవేశం కొరకు, అడ్మిషన్స్ బ్రోచర్, పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రగతి విద్యార్థినులు పొందిన ఫలితాలు, విజయాలగురించి తెలియజేశారు. పంచాయతి సెక్రటరీ ఆనంద్ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి డిగ్రీ విద్య అవశ్యకత గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులను సన్మానించారు.

# బస్సు డిపో వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి)



టీజీఎస్ఆర్టీసీ జే ఏ సి సమ్మె నేపథ్యంలో నారాయణపేట పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోను గురువారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ క్షేత్రస్థా యిలో సందర్శించి, భద్రతా ఏర్పాట్లను అక్కడి పరిస్థితు లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య తో మాట్లాడి బస్సుల రాకపోక లు డిపో వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవ ర్లు ఇతర సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని, వారికి పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రజా రవాణా వ్యవస్థకు ఆటంకం కలిగించే ప్రయత్నం చేసినా, లేదా ప్రభుత్వ ఆస్తులైన బస్సులకు నష్టం కలిగించినా సహించేది లేదని హెచ్చరించారు. చట్టా న్ని అతిక్రమించి ఆందోళన లకు దిగేవారిపై, విధులను అడ్డుకొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని అక్కడి అధికారుల ను ఆదేశించారు. జిల్లా లోని రెండు డిపోలలో పరిస్థితి శాంతియుతంగా కొనసాగు తోంది, ఆర్టీసీ విధులకు హాజ రయ్యే ఉద్యోగులు ఎవరు భయపడకుండా తమ విధు లకు హాజరు కావాలని అందుకు పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుంది అని తెలిపినారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రవాణా సౌకర్యా లు కొనసాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ తో పాటు ఎస్ బి ఎస్సై నరేష్, ఎస్సై లు వెంకటేశ్వ ర్లు, రాజు పోలీసు సిబంది ఉన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు సమ్మె విరమించం

### .32 డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి: ఇందూరు రాజు

శంకర్‌పల్లి ఏప్రిల్ 23 (వుదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు న్యాయం చేయాలని టీజీఎస్ ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘ నాయకులు, కండక్టర్ ఇందూరు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శంకర్‌పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన ఈ సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.



ఈ సందర్భంగా ఇందూరు రాజు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలందరికీ సమాన న్యాయం చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల జీవనోపాధి, కుటుంబాల భద్రత, ఉద్యోగ స్థిరత్వం వంటి అంశాలు కీలకంగా మారాయని, వీటిపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.

రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఇందూరు రాజు స్పష్టం చేశారు. జీతాల పెంపు, బకాయిల చెల్లింపు, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమ పథకాలు అమలు, పెన్షన్ అంశాలు తదితర డిమాండ్లు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం వీటిపై తక్షణమే చర్చలు జరిపి స్పష్టమైన నిర్ణయం తీసుకుంటేనే కార్మికుల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఆర్టీసీని విలీనం చేసే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మెను విరమించేది లేదని ఇందూరు రాజు హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం చివరి వరకు పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం కార్మికుల సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

# మోకిలా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎండి అజర్‌కు ఘన సన్మానం

### .యువత శక్తినే పార్టీ బలం చేసుకోవాలి: నాగేందర్ రెడ్డి



శంకర్‌పల్లి ఏప్రిల్ 23 (వుదయం) శంకర్‌పల్లి మండలం మోకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన ఎండి అజర్‌ను మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. నూతన యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు యువతే బలమని పేర్కొంటూ కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ సంతోష్ గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బడే సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువ నాయకులు మరింతగా శ్రమించి ప్రజల సమస్యలపై పోరాడాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయడంలో యువత పాత్ర కీలకమని, ప్రజలకు చేరువగా ఉంటూ సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా నూతనంగా ఎంపికైన యూత్ అధ్యక్షుడు ఎండి అజర్‌ను నాయకులు అభినందిస్తూ, భవిష్యత్‌లో పార్టీ కోసం మరింత క్రియాశీలంగా పనిచేసి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. గ్రామ యువతను సంఘటితం చేసి పార్టీకి బలంగా నిలబెట్టే విధంగా ముందడుగు వేయాలని సూచించారు. ఎండి అజర్ కూడా తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాధవి సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ఎండి నయీమ్, ఖాదర్ పాషా, వార్డు సభ్యులు శ్రీను, చేవెళ్ల రాజు, లతా లక్ష్మణ్, కిరణ్, చాకలి ఉమారాణి, ప్రసాద్, అనిల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు



ఊర్కొండ ఏప్రిల్ 23 (వుదయం) శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఊర్కొండ మండపరిధిలోనీ ఊరుకొండపేట గ్రామంలో సాగర సంఘం గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర సంగం నాయకులు మాట్లాడుతూ.. భువి నుండి దివికి గంగను తీసుకువచ్చిన మహర్షి శ్రీ భగీరథ మహర్షి అని, అలాంటి గొప్ప మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్పవిషయమన్నారు.శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపని శ్రీనివాసులు వార్డు సభ్యులు రామాంజనేయులు, నాయకులు మనోహర్ రెడ్డి, వహిదోద్దీన్, అంజయ్య ,అరవింద్, ప్రసాద్, అమీర్, సాగర సంఘం నాయకులు రవీందర్, గోవర్ధన్, తిరుపతయ్య ,బీముడు, రవి, రామదాసు, రాము, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

### సగర కులాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అదనపు కలెక్టర్ ఆర్. పాండు



సంగారెడ్డి,వుదయం జిల్లా ప్రతి నిది.ఉప్పర సగర కులస్తుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. పాండు తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.గురువారం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, జ్యోతి ప్రజ్వలన చేసి భగీరథుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భగీరథుడి మహత్తర తపస్సు వల్ల గంగను భూమిపైకి తీసుకువచ్చినట్లు, రాష్ట్ర ప్రభుత్వం కూడా “భగీరథ ప్రయత్నం”తో ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఉన్నత లక్ష్యాలతో కృషి చేయడం భగీరథ ప్రయత్నంగా చెప్పుకుంటామని, ఆయన స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్ మాట్లాడుతూ, భగీరథ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఎంత కష్టాన్నైనా లెక్క చేయకుండా లక్ష్యాన్ని సాధించిన వ్యక్తిని భగీరథుడితో పోలుస్తారని చెప్పారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ ఉపాధి పథకాల అమలులో సగర కులాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.ఉప్పర సగర జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ, భగీరథుడు దీక్ష, సహనానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో భగీరథ విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం కేటాయించాలని కోరారు. అలాగే సగర కులస్తులను డి గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ అఖిలేష్ రెడ్డి, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అమర్ జ్యోతి, కార్యాలయ పరిపాలనాధికారి విద్యాసాగర్, అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉప్పర సగర సంఘ సభ్యులు హాజరయ్యారు.

# మహిళల భద్రత సామాజిక బాధ్యత

### – పరిశోధనాంశాలను వివరించిన సైకాలజీ అధ్యాపకురాలు డాక్టర్ అఫ్రీన్ వసీం



పటాన్చెరు (వుదయం):మహిళలు భయం లేకుండా స్వేచ్ఛగా జీవించగల వాతావారణాన్ని సృష్టించడానికి సామూహికంగా బాధ్యత వహించాలని గీతంలోని అప్లైడ్ సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అఫ్రీన్ వసీం అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ‘పరిశోధన చర్చల’ శ్రేణిలో భాగంగా ఐదవ సెమినార్ ను గురువారం నిర్వహించింది. ‘భయంలో జీవించడం: భారతదేశంలోని మహిళలపై లైంగిక హింస ముప్పు యొక్క మానసిక ప్రభావం’ అనే శీర్షికతో జరిగిన ఈ ఉపన్యాసం, లైంగిక హింస యొక్క నిరంతర ముప్పు కారణంగా మహిళలు మోస్తున్న, విస్తృతంగా వ్యాపించి ఉన్న, తరచుగా విస్మరించబడే మానసిక భారాన్ని పరిశీలించింది. ఈ భయం వారి మానసిక ఆరోగ్యాన్ని, ప్రవర్తనను, రోజువారీ నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తుందో డాక్టర్ వసీం వివరించారు.అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన ‘అనాలిసిస్ ఆఫ్ సోషల్ ఇష్యూస్ అండ్ పబ్లిక్ పాలసీ’ (వైలీ) జర్నల్ లో ప్రచురితమైన ఆమె పరిశోధన, అందులోని ప్రధాన అంశాలను డాక్టర్ వసీం వివరించారు. అనుభవపూర్వక పరిశోధనల ఆధారంగా, సమాజంలో లోతుగా పాతుకుపోయిన, ఈ సవాళ్లను పరిష్కరించడానికి మరింత అవగాహన, విధానపరమైన జోక్యం, బలమైన సహాయక వ్యవస్థల ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు.‘భయం యొక్క పటం’గా వర్ణించిన ఆరు కీలక అంశాలను డాక్టర్ వసీం సమర్పించారు. బహిరంగ ప్రదేశాలలో నిరంతర అతి జాగరూకత, మారిన జీవన విధానాలు-పరిమితమైన చలనశీలత, మహిళలు అవలంబించే సర్దుబాటు పద్ధతులు, ఆందోళన-భావోద్వేగ అలసట వంటి మానసిక ప్రభావాలు, రక్షణ పేరుతో కుటుంబం విధించే ఆంక్షలు, వ్యవస్థాగత మార్పు కోసం పెరుగుతున్న డిమాండ్లతో పాటు శారీరక హింస లేకపోయినా, భయమే నిజమైన హానిని కలిగించగలదని ఆమె అభిప్రాయపడ్డారు. అర్థవంతమైన సంస్కరణల కోసం పిలుపునిస్తూ, సకాలంలో న్యాయం, బలమైన చట్ట అమలు, సహాయక కుటుంబ వాతావరణం, బాధితులను నిందించే వైఖరులను సవాలు చేసే సాంస్కృతిక మార్పు యొక్క ఆవశ్యకతను డాక్టర్ వసీం నొక్కి చెప్పారు. న్యాయమైన సమాజానికి మహిళల భద్రతను నిర్ధారించడం ప్రాథమికమని స్పష్టీకరిస్తూ, ఆమె తన ఉపన్యాసాన్ని ముగించారు. జీఎస్ హెచ్ఎస్ సంస్థాగత పరిశోధన కమిటీ నిర్వహించిన ఈ చర్చాగోష్ఠిలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సమకాలీన భారతదేశంలో లింగం, భద్రత, మానసిక శ్రేయస్సుపై విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహిస్తూ, ఆసక్తికరమైన చర్చతో ఈ సమావేశం ముగిసింది.

# 26వ తేదీన అధికారికంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి.



సంగారెడ్డి వుదయం

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ తెలిపారు. వాసవి మహా సంస్థాన్ పాలకవర్గ సమావేశం గురువారం ఆర్యవైశ్య భవనంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 26వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అతిథిగం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో అధికారికంగా నిర్వహించి వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి కార్యక్రమంలో ఆర్యవైశ్యులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈల్లింతల రాజు, కోశాధికారి జూలకంటి మల్లేశం, కార్య నిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు ఆమెటి మహేందర్ సభ్యులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లలు జాగ్రత్త



మెదక్ జిల్లా(వుదయ ప్రతినిధి)

వేసవి సెలవుల్లో పిల్లలతో కలిసి తల్లిదండ్రులు ఆడడం పాడడం చేయాలి అని, పిల్లలకు కథలు చెప్పడం వారు చెప్పిన కథలు వినడం చేయాలని, అదే విధంగా అంకెలతో ఆటలు పనులు చేయించాలని, వంట వార్పు నేర్పించాలని, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టీవీలలో వార్తలు వినడం అలవాటు చేయాలని, విద్యార్థులను ఇంటి వద్ద జాగ్రత్తగా చూసుకోవాలని రాంపూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి ఈరోజు జరిగిన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో మూడు తరగతి గదులు కట్టించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరు గ్రామ పాఠశాలలోనే చదవాలి అని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఇందులో ఏపీసీ చైర్మన్ శ్రీమతి యాదమ్మ పంచాయతీ సెక్రెటరీ చంద్రహాస్ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, సయ్యద్ తల్లిదండ్రులు రాజు గౌడ్, బాలరాజు, వెంకటస్వామి గౌడ్, దుర్గరాజు, బాల లక్ష్మి, నవ్య, రాజేశ్వరి, శిరీష, లత, ఫరీదా తదితరులు 50 మంది తల్లిదండ్రులు పాల్గొన్నార

# ఉత్తమ విద్యార్థులకు కిరీటాలతో ఘన సన్మానం

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) ఉత్తమ విద్యార్థులకు కిరీటాలు ధరించి ఘనంగా సన్మానించారు.తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి జాజాపూర్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ఉత్తమ విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ కిరీటాలను ధరింపజేసి, ప్రగతి పత్రాలు బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు పోటీపడి చదవాలని కోరారు.ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన అందించబడుతుందని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సంపూర్ణంగా సాధ్యమవుతుందని తెలియజేశారు.

వేసవిలో తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని

వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తల్లిదండ్రుల



సమావేశం విద్యార్థులు

మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు ఎండలోకి పంపవద్దు. తలకు టోపీ,తువ్వాలు కట్టుకోవాలని సూచించారు. రోజుకు కనీసం 3-4 లీటర్లు నీరు తాగించాలి. బయటి కూల్‌డ్రింక్స్, ఐస్, జంక్ ఫుడ్ వద్దు. మజ్జిగ, కొబ్బరినీళ్లు, పుచ్చకాయ, కీరదోస ఇవ్వాల లేత రంగు, వదులుగా ఉండే కాటన్ బట్టలు వేయించాలి అన్నారు. రోజూ 1 గంట ఉదయం లేదా సాయంత్రం చదువుకోవాలని ఎండ వేళ చదువు వద్దు అని,వేసవి సెలవులు అని టీవీ, మొబైల్‌కి అలవాటు చేయరాదన్నారు. రోజుకు 1 గంట మించవద్దు చిత్రలేఖనం, కథల పుస్తకాలు, ఇంటి పనుల్లో సాయం చేయాలన్నారు.చెరువులు, కాలువల దగ్గరికి ఒంటరిగా పంపవద్దు. పెద్దవాళ్లు లేకుండా నీటిలో దిగరాదన్నారు.కూలర్, ఏసి లు ఆన్‌లో ఉండగా తడి చేతులతో ముట్టుకోవద్దని ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. చెప్పులు లేకుండా బయట తిరగనివ్వద్దు

పండ్లు, కూరగాయలు ఎక్కువగా వాడాలనిఈ వేసవిలో మా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడతామని, వడదెబ్బ నుండి రక్షించుకుంటామని, చదువుతో పాటు మంచి అలవాట్లు నేర్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్ ,మధుసూదన్ ,మంగళ, భాను ప్రకాష్, లక్ష్మణ్, నిర్మల ,నరసింహ, నర్సింలు, శశిరేఖ ,శ్రీదేవి ,శిరీష, వెంకటేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమృత్ పనుల్లో వేగం పెంచాలి

- నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్
- ధర్మపురిలో అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ

ధర్మపురి ఏప్రిల్23(వుదయం విలేకరి ):కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 కింద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల.నాగలక్ష్మి, కమిషనర్ శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకర్ల నిర్మాణ పనుల ను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందు కు అమృత్ పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నా రు.నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదని కాంట్రాక్టర్లను



హెచ్చరించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పు డు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్పర్సన్ వేముల. నాగలక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నిరంతరాయంగా రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.పనుల్లో తలెత్తే సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించి, పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ నరసింహుడి సేవలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ధర్మపురి,ఏప్రిల్ 23( వుదయం విలేకరి ): ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు,అధికారులు సంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించి న అనంతరం, వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజే శారు.?ఈ సందర్భంగా దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్ ఎమ్మెల్యేను శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు,అర్చకులు నంబి నరసింహమూర్తి, చక్రపాణి కిరణ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల ఏర్పాటుకు సిద్ధం కండి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్

వెల్దండ ఏప్రిల్ 23 (వుదయం) వెల్దండ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను నెల 27 వరకు పూర్తి చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలలో



ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు అందరు కలిసి ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ లను నియామకాలు చేపట్టి పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని రాష్ట్ర ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ కమిటీల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు



“అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశాన్ని నరకకూపం అని అభివర్ణించారు. ఈ వ్యాఖ్య అత్యంత అవమానకరమైంది. భారత్‌కు వ్యతిరేకమైనది. ఇది ప్రతి భారతీయుడిని బాధిస్తుంది,"ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లి, తీవ్ర అభ్యంతరం తెలియజేయాలి. అయితే, ఇప్పటివరకు ఆయనకున్న రికార్డును బట్టి చూస్తే, ఆయన ట్రంప్ ముందు ఏమైనా మాట్లాడతారని ఆశించలేం. ట్రంప్ పదేపదే భారతదేశంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు, కానీ మోడీ మౌనంగా ఉండిపోయారు. నరేంద్ర మోడీ ఒక బలహీనమైన ప్రధాని, దాని పర్యవసానాన్ని యావత్ దేశం అనుభవిస్తోంది.”

* – భారత జాతీయ కాంగ్రెస్


## వే'మన'పద్యం

ఇమ్ము దప్పువేళ నెమ్మెలన్నియుమాని

కాలమొక్కరీతి గడప వలయు

విజయు డిమ్ము దప్పి విరటుని గొల్వడా

విశ్వదాభిరామ వినురవేమ.



## సంపాదకీయం

# బెంగాల్, తమిళనాడులో ఓట్ల కుంభవృష్టి

మండు వేసవిలో ఓట్ల కుంభవృష్టి కురుస్తోంది. ప్రజాస్వామ్య భారతి నవోదయాన్ని ప్రసవిస్తోంది. ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉత్సాహం ప్రజల్లో వెల్లి విరుస్తోంది.ఇది మంచి చైతన్యం. ఈ విడత నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న ఎన్నికల్లో పోరు హోరాహోరీగా సాగడం పోలింగ్ శాతాలు ఇంతగా పెరగడానికి ప్రధాన కారణం అయితే అయిండ వచ్చు. ఇంతకు ముందు ఈ నెల 9 తేదీన జరిగిన ఎన్నికల్లో అస్సాం లో 84.42 %, కేరళలో 75.01% పోలింగ్ రికార్డు అయ్యింది. ఇప్పుడుగురువారం నాడు పోలింగ్ జరిగిన బెంగాల్, తమిళనాడుల్లో కూడా అదే తిరిగి సంభవించింది . గురువారం నాడు బెంగాల్ తొలి దశ పోలింగులో 91.46 శాతం, తమిళనాడు లో 84.4 శాతం ఓట్లు పోలయ్యాయంటే ఇంతకు మించిన ఓటు చైతన్యం ఇంకేమి ఉంటుంది?.ఒకప్పుడు బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, తెలంగాణ,పంజాబ్, రాజస్థాన్, జమ్ము కాశ్మీర్, ఝార్ఖండ్ ,గుజరాత్ లలో జాతీయ సగటు పోలింగ్ 68.40 శాతం కంటే తక్కువ ఓటింగ్ నమోదు అయ్యేది.క్రికెట్ పోటీ, అందులోనూ భారత్ -పాకిస్థాన్ మధ్య జరుగుతుంటే ఆ రోజు పోలింగ్ కు డుమ్మా కొట్టడం మన నగర నాగరక జనానికి వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికీ నగరాల్లో అత్యధిక విద్యావంతులుండే ప్రాంతాల్లో ఓటింగ్ స్వల్పంగా నమోదు కావడం మామూలే. పేదలే క్రమం తప్పకుండా పోలింగ్ లో పాల్గొంటారు. డబ్బు ఆశతో వారు ఓటును అమ్ముకుంటారనే విమర్శ సంగతి ఎలా ఉన్నా పోలింగ్ కు ప్రాణం వారే.ఈ విడతలో పోలింగ్ జరిగిన రాష్ట్రాల్లో నమోదవుతున్న అతి భారీ పోలింగ్ దేశంలో ప్రజాస్వామ్య మనుగడకు ప్రాణం వంటిది. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న భారతీయ జనతా పార్టీ దక్షిణాది సహా అన్ని రాష్ట్రాల్లో అంతటా తానే అధికారంలో ఉండాలనే పట్టుదలతో ప్రశ్నించదగిన తోవలన్నిటినీ తొక్కుతున్నదనే అభిప్రాయం ఏర్పడి ఉంది. అందుచేత ఇంత భారీ పోలింగ్ లు ఎటువంటి ఫలితాలను ఇస్తాయో అన్న ఉత్కంఠ నరాలు తెగిపోయే స్థాయిలో నెలకొని ఉంది. ఓటర్ల విజ్ఞతకు ఈ ఫలితాలు గీటురాళ్ల వంటివి అనడం అతిశయోక్తి కాబోదు.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# బంగ్లాదేశ్ కంటే వెనుకబడిన జిడిపి

వికసిత్ భారత్ పేరుతో దేశ జిడిపిని 2047 మూడో, రెండో స్థానానికో తీసుకుపోతారని జనమంతా ఎందురు చూస్తున్నారు. అయితే అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం ప్రపంచ జిడిపిలో భారత్ ఆరోస్థానానికి పడిపోయింది.తలసరి జిడిపి మనది 2.81వేల డాలర్లు కాగా బంగ్లాదేశ్ 2.91వేలతో ఎగువన ఉంది. చైనా 14.87వేలతో ఇంకా ముందుంది.బంగ్లాదేశ్‌తో పోలుస్తారా అంటూ కాషాయ దళాలు వీధుల్లో వీరంగం వేస్తే కుదరదు.చేదు నిజాలను అంగీకరించకతప్పదు మరి.ఇది ఐఎంఎఫ్ చెప్పిన సమాచారం. 1980 నుంచి 2000 వరకు రెండు దేశాల మధ్య స్వల్పతేడా ఉంది.మోడీ అధికారానికి వచ్చిన సమయంలో మనకంటే బంగ్లాదేశ్ వెనుకబడి ఉంది.పన్నెండేళ్ల మోడీనోమిక్స్ అభివృద్ధి పథంలో దేశం నడిచిందని చెప్పిన తరువాత ఇప్పుడు మనం వెనుకబడిపోయాం.ఎంత చెట్టుకు అంతగాలి అంటారు గానీ, బంగ్లాదేశ్ చిన్న చెట్టు నుంచి ఎక్కువగా వస్తోంది.మొత్తం జిడిపిని జనాభాతో భాగిస్తే వచ్చేదే తలసరి, ఇది వేదగణితంలో కూడా మారదు మరి. దీన్ని చూస్తుంటే ఒక సినిమాలో ఏమిరా బాలరాజూ నీవలన దేశానికి ఉపయోగం ఏమిటి అన్న మాట గుర్తుకు వస్తున్నది. ఇరాన్‌మీద జరుగుతున్న యుద్ధంతో మనకేం సంబంధం లేదు, మన మీద ఎలాంటి ప్రభావం పడదని కేంద్ర ప్రభుత్వ పెద్దలు చెబుతున్న తరుణంలో ఐఎంఎఫ్ నివేదిక వెలువడింది. ఒక్కసారిగా నాలుగో స్థానం నుంచి ఆరుకు దిగజారిందంటే మన వృద్ధి ఎంత బలహీనంగా ఉందో ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఆర్థిక స్థితి గురించి ఐఎంఎఫ్ ఏప్రిల్ నెలలో వేసిన అంచనాలు పరిస్థితిని వెల్లడించాయి. అయితే నాలుగు లేదా ఆరులో ఉన్నప్పటికీ సమీప దేశాలతో పోలిస్తే తేడాలు పెద్దగా లేవు. ఉదాహరణకు వంద నాలుగో స్థానం అనుకుంటే 101ఐదో స్థానం మాదిరిగా చెప్పుకోవచ్చు.తాజా ఐఎంఎఫ్ అంచనా ప్రకారం అమెరికా 32.38,చైనా 20.85,జర్మనీ 5.5, జపాన్ 4.38, బ్రిటన్ 4.26, భారత్ 4.15, ఫ్రాన్సు 3.27లక్షల కోట్ల డాలర్ల జిడిపి కలిగి ఉన్నాయి. అందువలన నాలుగు నుంచి ఆరు స్థానాల వరకు ఉన్న దేశాల్లో ఏ చిన్న మార్పు వచ్చినా వరుస మారుతున్నది.మన స్థానం ఎందుకు తగ్గుతున్నట్లు ? పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఎన్ని స్టెరాయిడ్లు ఇచ్చినా ఫలితం ఎందుకు రావటం లేదు !

రూపాయి పతనం గురించి మోడీ, ఇతర బిజెపి నేతలు మన్మోహన్ హయాంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుకు తెచ్చుకుంటే ఆడపిల్లలకంటే ఎక్కువగా సిగ్గుపడిపోతారు గనుక ఇప్పుడు మాట్లాడటం లేదు, కిందపడినా గెలుపు మాదే అన్నట్లుగా ఉన్నారు. గతంలో రూపాయి పతనమైతే మన్మోహన్ సింగ్ చేతగానితనం, అవినీతి అన్నారు.ఇప్పుడు మరోవిధంగా మాట్లాడుతున్నారు. నరం లేని నాలుకల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంతమంచిది.వ్యవస్థా సంబంధిత సమస్యల కంటే రూపాయి మార్పులే జిడిపి స్థానం పడిపోవటానికి కారణమని, రానున్న సంవత్సరాలో భారత్ పుంజుకుంటుందని ఐఎంఎఫ్ చెప్పింది.జోతిష్కాలన్నీ అలాగే ఉంటాయి. ప్రపంచ జిడిపి లెక్కలన్నీ అమెరికా డాలర్లలోనే ఉంటాయి.అందువలన డాలర్‌తో ప్రతిదేశ కరెన్సీ విలువను బట్టి పరిస్థితి మారుతూ ఉంటుంది.మనదేశంలో ఉత్పత్తి ఉన్నది ఉన్నట్లుగానే ఉన్నప్పటికీ రూపాయి విలువ పతనమైతే విలువ పడిపోతుంది. గడిచిన ఏడాది కాలంలో రు.80లలో ఉన్న మారకం రు.90లోకి పతనమైంది.అందుకే డాలర్ల లెక్కలో మన జిడిపి తగ్గింది.ఇటీవల జరిగిన పరిణామాలన్నీ మన రూపాయి పాపాయి మీద వత్తిడిని మరింతగా పెంచాయి. ముడిచమురు ఉత్పత్తిలో మోడీ అధికారం లోకి వచ్చేనాటికి దేశంలో 37.4మిలియన్ టన్నుల నుంచి ప్రస్తుతం 25మి.టన్నులకు పడిపోయింది, సహజవాయు ఉత్పత్తి కూడా తగ్గింది.ఈ మేరకు విదేశీ దిగుమతుల మీద ఆధారపడాల్సి వస్తున్నది.దీనికి గాను డాలర్లు కావాలి, వాటిని కొనుగోలు చేయాలంటే మన రూపాయి విలువ పతనం అవుతున్నది. ఇటీవలి కాలంలో మన స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిన వారు పెద్ద మొత్తంలో లాభాలు దండుకొని వెనక్కు తీసుకోవటం కూడా డాలర్లు తరలిపోవటానికి ఒక కారణం. తన డాలరు పెత్తనాన్ని కాపాడుకొనేందుకు ఇరాన్ వంటి దేశాలనే తన గుప్పెట్లో పెట్టుకొనేందుకు చూస్తున్న అమెరికా తన కరెన్సీ విలువ పతనం కాకుండా చూస్తున్నది. భారత ఆర్థిక సంవత్సరం 2025-26లో మన వృద్ధి రేటు 6.5శాతం ఉన్నప్పటికీ కరెన్సీ విలువ పదకొండుశాతం పతనం కాగా జపాన్ ఎన్ 10, బ్రిటన్ పౌండ్ రెండు శాతాల చొప్పున పెరిగాయి. అందుకే స్వల్పంగానే అయినప్పటికీ అవి రెండు మనలను వెనక్కు నెట్టి పైకి వెళ్లాయి. మన జిడిపి లెక్కింపు ప్రాతిపదిక సంవత్సరాన్ని మార్చిన కారణంగా తగ్గిపోయినట్లు కొందరు చెబుతున్నారు, అదే వాస్తవం అయితే అంతకు ముందు పాత ప్రాతిపదిక సంవత్సరాన్ని తీసుకొని ఎక్కువగా చూపి జనాన్ని మభ్యపెట్టారని అనుకోవాల్సి ఉంది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం వలన మనకెలాంటి ఇబ్బంది లేదని కేంద్ర ప్రభుత్వ పెద్దలు భరోసా ఇస్తున్నారు. అలా జరగాలనే జనం కోరుకుంటున్నారు.అది నిజమా !ఇల్లు కట్టేటపుడు, పెళ్లి కుదిరిన తరువాత వాటిని పూర్తి చేసేందుకు అవసరమైతే ఎక్కడబడితే అక్కడ అప్పు తెచ్చి ముగించటం తెలిసిందే. తరువాతే అసలు కథ మొదలౌతుంది.యుద్ధ ప్రభావం కూడా అంతే.మనకు అవసరమైన ముడి చమురు దిగుమతులను తగ్గించటంలో మోడీ సర్కార్ విఫలమైంది.అవసరాలు పెరుగుతున్నపుడు దిగుమతులు కూడా పెరగాలి కదా అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఆత్మనిర్భరత నినాద కాలంలో మన స్వదేశీ ఉత్పత్తి 2014 38మిలియన్ టన్నులు ఉండగా ఇప్పుడు 25మి.టన్నులకు పడిపోయింది.అందువలన 88శాతం మేరకు దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది.రోజుకు సగటున 50లక్షల పీపాలను కొనుగోలు చేస్తున్నాం.ఈ మొత్తంలో 40శాతం హోర్ముజ్ జలసంధి ద్వారా రవాణా అవుతుంది.వంటగ్యాస్‌ను 91శాతం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.ఇప్పుడు దీనికీ ఆటంకం ఏర్పడింది.విదేశాల్లో ఉన్న భారతీయులు వందమంది అనుకుంటే 50మంది గల్ఫ్ దేశాల్లోనే ఉన్నారు. వారు ప్రతిఏటా 50బిలియన్ డాలర్లు స్వదేశానికి పంపుతున్నారు.ఇప్పుడు ఎంత తగ్గిందో లెక్కలు తేలిన తరువాత మాత్రమే తెలుస్తుంది.యుద్ధానికి ముందు మనం సగటున 67డాలర్లకు ఒక పీపా దిగుమతి చేసుకుంటే అది 110 డాలర్లకు పెరిగింది. 2022 నుంచి దిగుమతి ధర తగ్గినప్పటికీ వినియోగదారులకు ఎలాంటి తగ్గుదల లేకుండా గోళ్లూడగొట్టి అధికమొత్తాలను వసూలు చేశారు.అందుకే తేలుకుట్టిన దొంగల మాదిరి ఏమీ మాట్లాడటంలేదు, అయితే తాత్కాలికమే. పవర్ పెట్రోలు, పారిశ్రామిక అవసరాలకు వాడే డీజిల్ ధరలను మాత్రమే పెంచారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తరువాత మొత్తం చమురు, గ్యాస్ ధరలను పెంచుతారా లేదా అన్నది పెద్ద ప్రశ్న.ఎందుకంటే నరేంద్రమోడీ జిగినీదోస్తు డోనాల్డ్ ట్రంప్ ఇప్పుడప్పుడే సంక్షోభాన్ని ముగించేట్లు లేదు. యుద్ధానికి ముందు రోజుకు 33.5కోట్ల డాలర్లను దిగుమతులకు ఖర్చు చేస్తుంటే ఆ మొత్తం ఇప్పుడు 55 కోట్ల డాలర్లకు పెరిగింది.నలభై ఐదు రోజుల యుద్ధ కాలంలో పెరిగిన అదనపు చమురు బిల్లు 970 కోట్ల డాలర్లు.ఇది మన కరెన్సీ 92వేలకోట్లకు సమానం.ముడి చమురు ధర ఒక పీపాకు పది డాలర్లు పెరిగితే మన కరెంటు ఖాతా లోటు జిడిపిలో 0.4 నుంచి 0.5శాతం పెరుగుతుంది. గల్ఫ్ దేశాల నుంచి చమురు దిగుమతి చేసే టాంకర్ల బీమా ధరలు 400శాతం పెరిగాయి, రూపాయి విలువ నష్టం గురించి ముందే చెప్పుకున్నాం.చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో 40శాతం పెరిగాయి, మన రూపాయి విలువ 11శాతం తగ్గింది. దీంతో ప్రతి పీపాకు మనం చెల్లించాల్సిన మొత్తం 55శాతం పెరిగిందని అంచనా. మరింత సులభంగా చెప్పాలంటే యుద్ధానికి ముందు ఒక పీపాను మన రూపాయల్లో రు.5,695కు తెచ్చుకుంటే ఇప్పుడు రు.9,500 చెల్లించాల్సి వస్తోంది.ఈ మొత్తం జనాలు లేదా ప్రభుత్వం భరించాల్సిందే. మోడీ జనం మీద దయ చూపుతారా ? పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి వివిధ కారణాలతో మన విదేశీమారక ద్రవ్యం100 బిలియన్ డాలర్లు తగ్గింది. యుద్ధం కారణంగా వంటగ్యాస్ దిగుమతులు వెంటనే 30శాతం తగ్గాయి. దాంతో ఆందోళనకు గురైన ప్రభుత్వం చమురుశుద్ధి కేంద్రాలలో ఉప ఉత్పత్తులైన ప్రొపేన్ మరియు బుటేన్‌లను వంటగ్యాస్ తయారీకి మళ్లించాలని ఆదేశించింది, దాంతో 25శాతం మాత్రమే అదనంగా అందుబాటులోకి వచ్చింది. ఈ కారణంగా ఇప్పటికీ గ్యాస్ సరఫరా ఆలశ్యం అవుతున్నది. గ్యాస్ ధర రు.60 పెంచారు, సబ్సిడీ రు.40 రద్దు చేశారు, అంటే వంద రూపాయలు వడ్డించారు.మన భూగర్భ నిల్వల సామర్ధ్యం 1.4లక్షల టన్నులే,రోజుకు 80వేల టన్నులు కావాలి గనుక రెండు రోజులకూ సరిపోదు. అందుకే వెంటనే కొరత ఏర్పడింది.

ఈ సంక్షోభం కారణంగా దాదాపు పన్నెండు బిలియన్ డాలర్ల మేర వ్యవసాయ ఉత్పత్తులు ముప్పులో పడినట్లు గ్లోబల్ ట్రేడ్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్(జిటిఆర్ఐ) అంచనా వేసింది.నాలుగు లక్షల టన్నుల బాస్మతి బియ్యం రేవుల్లో నిలిచిపోయింది.కాండ్లా రేవులో అరటి పండ్లు పనికిరాకుండాపోయాయి.తేయాకు ఇరవైశాతం ఎగుమతులు ఆగిపోయాయి.ఇదే విధంగా మనం దిగుమతి చేసుకొనే ఆపిల్,ఇతర ఉత్పత్తులు కూడా ఆగిపోయాయి.దిగుమతి చేసుకొనే ఎరువులు నెల రోజులు ఆలశ్యం అవుతాయని, ఇప్పటికే 20శాతం ధరలు పెరిగినట్లు చెబుతున్నారు.విదేశాల్లో ఉన్న భారతీయులు ప్రతి ఏటా 50 బిలియన్ డాలర్లు మాతృదేశానికి పంపుతున్నారు.ఈ మొత్తంలో మధ్య ప్రాచ్య దేశాల నుంచి 15బిలియన్ డాలర్లు వస్తున్నాయి.తాజా సంక్షోభంతో ఈ మొత్తాల మీద ప్రతికూల ప్రభావం ఎంత ఉంటుందో ఇప్పుడే తెలియదు.పశ్చిమాసియా సంక్షోభంతో దేశ ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ధోకా ఉండదని తొలిరోజుల్లో మాట్లాడిన అధికారపక్ష నేతలు ఇప్పుడు మౌనంగా ఉన్నారు.నీతి ఆయోగ్ తాజా నివేదికలో దేశవాణిజ్యం, ఆర్థిక స్థిరత్వం గురించి చెబుతూ కరెంట్ ఖాతా లోటు పెరగనుందని చెప్పింది.దేశ ఎగుమతులు, దిగుమతుల్లో గల్ఫ్ ప్రాంత వాటా పన్నెండుశాతం ఉంది.యుఏయికి సరకులను పంపి అక్కడి నుంచి పశ్చిమాసియా, ఆఫ్రికా, ఐరోపా దేశాలకు తిరిగి ఎగుమతి చేస్తారు.ఇప్పుడు వాటికీ ముప్పు ఏర్పడింది.ఈ ప్రాంతం నుంచి మన ఎరువుల అవసరాల్లో 36శాతం, విలువైన రాళ్లు,లోహాలలో 32శాతం దిగుమతి చేసుకుంటున్నాము. మూడవ త్రైమాస కాలంలో యుద్ధంతో నిమిత్తం లేని సమయంలో మన వస్తు ఎగుమతులు కేవలం 1.6శాతం పెరగ్గా దిగుమతులు 7.9పెరిగాయి.

ముడి చమురు ధరలు పెరగటం, కొరతల కారణంగా వృద్ధి రేటు తగ్గి, ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు ఉందని ఏప్రిల్ ఎనిమిదిన ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా విధాన ప్రకటనలో పేర్కొన్నారు.ద్రవ్యోల్బణ లక్ష్యం నాలుగుశాతం కాగా 4.6శాతానికి పెరగవచ్చని ఆర్‌బిఐ పేర్కొన్నది.నెల రోజుల పాటు రష్యన్ చమురు కొనుగోలు చేసేందుకు అమెరికా “ అనుమతి ” ఇచ్చింది. అయితే గతంలో ట్రంప్ బెదిరించిన కారణంగా మనం దిగుమతులు తగ్గించిన కారణం కావచ్చు,మార్కెట్‌లో డిమాండ్ ఇతర కారణాలతో గతంలో రష్యా ఇచ్చిన రాయితీలు ఇప్పుడు లేకపోగా అదనంగా చెల్లించి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.ప్రపంచ మార్కెట్ కంటే పీపాకు పదిహేను నుంచి ఇరవై డాలర్లు తక్కువగా రాయితీ ధరలకు రష్యా ముడిచమురును అందచేస్తే దాన్నుంచి ఉత్పత్తులు తయారు చేసి అంబానీ,నయారా కంపెనీలు విదేశాలకు లాభాలకు అమ్ముకున్నాయి తప్ప మన వినియోగదారులకు ఒక్క పైసా కూడా తగ్గించలేదు.ఇప్పుడు గతరాయితీలు పోగొట్టుకొని ప్రామాణిక బ్రెంట్ రకం కంటే రెండు నుంచి నాలుగు డాలర్లు ఎక్కువగా చెల్లించాల్సి వస్తోంది.అమెరికా పాటలకు అనుగుణ్యంగా డాన్సులు చేస్తే ఇలాగే ఉంటుంది మరి.అతి తెలివి ప్రదర్శిస్తే వ్రతమూ చెడుతుంది, ఫలితమూ దక్కదు ! మొత్తంగా పన్నెండేళ్ల పాలన తీరు తెన్నులను చూస్తే మన్మోహన్ సింగ్ హయాంలో యుపిఏ ఎదుర్కొన్న తీవ్ర పరిస్థితులు తిరిగి వస్తున్నాయా ? 2029లో మోడీ, బిజెపి పాలనకు తెరపడుతుందా ?




రూపాయి పతనం గురించి మోడీ, ఇతర బిజెపి నేతలు మన్మోహన్ హయాంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుకు తెచ్చుకుంటే ఆడపిల్లలకంటే ఎక్కువగా సిగ్గుపడిపోతారు గనుక ఇప్పుడు మాట్లాడటం లేదు, కిందపడినా గెలుపు మాదే అన్నట్లుగా ఉన్నారు. గతంలో రూపాయి పతనమైతే మన్మోహన్ సింగ్ చేతగాని తనం, అవినీతి అన్నారు.ఇప్పుడు మరోవిధంగా మాట్లాడుతున్నారు. నరం లేని నాలుకల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంతమంచిది.వ్యవస్థా సంబంధిత సమస్యల కంటే రూపాయి మార్పులే జిడిపి స్థానం పడిపోవటానికి కారణమని, రానున్న సంవత్సరాలో భారత్ పుంజుకుంటుందని ఐఎంఎఫ్ చెప్పింది.జోతిష్కాలన్నీ అలాగే ఉంటాయి.




ఎం కోటేశ్వరరావు
8331013288

# జీవన సౌధానికి మూడు మూలస్తంభాలు

మనిషి పుట్టుక ఒక అద్భుతం. కానీ ఆ పుట్టుకకు సార్థకతనిచ్చేది మనం గడిపే జీవితం మాత్రమే. ఈ అనంత విశ్వంలో కొన్ని దశాబ్దాల కాలం పాటు సాగే మన ప్రయాణం, కేవలం శ్వాస తీసుకోవడం, ఆహారం భుజించడం, వంశాభివృద్ధి చేయడం అనే ప్రాథమిక అవసరాలకు మాత్రమే పరిమితం కావాలా? లేక అంతకు మించిన ఉన్నతమైన అర్థం ఏదైనా ఉందా? ఈ ప్రశ్నే మనిషిని నాగరికత వైపు నడిపించింది. ఆదిమ మానవుడి నుండి ఆధునిక అంతరిక్ష యాత్రికుడి వరకు ప్రతి ఒక్కరి అంతర్మథనం ఒక్కటే మంచి జీవితం అంటే ఏమిటి? దానిని ఎలా సాధించాలి? శతాబ్దాల కాలంగా తత్వవేత్తలు తమ మేధస్సును రంగరించి దీనికి సమాధానాలు వెతికారు. మత గ్రంథాలు నీతి సూత్రాలను బోధించాయి. సాహిత్యం భావోద్వేగాల ద్వారా జీవిత పరమార్థాన్ని వివరించింది. ఆధునిక విజ్ఞాన శాస్త్రం మెదడులోని రసాయన మార్పుల ద్వారా సంతోషాన్ని కొలవాలని చూసింది. ఇన్ని మార్గాల మధ్య మనిషికి నేటికీ గమ్యం గందరగోళంగానే ఉంది. అయితే, ఈ గజిబిజి ప్రపంచంలో మనం ప్రశాంతంగా, అర్థవంతంగా జీవించాలంటే మూడు ప్రాథమిక స్తంభాలు అవసరమని నా దృఢమైన నమ్మకం. అవే మనస్సు, నిజం, మరియు ప్రేమ. ఈ వ్యాసంలో ఈ మూడు సూత్రాల లోతుపాతులను స్పృశిద్దాం.మనిషి విజయాన్ని ప్రపంచం బయటి వస్తువులతో కొలుస్తుంది పెద్ద ఇల్లు, ఖరీదైన కారు, హోదా. కానీ నిజమైన జీవితం మన కంటికి కనిపించే ప్రపంచంలో లేదు, మన కంటి వెనుక ఉన్న మనస్సులో ఉంది. మనస్సు అనేది ఒక నిరంతర ప్రవాహం. అది ఒక పారే నది లాంటిది, స్వచ్ఛంగా ఉంటే దాహాన్ని తీరుస్తుంది, కలుషితమైతే రోగాలను పంచుతుంది.మనకు ఒక సామెత ఉంది మనసే సర్వస్వం (Mind is everything). మనం ప్రపంచాన్ని ఎలా చూస్తామో, ప్రపంచం మనకు అలాగే కనిపిస్తుంది. మనం కోపంగా ఉన్నప్పుడు అందమైన పూతోట కూడా చికాకు కలిగిస్తుంది. అదే మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు, ఎండలో నడిచినా ఆ వెచ్చదనం హాయినిస్తుంది. కానీ విచారకరం ఏమిటంటే, నేటి ఆధునిక మనిషి తన బాహ్య సౌకర్యాల కోసం పడే తాపత్రయంలో పది శాతం కూడా తన అంతర్గత ఆరోగ్యంపై పెట్టడం లేదు.నేటి జీవనశైలిని గమనించండి. ఉదయం కళ్ళు తెరవగానే చేతిలోకి వచ్చే స్మార్ట్‌ఫోన్ నుండి రాత్రి నిద్రపోయే వరకు సాగే సామాజిక మాధ్యమాల హోరు వరకు మన మనస్సు నిరంతరం బయటి సమాచారంతో నిండిపోతోంది. ఇతరుల జీవితాలతో మనల్ని మనం పోల్చుకోవడం, అనవసరమైన పోటీ, రేపటి గురించిన ఆందోళన మనస్సును ఒక యుద్ధభూమిగా మార్చేశాయి. ఈ స్థితిలో మంచి జీవితం ఎలా సాధ్యం? మనస్సును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మూడు దివ్యౌషధాలు ఉన్నాయి అవి కృతజ్ఞత, క్షమ, మరియు స్వీకృతి.కృతజ్ఞత మనకు లేని వాటి గురించి ఏడవడం మానేసి, ఉన్న వాటికి విలువ ఇవ్వడం. నేడు మనం పీల్చే గాలి, మనకున్న ఆరోగ్యం, మనల్ని ఆదరించే మనుషులు వీటి పట్ల కృతజ్ఞతతో ఉన్నప్పుడు మనస్సులో ఒక తెలియని ప్రశాంతత చోటుచేసుకుంటుంది.క్షమ పగ, ప్రతీకారం అనేవి మన మనస్సులో మనం మోసే అనవసరపు బరువులు. ఇతరులను క్షమించడం అంటే వారి తప్పును ఒప్పుకోవడం కాదు, మనల్ని మనం ఆ బాధ నుండి విముక్తి చేసుకోవడం.స్వీకృతి జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్టే జరగదు. మన నియంత్రణలో లేని విషయాలను భారంగా కాకుండా, ఒక అనుభవంగా స్వీకరించడం నేర్చుకోవాలి.ఒక స్వస్థమైన మనస్సు ఉన్న వ్యక్తి, తుఫానులో కూడా స్థిరంగా ఉండే దీపం లాంటివాడు. ఆ దీపం వెలుగులోనే జీవితం అర్థవంతంగా కనిపిస్తుంది.నిజం అనగానే మనకు చిన్నప్పుడు స్కూల్లో చెప్పిన నీతి కథలు గుర్తొస్తాయి. కానీ నిజం అనేది కేవలం అబద్ధం చెప్పకపోవడం మాత్రమే కాదు. అది అంతకంటే లోతైనది. నిజం అంటే పారదర్శకత.చాలా మంది ఇతరులకు అబద్ధం చెప్పడం తప్పు అని భావిస్తారు, కానీ తమకు తాము అబద్ధం చెప్పుకుంటూ బతికేస్తుంటారు. మనం ఎవరు? మన బలహీనతలు ఏమిటి? మన నిజమైన కోరికలు ఏమిటి? అనే విషయాల్లో మనతో మనం నిజాయితీగా ఉండటమే మొదటి మెట్టు. మనలోని లోపాలను కప్పిపుచ్చుకోవడానికి మనం వేసుకునే ముసుగులు మనల్ని మనం మర్చిపోయేలా చేస్తాయి. ఎప్పుడైతే ఒక మనిషి తన అసలైన రూపాన్ని తనే ద్వేషించడం మొదలుపెడతాడో, అక్కడే అశాంతి మొదలవుతుంది.మహాత్మా గాంధీ గారు తన ఆత్మకథకు సత్యశోధన అని పేరు పెట్టారు. ఆయన దృష్టిలో సత్యం అనేది ఒక గమ్యం కాదు, అది ఒక నిరంతర ప్రక్రియ. నిజం మాట్లాడటానికి చాలా ధైర్యం కావాలి. ఎందుకంటే నిజం కొన్నిసార్లు చేదుగా ఉంటుంది, కొన్నిసార్లు సంబంధాలను తెంచుతుంది, కొన్నిసార్లు మనల్ని ఒంటరిని చేస్తుంది. కానీ, అబద్ధం మీద కట్టిన కోట ఎప్పటికైనా కూలిపోవాల్సిందే. నిజం అనే పునాది మీద నిర్మించుకున్న జీవితం మాత్రమే చిరకాలం నిలుస్తుంది.వృత్తిపరమైన జీవితంలోనైనా, వ్యక్తిగత బంధాల్లోనైనా స్పష్టత (Clarity) అనేది నిజం ద్వారానే వస్తుంది. ఒక తప్పు జరిగినప్పుడు దానిని దాచడం కంటే, నిజాయితీగా ఒప్పుకోవడం వల్ల వచ్చే గౌరవం వెలకట్టలేనిది. అలాగే, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను చూసి మౌనంగా ఉండటం కూడా ఒక రకమైన అసత్యమే. మన మన స్సాక్షికి విరుద్ధంగా ప్రవర్తించడమే అసలైన ఓటమి. కాబట్టి, సత్యం వైపు నిలబడటం అంటే మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం.మనస్సు మనకు శాంతిని ఇస్తుంది, నిజం మనకు ధైర్యాన్ని ఇస్తుంది, కానీ జీవితానికి రంగులను, రుచిని అద్దేది మాత్రం ప్రేమ. ఇక్కడ ప్రేమ అంటే కేవలం యువతీ యువకుల మధ్య ఉండే ఆకర్షణ మాత్రమే కాదు. అది అంతకంటే విశాలమైనది. అది ఒక కరుణ (Compassion), ఒక అనుబంధం.మదర్ థెరెసా జీవితాన్ని చూస్తే మనకు అర్థమవుతుంది ప్రేమ అనేది మాటల్లో ఉండదు, అది చేతల్లో ఉంటుంది. ఒక అనాథ పిల్లాడిని హత్తుకోవడంలో, ఒక రోగికి సేవ చేయడంలో, కనీసం ఎదుటి వ్యక్తి బాధను ఓపిగ్గా వినడంలో ప్రేమ ఉంటుంది. ఆధునిక కాలంలో మనం టెక్నాలజీతో ఎంతగా కనెక్ట్ అయి ఉన్నామో, మనుషులతో అంతగా డిస్‌కనెక్ట్ అయి ఉన్నాం. వేలమంది "ఫ్రెండ్స్" సోషల్ మీడియాలో ఉన్నా, మనసు విప్పి మాట్లాడుకోవడానికి ఒక మనిషి దొరకని స్థితిలో మనం ఉన్నాం.నిజమైన ప్రేమకు నిస్వార్థం పునాది. మనం ఇచ్చేది ఏదైనా తిరిగి ఆశించకుండా ఇచ్చినప్పుడు, ఆ అనుభూతే వేరు. ప్రేమ కేవలం మనుషులకే పరిమితం కాకూడదు. మనం నివసించే భూమిపై, ప్రకృతిపై, మూగ జీవాలపై కూడా ప్రేమ ఉండాలి. ఒక మొక్కను నాటి అది పెరగడాన్ని గమనించడంలో ఉండే ఆనందం, కోట్లు సంపాదించినా దొరకదు.శాస్త్రీయంగా కూడా నిరూపితమైంది ఏమిటంటే, ఎవరైతే ఇతరుల పట్ల ప్రేమతో, దయతో ఉంటారో వారిలో ఒత్తిడి కలిగించే 'కార్టిసోల్' హార్మోన్లు తగ్గి, సంతోషాన్నిచ్చే 'ఆక్సిటోసిన్' పెరుగుతుంది. అంటే, మనం ఇతరులను ప్రేమించడం వల్ల మొదటి లాభం పొందేది మనమే. మన ఆరోగ్యం, ఆయుష్షు మెరుగుపడతాయి. ప్రేమ లేని జీవితం ఎడారి లాంటిది.అక్కడ అన్నీ ఉండొచ్చు కానీ జీవం ఉండదు.ఈ మూడు స్తంభాలు మనస్సు, నిజం, మరియు ప్రేమ ఒకదానితో ఒకటి విడదీయలేని విధంగా ముడిపడి ఉన్నాయి.మీ మనస్సు ప్రశాంతంగా ఉంటేనే, మీరు నిజం వైపు నిలబడే ధైర్యం చేయగలరు.మీరు నిజాయితీగా ఉంటేనే, ఇతరులను నిర్మలంగా ప్రేమించగలరు.మీరు ప్రేమతో నిండి ఉంటేనే, మీ మనస్సు మళ్ళీ స్వచ్ఛంగా మారుతుంది.ఇది ఒక సుందరమైన వలయం. మనం తరచుగా అడుగుతుంటాం దేవుడు ఎక్కడ ఉన్నాడు? అని. ఈ మూడు విలువలు ఉన్న చోటే దైవత్వం ఉంటుంది. ఒక మంచి జీవితం గడపడం అంటే గొప్ప గొప్ప కార్యాలు చేయడం కాదు.మనస్సును అదుపులో ఉంచుకోవడం, నిజానికి కట్టుబడి ఉండటం, చుట్టూ ఉన్న ప్రాణుల పట్ల ప్రేమను చూపడం.జీవితం అనేది మనకు దొరికిన ఒకే ఒక్క అవకాశం. దీనిని అనవసరమైన ద్వేషాలతో, అబద్ధాలతో, ఆందోళనలతో వృధా చేయకండి. ప్రతిరోజూ పడుకునే ముందు ఒక్క నిమిషం ఆలోచించండి.ఈరోజు నా మనస్సు ప్రశాంతంగా ఉందా? నేను నిజాయితీగా ఉన్నానా? నేను కనీసం ఒక్క వ్యక్తికైనా ప్రేమను పంచగలిగానా? ఈ మూడు ప్రశ్నలకు సమాధానం 'అవును' అని వస్తే, మీరు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులు మరియు అత్యంత విజయవంతమైన వ్యక్తులు.మంచి జీవితం అనేది ఎక్కడో దొరికే వస్తువు కాదు, అది మనలోనే మనం నిర్మించుకోవాల్సిన ఒక కళ. ఈ మూడు స్తంభాల మీద మీ జీవన సౌధాన్ని నిర్మించుకోండి. అప్పుడు అది కాలపరీక్షకు నిలబడి, తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. మనిషిగా పుట్టడం మన చేతుల్లో లేదు కానీ, మనిషిగా బతకడం మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది. లోపలి శాంతిని వెతుకుతూ, బయటి ప్రపంచంలో నిజాన్ని పలుకుతూ, విశ్వమంతా ప్రేమను పంచుదాం. ఇదే నిజమైన మానవత్వం!

ఒక మొక్కను నాటి అది పెరగడాన్ని గమనించడంలో ఉండే ఆనందం, కోట్లు సంపాదించినా దొరకదు.శాస్త్రీయంగా కూడా నిరూపితమైంది ఏమిటంటే, ఎవరైతే ఇతరుల పట్ల ప్రేమతో, దయతో ఉంటారో వారిలో ఒత్తిడి కలిగించే 'కార్టిసోల్' హార్మోన్లు తగ్గి, సంతోషాన్నిచ్చే 'ఆక్సిటోసిన్' పెరుగుతుంది. అంటే, మనం ఇతరులను ప్రేమించడం వల్ల మొదటి లాభం పొందేది మనమే. మన ఆరోగ్యం, ఆయుష్షు మెరుగుపడతాయి. ప్రేమ లేని జీవితం ఎడారి లాంటిది.అక్కడ అన్నీ ఉండొచ్చు కానీ జీవం ఉండదు.ఈ మూడు స్తంభాలు మనస్సు, నిజం, మరియు ప్రేమ ఒకదానితో ఒకటి విడదీయలేని విధంగా ముడిపడి ఉన్నాయి.మీ మనస్సు ప్రశాంతంగా ఉంటేనే, మీరు నిజం వైపు నిలబడే ధైర్యం చేయగలరు.






డా.సూర్యదేవర రామకృష్ణ
9490754169




# జాతీయం-అంతర్జాతీయం



## వివాదంలోకి లాగడం అన్యాయం..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (ఉదయం) :**






మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణే (రిటైర్డ్) ఒక కొత్త పుస్తకాన్ని ఇటీవలే విడుదల చేశారు. ఈ సందర్భంగా, తన గత రచన ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ చుట్టూ చెలరేగిన వివాదాల గురించి ఆవేదన వ్యక్తం చేశారు. అది తన పట్ల జరిగిన అన్యాయం అని ఆయన గురువారం వ్యాఖ్యానించారు.

నరవణే జాతీయ ఛానెల్ న్యూస్ 18తో మాట్లాడుతూ, ఇది నా పట్ల జరిగిన అన్యాయం. ఎందుకంటే, నేను స్వయంగా సృష్టించని ఒక వివాదంలోకి నన్ను అనవసరంగా లాగుతున్నారని నాకు అనిపించింది. దేశంలో దృష్టి సారించాల్సిన మరెన్నో ముఖ్యమైన అంశాలు ఉన్నాయి కదా అని అంటూ, సైన్యంపై ప్రభుత్వానికి ఎంతో నమ్మకం ఉందని పేర్కొన్నారు.

**ఆయన కొత్త పుస్తకం గురించి**

ఆయన కొత్త పుస్తకం పేరు ది క్యూరియస్ అండ్ ది క్లాసిఫైడ్: అన్ ఎర్తింగ్ మిలిటరీ మిథ్స్ అండ్ మిస్టరీస్. తన ఈ కొత్త పుస్తకంలో, భారతదేశ సాయుధ దళాలకు సంబంధించిన అత్యంత ఆసక్తికరమైన, అంతగా వెలుగులోకి రాని కొన్ని కథలను వెలికితీసి చూపించడమే లక్ష్యంగా దీనిని రాశారు.

ప్రచురణకర్తలైన 'రూపా పబ్లికేషన్స్' ప్రకారం, భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళాల చరిత్రలో భాగమైన అద్భుతమైన కల్పితాలు, రహస్యాలు, తెరవెనుక విశేషాలపై ఇప్పటికీ కప్పి ఉన్న తెరలను ఈ కొత్త పుస్తకం తొలగిస్తుంది.

**వివాదం ఏమిటి?**

2020 భారత్‌చైనా ఘర్షణను కేంద్రం నిర్వహించిన తీరును విమర్శించేందుకు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, నరవణే ప్రచురించని ఆత్మకథలోని కొన్ని భాగాలను ప్రస్తావించడంతో ఆయన ఒక రాజకీయ వివాదంలో చిక్కుకున్నారు.

ఫిబ్రవరి 2న, రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం సందర్భంగా, నరవణే ఇంకా విడుదల కాని పుస్తకంలోని కొన్ని భాగాలను ప్రచురించిన ఒక పత్రిక వ్యాసం నుండి రాహుల్ గాంధీ ఉటంకించడానికి ప్రయత్నించడంతో లోక్‌సభలో తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ప్రచురించని విషయాన్ని ప్రస్తావించడంపై అధికార పక్షం అభ్యంతరాలు లేవనెత్తింది.

రాహుల్ గాంధీ ఉపన్యాసాన్ని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అడ్డుకున్నారు. ఇంకా ప్రచురితం కాని, ప్రామాణికత లేని ఒక పుస్తకం నుండి ఉదహరించినందుకుగాను ఆయన అతనిని విమర్శించారు. అధికార పక్షానికి చెందిన ఇతర సభ్యులు కూడా సింగ్‌కు మద్దతు తెలిపారు.

అనంతరం, ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ గాంధీ మాట్లాడటానికి స్పీకర్ అనుమతి ఇవ్వలేదని వారు ఆరోపించారు. అయితే, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండవ దశలో జరిగిన మూజువాణి ఓటింగ్ తర్వాత ఈ తీర్మానం వీగిపోయింది. 2020 నాటి సరిహద్దు పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ఏదైనా ఆపరేషన్‌ను నిర్వహించేటప్పుడు భారత సైన్యం పాటించే విస్తృత మార్గదర్శకాలు ఉన్నాయని నరవణే పేర్కొన్నారు. ఆయన న్యూస్ 18తో మాట్లాడుతూ, అన్ని సందేహాలను ఒక్కసారే నివృత్తి చేసుకోవాలంటే, ఇటీవల భారతదేశంలో వారు ఏమైనా భూభాగాన్ని ఆక్రమించుకోగలిగారా అని చైనీయులనే అడగండి, అని అన్నారు.

## ట్రంప్ వ్యాఖ్యపై ఎంఇఎ స్పందన



**ఉదయం డెస్క్, ఏప్రిల్ 23 :**

భారతదేశాన్ని ఒక "నరక కూపం"గా అభివర్ణించిన ఒక అమెరికన్ వ్యాఖ్యాత వ్యాఖ్యలను, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలోకి తీసుకురావడం గురించి వచ్చిన "కొన్ని నివేదికలను" తాము చూసినట్టు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) గురువారం తెలిపింది.

మేం కొన్ని నివేదికలను చూశాం. ఆ విషయాన్ని అక్కడే ముగిస్తాను అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, దీనిపై మరింత వివరణ ఇవ్వలేదు.

సంప్రదాయవాది, రేడియో హోస్ట్ మైఖేల్ సావేజ్ 'సావేజ్ నేషన్' అనే పాడ్‌కాస్ట్ నుంచి ట్రంప్ కంటెంట్‌ను రీపోస్ట్ చేసిన తర్వాత ఈ సంయమనంతో కూడిన ప్రతిస్పందన వచ్చింది. ఆ కంటెంట్‌లో మైఖేల్ సావేజ్, జన్మహక్కు పౌరసత్వ చట్టాన్ని యునైటెడ్ స్టేట్స్ రద్దు చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశం, చైనా, ఇతర దేశాలను నరక కూపాలుగా అభివర్ణించారు. "ఇక్కడ ఒక పసికందు తక్షణమే పౌరసత్వం పొందుతుంది. ఆ తర్వాత వారు చైనా, లేదా భారతదేశం, లేదా ఈ భూమ్మీద ఉన్న మరేదైనా నరక కూపం నుండి తమ మొత్తం కుటుంబాన్ని తీసుకువస్తారు, అని మైఖేల్ సావేజ్ పోడ్‌కాస్ట్‌తో పాటు ఉన్న ఒక లేఖలో రాశారు. మైఖేల్ సావేజ్ భారతీయ, చైనా వలసదారులను ల్యాప్‌టాప్‌లు ఉన్న గ్యాంగ్‌స్టర్లుగా అభివర్ణించారు. వీరు అన్ని మాఫియా కుటుంబాలు కలిసి చేసిన దానికంటే యునైటెడ్ స్టేట్స్‌కు ఎక్కువ నష్టం కలిగించారని, మన జెండాను తొక్కేశారని పేర్కొన్నారు.

ట్రంప్ ఆ పోడ్‌కాస్ట్ వీడియోను, పూర్తి ట్రాన్స్‌క్రిప్ట్‌ను పంచుకుంటూ, పుట్టుకతో వచ్చే పౌరసత్వంపై యూఎస్ సుప్రీం కోర్టు చర్చలను విమర్శించారు. అలాగే, ఈ విషయంపై జాతీయ ప్రజాభిప్రాయ సేకరణ జరపాలన్న మైఖేల్ సావేజ్ పిలుపునకు మద్దతు తెలిపారు.

ఆ వ్యాఖ్యలు అత్యంత అవమానకరమైనవి, భారత్‌కు వ్యతిరేకమైనవి అని పేర్కొంటూ, వాటిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ట్రంప్‌కు అధికారికంగా నిరసన తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంతకుముందు డిమాండ్ చేసింది. ట్రంప్ భారతదేశం గురించి పదేపదే అవమానకరమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, మోదీ మౌనంగానే ఉండిపోయారు, అని ఆ పార్టీ ఎక్స్‌లో చేసిన ఒక పోస్ట్‌లో పేర్కొంటూ, నరేంద్ర మోడీ ఒక బలహీన ప్రధాని, దాని పర్యవసానాలను దేశం మొత్తం అనుభవిస్తోంది, అని వ్యాఖ్యానించింది.

## ఎన్నికల్లో రికార్డు స్థాయి ఓటింగ్

**చెన్నై, ఏప్రిల్ 23 (ఉదయం) :**



తమిళనాడులో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆ రాష్ట్ర ఓటర్లు చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు. సాయంత్రం ఐదు గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియగా., క్యూలైన్లలో నిల్చున్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. రాష్ట్ర చరిత్రలోనే ఇదే అత్యధిక పోలింగ్ శాతంగా నిలిచింది. తమిళనాడులో మొత్తం 4,71,60,321 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 2011 ఎన్నికల్లో 78 శాతంగా నమోదైంది. 2021 ఎన్నికల్లో 73.63 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. అయితే, ఈసారి ఆ రికార్డులన్నింటినీ అధిగమిస్తూ ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ పోటీ చేస్తున్న కొలత్తూరు నియోజకవర్గంలో 83.58 శాతం పోలింగ్ నమోదైంది. మాజీ సీఎం పళనిస్వామి పోటీ చేస్తున్న ఎడప్పాడి నియోజకవర్గంలో 89.09 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. నటుడు విజయ్ పోటీ చేస్తున్న పెరంబూర్‌లో 86.72 శాతం పోలింగ్ నమోదైంది. తిరుచిరాపల్లి ఈస్ట్‌లో 79.32 శాతం పోలింగ్ నమోదైంది. ఇక, కొంగునాడు ప్రాంత జిల్లాల్లో కూడా రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది. కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, సేలం, నమక్కల్, కరూర్, నీలగిరి, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఈసారి తమిళనాడు ఓటర్లు ప్రజాస్వామ్యంపై తమ నిబద్ధతను చాటారు. భారీ ఎత్తున పోలింగ్ జరగడంతో రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. అధిక ఓటింగ్ శాతం ఫలితాలపై ఎలా ప్రభావం చూపుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.


**బెంగాల్ లో-**

పశ్చిమ బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ భారీ రికార్డుల్ని క్రియేట్ చేస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ సెంటర్ల ముందు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల వరకు బెంగాల్‌లో 90 శాతం( 89.93%) ఓటింగ్ నమోదైంది. చాలా మంది ఇంకా క్యూ లైన్లలో నిలిచి ఉండటంతో ఈ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తొలి విడతలో భాగంగా బెంగాల్‌లో 152 స్థానాలకు గురువారం ఓటింగ్ జరిగింది. బెంగాల్‌లో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 294 కాగా, రెండోదైన చివరి విడత పోలింగ్ 142 స్థానాలకు ఏప్రిల్ 29న జరుగనుంది.

పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ కామెంట్ చేసింది. మరోవైపు, మే 4 టీఎంసీకి గుడ్ బై అంటూ బీజేపీ చెబుతోంది.

## మందుపాతరలు అమర్చే పడవలను ధ్వంసం చేయమని అమెరికా నౌకాదళానికి ట్రంప్ ఆదేశాలు

**ఉదయం డెస్క్, ఏప్రిల్ 23 :**



హొర్ముజ్ జలసంధిలో మందుపాతరలు అమరుస్తున్న ఏ పడవనైనా కాల్చి నాశనం చేయమని తాను అమెరికా నౌకాదళాన్ని ఆదేశించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం తెలిపారు.

తన 'ట్రూత్ సోషల్స్ వేదికపై చేసిన ఒక పోస్ట్‌లో, ఆ జలమార్గంలో మందుపాతరలు పెడుతున్నాయని ఆరోపిస్తూ, ఈ ఆదేశం చిన్న పడవలకే కాదు, ఏ పడవకైనా వర్తిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ నౌకాదళ నౌకలన్నీ సముద్ర గర్భంలో కలిసిపోయాయని కూడా ఆయన ఆరోపించారు.

అమెరికాకు చెందిన మందుపాతరలను తొలగించే నౌకలు ఇప్పటికే ఆ ప్రాంతంలో పనిచేస్తున్నాయని, ఆ ప్రయత్నాలను మూడు రెట్లు అధిక స్థాయిలో కొనసాగించాలని తాను ఆదేశించినట్లు ట్రంప్ తెలిపారు.

1,400 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో (పారిస్ నగరం కంటే 14 రెట్లు పెద్దది) మందుపాతరలు ఉండే అవకాశం ఉందని, అది ఒక "ప్రమాదకర ప్రాంతం" అని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించారు.

మందుపాతరలను తొలగించడం ప్రారంభించడానికి తమ నౌకలు ఈ జలమార్గం గుండా ప్రయాణించాయని ఈ నెలలో అమెరికా నౌకాదళం తెలిపింది. అయితే, ఈ వాదనను ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ఖండించింది. అంతేకాకుండా, ఈ కాలువను దాటడానికి ప్రయత్నించే ఏ సైనిక నౌకనైనా తీవ్రంగా నిరసిస్తూ హెచ్చరించింది.

హొర్ముజ్ జలసంధి నుండి ఇరాన్ అమర్చిన మందుపాతరలను పూర్తిగా తొలగించడానికి ఆరు నెలల సమయం పట్టవచ్చని తమ శాఖ అంచనా వేసిందని ఒక వార్త ప్రచురితం కావడంతో, గురువారం పెంటగాన్ దానిని అబద్ధం అని విమర్శించింది.

హౌస్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఒక రహస్య సమావేశంలో పెంటగాన్ ఈ ఆరు నెలల అంచనాను పంచుకుందని వాషింగ్టన్ పోస్ట్ బుధవారం పేర్కొంది.

అమెరికా తమ ఓడరేవులను దిగ్బంధించినంత కాలం హొర్ముజ్ జలసంధిని తిరిగి తెరవబోమని ఇరాన్ శపథం చేసింది. ఈ దిగ్బంధనం చమురు, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అంతరాయం కలిగిస్తోంది.

రహస్యంగా, గోప్యంగా నిర్వహించిన బ్రీఫింగ్ నుండి లీకైన, అందులోనూ చాలా వరకు తప్పుడు సమాచారాన్ని మీడియా తమకు అనుకూలంగా మలచుకోవడం నిజాయితీ లేని జర్నలిజం అని పెంటగాన్ ప్రధాన అధికార ప్రతినిధి షాన్ పార్నెల్ అన్నారు.

ఒక అంచనా వేసినంత మాత్రాన అది నమ్మదగినది కాదు. హొర్ముజ్ జలసంధిని ఆరు నెలల పాటు మూసివేయడం అసాధ్యం, సెక్రెటరీకి ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు అని గురువారం ఏఎఫ్‌పీ పార్నెల్ చెప్పినట్లుగా ఉటంకించింది.

వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం, ఇరాన్ జలసంధిలో, దాని చుట్టుపక్కల 20 లేదా అంతకంటే ఎక్కువ మందుపాతరలను అమర్చి ఉండవచ్చని, వాటిలో కొన్నింటిని గుర్తించడం కష్టతరం చేసే జిపిఎస్ సాంకేతికతను ఉపయోగించి రిమోట్‌గా తేలియాడించారని చట్టసభ సభ్యులకు చెప్పారు.

## అమెరికా వీడేందుకు 40శాతం భారతీయులు సుముఖం?

**ఉదయం డెస్క్, ఏప్రిల్ 23 :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా హయాంలో అనుసరిస్తున్న విధానాలపై సర్వత్రా వ్యతిరేకత ఎదురవుతోంది. ముఖ్యంగా 'అమెరికా అమెరికన్లకు మాత్రమే' అన్న నినాదం వలసదారులను ఇబ్బంది పెడుతోంది. దీంతో చాలా మంది విదేశీ సంతతి పౌరులు అగ్రరాజ్యాన్ని వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా నుంచి శాశ్వతంగా వెళ్లిపోవాలని ప్రతి పది మంది ఇండియన్‌అమెరికన్లలో నలుగురు ఆలోచిస్తున్నట్లు తాజాగా ఓ సర్వేలో వెల్లడైంది.



అమెరికాలో జీవన విధానాలు, ట్రంప్ ప్రభుత్వ తీరుపై అంతర్జాతీయ సంస్థ కార్నెగీ ఎండోమెంట్ ఇటీవల సర్వే నిర్వహించింది. ఇందులో 40శాతం మంది ఇండియన్‌అమెరికన్లు అగ్రరాజ్యాన్ని శాశ్వతంగా వీడేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తేటతెల్లమైంది. 'రాజకీయ అస్థిరత' వల్లే తాము అమెరికా నుంచి వెళ్లిపోవాలని అనుకుంటున్నట్లు వీరిలో 58శాతం మంది చెప్పినట్లు సర్వే తెలిపింది. రెండో దఫాలో ట్రంప్ పాలనపై తాము అసంతృప్తిగా ఉన్నామని 71శాతం ఇండియన్‌అమెరికన్లు వెల్లడించారు. 202425 నాటి గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం 54 లక్షల మందికి పైగా భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. అగ్రరాజ్య మొత్తం జనాభాలో వీరు 1.5శాతానికి సమానం కావడం గమనార్హం.

**25శాతం తగ్గిన హెచ్-1బీ వీసాలు**

ఇదిలా ఉండగా.. ట్రంప్ అధికారంలోకి రాగానే వలస విధానాలను కఠినతరం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆంక్షలతో సరిహద్దులో అక్రమ వలసల కంటే కూడా.. అమెరికాలోకి చట్టబద్ధ వలసలే భారీగా తగ్గాయట. ఈ మేరకు అగ్రరాజ్య మేధో సంస్థ క్యాటో ఇనిస్టిట్యూట్ సర్వే వెల్లడించింది. ముఖ్యంగా హెచ్1బీ వీసా లజారీలో భారీ తగ్గుదల నమోదైట్లు తెలిపింది.

"ట్రంప్ అధికారంలోకి రాక ముందు నుంచే అక్రమ వలసలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ప్రభుత్వ పాలనలోనూ ఆ ట్రెండ్ కొనసాగింది. అయితే, దీనికి భిన్నంగా చట్టబద్ధ వలసలు గతంతో పోలిస్తే భారీగా తగ్గాయి. అత్యధికంగా హెచ్1బీ వీసాలపైనే ఈ ప్రభావం ఎక్కువగా కన్పించింది. గత సంవత్సరంలో ఈ వీసాల జారీ 25శాతం మేర తగ్గింది. ఇక, లక్ష డాలర్ల ఫీజు అమల్లోకి వచ్చిన తర్వాత హెచ్1బీ వీసాల కోసం కంపెనీల నుంచి పిటిషన్లు ఏకంగా 87శాతం తగ్గాయి. అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్1బీ వీసాలు మరింతగా తగ్గొచ్చు" అని సర్వే అంచనా వేసింది. సోషల్ మీడియా వెట్టింగ్ తదితర ఆంక్షల కారణంగా విద్యార్థి వీసాలు కూడా 40శాతం మేర తగ్గినట్లు సర్వే వెల్లడించింది.

## ఆప్ నేతల కోర్టు వీడియోలను తొలగించండి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (ఉదయం) :**




సీనియర్ ఆప్ నాయకుల ఇటీవలి కోర్టు విచారణలకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులను తొలగించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట జరిగిన విచారణ సందర్భంగా ఈ ఆదేశం వెలువడింది. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ తదితరులకు కూడా కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆన్‌లైన్‌లో షేర్ చేసిన కోర్టు విచారణల వీడియోలు, కంటెంట్‌కు ఈ పోస్టులు లింక్ చేశారు. ఇలాంటి అప్‌లోడ్‌లు వర్చువల్ విచారణలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించాయా అనే దానిపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.\ఈ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత, ఏప్రిల్ 13 నాటి విచారణకు సంబంధించిన వీడియోలను తొలగించినట్లు ఫేస్‌బుక్ ధృవీకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 6న జరగనుంది.

**ఆన్‌లైన్ కోర్టు వీడియోలపై ఢిల్లీ హైకోర్టుకు ఆందోళన ఎందుకు?**

విచారణ సందర్భంగా, ఏప్రిల్ 13 నాటి విచారణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియావేదికలలో వైరల్ చేస్తున్నారని ఢిల్లీ హైకోర్టు ఎత్తి చూపింది. న్యాయ విచారణలకు వర్తించే వీడియో కాన్ఫరెన్సింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇలా పంచుకోవడం జరుగుతోందని కోర్టు పేర్కొంది. ఈ నిబంధనలు అనుమతి లేకుండా రికార్డింగ్, బహిరంగ పంపిణీని నిషేధిస్తాయి.

కోర్టు కార్యకలాపాలు, ముఖ్యంగా వర్చువల్ కార్యకలాపాలు, క్రమశిక్షణ, నిష్పక్షపాతాన్ని కాపాడటానికి స్పష్టమైన నియమావళికి లోబడి ఉంటాయని ధర్మాసనం నొక్కి చెప్పింది.

అనుమతి లేకుండా అటువంటి విషయాలను అప్‌లోడ్ చేయడం లేదా పంచుకోవడం కోర్టు గౌరవాన్ని, ప్రక్రియ సమగ్రతను ప్రభావితం చేస్తుంది. ఈ ప్రమాణాలను పాటించేలా చూడటమే ఈ పోస్టులను తొలగింపు లక్ష్యం.

**కేసుల నుండి వైదొలగాలన్న పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఏమన్నారు?**

గతంలో, ఏప్రిల్ 20న, ఎక్సైజ్ విధానానికి సంబంధించిన కేసుల నుండి తనను తప్పించాలని కోరుతూ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. తీర్పును వెలువరిస్తూ, మేము ఈ విషయాన్ని యోగ్యతల ఆధారంగా నిర్ణయించాలని ఎంచుకున్నాం అని ఆమె అన్నారు. విచారణ నుండి తప్పుకోవడం సులభమైన మార్గమే అయినా, సంస్థాగత సమగ్రత దృష్ట్యా తాను తప్పుకోలేదని ఆమె పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఒక పరీక్షగా అభివర్ణిస్తూ, ఒక న్యాయమూర్తి నిష్పక్షపాత వైఖరి రుజువు అయ్యేంత వరకు అలాగే ఉంటుందని భావించాలని ఆమె అన్నారు. న్యాయ ప్రక్రియ గౌరవాన్ని తగ్గించడానికి ఎవరినీ అనుమతించరాదు అని కూడా కోర్టు పేర్కొంది.

## దేశ నిర్మాణంలో నిబద్ధతతో సేవలందించాలి

### పట్టభద్రులకు ఉపరాష్ట్రపతి పిలుపు

**ఉదయం డెస్క్, ఏప్రిల్ 23 :**

ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ లో ఉన్న ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) 6వ స్నాతకోత్సవ వేడుకల్లో నేడు భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులవుతున్న విద్యార్థుల జీవితంలో ఇది మార్పు, ఆత్మపరిశీలన, బాధ్యతకు సంబంధించిన కీలకమైన సమయమని అభివర్ణించారు.

రిషికేశ్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. రిషికేశ్ ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక చింతనకు, ప్రశాంతతకు నిలయమని, హిమాలయాలకు ముఖద్వారమని పేర్కొన్న ఉపరాష్ట్రపతి.. ఇలాంటి పవిత్రమైన ప్రదేశంలో ఈ స్నాతకోత్సవ వేడుకలు జరగడం ఈ కార్యక్రమానికి మరింత అర్థాన్ని ఇస్తుందని అన్నారు.

స్నాతకోత్సవం.. కేవలం ఇన్నేళ్ల క్రమశిక్షణతో కూడిన కృషికి, త్యాగానికి లభించిన ముగింపు మాత్రమే కాదనీ, సమాజం, దేశం పట్ల మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సమయమానికి ఆరంభమని సీపీ రాధ కృష్ణన్ అన్నారు. పట్టభద్రులందరూ వృత్తిపరమైన విధులను అంకితభావంతో, గొప్ప లక్ష్యంతో నిర్వర్తించాలని ఆయన కోరారు.

కోవిడ్19 మహమ్మారి తీసుకొచ్చిన సవాళ్లను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ పట్టుదలను, ఆవిష్కరణలను, నిబద్ధతను చాటుకుందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. దేశంలోని 140 కోట్లకు పైగా పౌరులకు ఉచితంగా వ్యాక్సిన్లను అందించడం ద్వారా ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు సమానంగా అందేలా చేసిన భారీ టీకా కార్యక్రమాన్ని కొనియాడారు. భారతీయ శాస్త్రవేత్తలు కేవలం లాభాపేక్ష కోసం కాకుండా, మానవ సంక్షేమం కోసమే టీకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు.

100 కంటే ఎక్కువ దేశాలకు టీకాలను సరఫరా చేసిన 'వ్యాక్సిన్ మైత్రి' కార్యక్రమం ద్వారా భారత్ తన ప్రపంచ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించిందని ఉపరాష్ట్రపతి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 'వసుధైక కుటుంబం' స్ఫూర్తిని ప్రతిబింబించడమే కాకుండా, బాధ్యత కలిగిన ప్రపంచ భాగస్వామిగా భారత్ తన పాత్రను మరింత బలోపేతం చేసిందని అన్నారు.

ఆరోగ్య మౌలిక సదుపాయాల విస్తరణ గురించి వివరిస్తూ.. గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఎయిమ్స్ సంస్థలు... ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలను, వైద్య విద్యను ప్రజలకు చేరువ చేశాయని ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని వారికి సేవ చేయడమే సుపరిపాలనకు అసలైన అర్థమని ఆయన వ్యాఖ్యానించారు.

ఎయిమ్స్ రిషికేశ్ పై ఉపరాష్ట్రపతి ప్రశంసలు కురిపించారు. వైద్య సేవలు, మంచి విద్యా బోధన, పరిశోధన, ఆవిష్కరణ సామాజిక నిబద్ధత కలిగిన ఈ సంస్థ ఒక అద్భుతమైన ప్రదర్శనకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ముఖ్యంగా ఇక్కడి టెలిమెడిసిన్ కార్యక్రమాలను ఆయన అభినందించారు. వైద్య సేవలు కేవలం ఆసుపత్రి ప్రాంగణాలకే పరిమితం కాకుండా, మారుమూల, వెనుకబడిన ప్రజలకు కూడా చేరాలని సూచించారు.

హెలికాప్టర్ ద్వారా అత్యవసర వైద్య సేవలు, చార్ ధామ్ యాత్ర సమయంలో మారుమూల ప్రాంతాలకు మందులను చేరవేసేందుకు డ్రోన్లను ఉపయోగించడం వంటి వినూత్న ఆరోగ్య సేవలను ఉపరాష్ట్రపతి అభినందించారు. వైద్య సేవల రంగంలో దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లకు ఇవి సమర్థవంతమైన పరిష్కారాలని పేర్కొన్నారు.

వైద్య సేవలు ప్రజల నమ్మకానికి నిదర్శనమని, దేశ నిర్మాణంలో వైద్య నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని శ్రీ సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యలు, వైద్య సేవలు గ్రామాలకూ చేరుకోవడం, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశానికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. సానుభూతి, నిజాయితీ, సేవా దృక్పథం వంటి విలువలతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (పదవీ విరమణ), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, ఎయిమ్స్ రిషికేశ్ అధ్యక్షులు ప్రొఫెసర్ రాజ్ బహదూర్, డీన్ (అకడమిక్) ప్రొఫెసర్ సౌరభ్, ఎయిమ్స్ కార్యనిర్వాహక డైరెక్టర్ ప్రొఫెసర్ మీను సింగ్, అధ్యాపక బృందం, విద్యార్థులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## భారత్, చైనా నాగరికతకు పుట్టిళ్లు

### ట్రంప్ పోస్టుపై ఇరాన్ స్పందన

**ఉదయం డెస్క్, ఏప్రిల్ 23 :** భారత్, చైనాలను నరక కూపాలతో పోల్చడాన్ని ఇరాన్ ఖండించింది. అమెరికన్ రేడియో హోస్ట్ మైకెల్ చావెజ్ లేఖను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రీపోస్ట్ చేయడంతో వివాదం చెలరేగింది. ఈ క్రమంలోనే ఇరాన్ ఇందులోకి దూకి, భారత్ నాగరికతకు పుట్టినిల్లు అంటూ ఒక పోస్ట్ పెట్టింది. హైదరాబాద్‌లోని ఇరాన్ ఎంబసీ దీనిని పోస్ట్ చేసింది. ఆసియా దేశాల మహిళలు తొమ్మిదో నెలలో అమెరికాకు వచ్చి బిడ్డకు జన్మనిస్తారు. ఇక్కడ ఉన్న చట్టాలేమో ఆ బిడ్డకు వెంటనే అమెరికా పౌరసత్వాన్ని ఇస్తాయి. ఆ తర్వాత వారు తమ కుటుంబసభ్యులందరినీ చైనా, భారత్ లేదా మరేదైనా నరక కూపం నుంచి ఇక్కడికి తీసుకొస్తారు' అంటూ జన్మతః పౌరసత్వంపై మైఖెల్ షేర్ చేసిన ఒక లేఖను ట్రంప్ రీపోస్టు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ఇరాన్ కౌంటర్ ఇస్తూ, భారత్, చైనాలు మహోన్నత నాగరికతలకు పుట్టినిళ్లు. ఇరాన్ నాగరికతను నాశనం చేస్తామని ఒక యుద్ధ నేరస్థుడైన అధ్యక్షుడు చెప్పడమే అసలైన నరకం అని విమర్శించింది. ఇరాన్ నాగరికత మొత్తం అంతమైపోతుందని గతంలో ట్రంప్ హెచ్చరికలు చేసిన తెలిసిందే. ఆ బెదిరింపులను ఉద్దేశించే తాజా స్పందన వచ్చింది. భారత, చైనా నాగరికతలు ప్రపంచంలోనే పురాతన, సజీవ నాగరికతలు. 4వేల ఏళ్లనాటి చరిత్ర, సంస్కృతి ఈ దేశాల సొంతం. ఈజిప్టు, మెసొపొటేమియా వంటి నాగరికతలు అంతమైనా భారత్, చైనా నాగరికతలు సింధు, హొయాంగ్ హో నది (యల్లో రివర్) ఒడ్డున విస్తరించాయి. ఈ రెండూ వేర్వేరు భౌగోళిక పరిస్థితుల్లో విలసిల్లినా., ఆసియా చరిత్రపై బలమైన ప్రభావాన్ని చూపించాయి. ఇప్పుడు ఈ రెండు దేశాలు బలమైన ఆర్థిక శక్తులుగా ఎదుగుతున్నాయి. అలాగే ఇరాన్ నాగరికత (పర్షియా) కూడా పురాతనమైనదే. అదే అమెరికా విషయానికొస్తే.. 1776లో ఏర్పడింది. అంటే దాని చరిత్ర పట్టుమని 250 ఏళ్లే.




# అర్హులైన జర్నలిస్టులకి అక్రిడిటేషన్ కార్డులు
## జిల్లా కలెక్టర్ సత్య శారద




**వరంగల్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గురువారం నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని 252 జీవో ననుసరించి అర్హులైన జర్నలిస్ట్ కి అక్రిడిటేషన్ లు అందజేస్తామని జిల్లా కలెక్టర్ మరియు అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వ వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం ఆన్లైన్ ద్వారా ఐపిఆర్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను జీవో ననుసరించి క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026 2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే పక్రియ ను వేగవంతం చేయాలని వారు పేర్కొన్నారు.అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు .ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాం రాంచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బోడిగ శ్రీనివాస్, మట్టా దుర్గా ప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా, బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు



**కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23 (వుదయం జిల్లా ప్రతినిధి)**

చదువుకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డు కాదని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లితండ్రులకు అలాగే మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు గురువారం కాటారం మండలం మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 20 నుండి 26వ తేది వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో నాల్గవ రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రగతి నివేదికల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి సంక్షేమ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్ అందజేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోను రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిటీడబ్ల్యూఓ నాగసాగర్, డి పి ఆర్ ఓ శ్రీనివాస్, ఎంపిడిఓ బాబు, సర్పంచ్ పవిత్ర, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద ఉద్రిక్తత
## డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం



**వరంగల్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :**

నర్సంపేట: వరంగల్ జిల్లాలోని నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద గురువారం తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. కార్మికుల నిరసన కార్యక్రమం మధ్యలో కోలా శంకర్ గౌడ్ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. తమ డిమాండ్ల సాధన కోసం డిపో కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా డిపో గేటు ముందు భారీగా ధర్నా నిర్వహించారు. ఈ సమయంలో తీవ్ర మనస్తాపానికి గురైన డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. క్షణాల్లో మంటలు చెలరేగడంతో అక్కడి సిబ్బంది వెంటనే స్పందించి మంటలను ఆర్పివేశారు. గాయపడిన డ్రైవర్‌ను తక్షణమే ఆసుపత్రికి తరలించగా, ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో ఆగ్రహించిన కార్మికులు యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు.

ఆత్మహత్యాయత్నానికి అధికారుల వేధింపులు, యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

# భగీరథ జయంతి సందర్భంగా నివాళులుఅర్పించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా ఏప్రిల్ 23 వుదయం ప్రతినిధి.**




వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భగీరథుడు జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథుని చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. భగీరథుడు చేసిన త్యాగం, పట్టుదల సమాజానికి ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల పెద్దలు పాల్గొని భగీరథుని త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలతతో పాటు జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

**ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం ..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):**




మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్‌జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.

**పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుమాట్లాడుతూ ....**

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ...**ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ...**

"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

**జిల్లాఎస్పీరోహిత్రాజు మాట్లాడుతూ....**

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవచేయాలని ఆకాంక్షించారు.

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ..** విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**సాదాబైనామా పరిష్కారంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**జనగామ, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :**



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ పై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.సాదా బైనామా ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతులకు న్యాయం చేయడం, వారి హక్కులను రక్షించడం, భూ రికార్డులను సక్రమంగా నమోదు చేయడం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు .ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం

**హుజూర్‌నగర్ ఆసుపత్రిపై ఆకస్మిక తనిఖీ**
**సూర్యాపేట, ఏప్రిల్ 23(వుదయం):**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు రోగులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో కొంతమంది డాక్టర్లు విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి సమయం పూర్తికాకముందే వెళ్లిపోవడంపై వివరాలు కోరుతూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని సూచించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్, అత్యవసర విభాగం, ఓపీ విభాగం తదితరాలను పరిశీలించిన కలెక్టర్, రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, శానిటేషన్ సిబ్బంది, నర్సింగ్ అధికారులను అభినందించారు. కాయకల్ప అవార్డు సాధించేలా మరింత మెరుగైన పనితీరు చూపాలని సూచించారు. నూతన ఓపీ బ్లాక్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, సిటీ స్కాన్ యంత్రం పనితీరును పర్యవేక్షించారు. టిహబ్ నిర్వహణలో ఉన్న లోపాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ డా. ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రవి కుమార్, గైనకాలజిస్ట్ డా. వనజ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టుదలకు ప్రతీక భగీరథ మహర్షి యువతకు ఆదర్శం
## కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ఏప్రిల్ 23(వుదయం):**




పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం నల్గొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కఠోర దీక్ష, అపారమైన పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడు భగీరథ మహర్షి అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, భవిష్యత్ తరాలకు ఆ స్ఫూర్తిని అందించడం మన బాధ్యత అని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాల ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ బియ్యం వంటి పథకాలను అర్హులందరికీ అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

అర్హులైన సగర సంఘ సభ్యులు ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో పరిశీలించి వారికి ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు లేబర్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే అనుకోని ప్రమాదాల సమయంలో ప్రభుత్వం సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుందని తెలిపారు. సగర సంఘం తరపున అర్హుల జాబితా అందిస్తే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ అధికారి సంజీవయ్య, సగర సంఘం అధ్యక్షుడు రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య, జిల్లా కార్యదర్శి కరుణాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా సగర సంఘం ప్రతినిధులు కూడా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి
## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ:23 ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :**



గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పౌష్టికాహారం తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల వారోత్సవాల సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భధారణ ప్రారంభం నుండి పిల్లలకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లి ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కాలంలో గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు చిన్న వయస్సులోనే గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించగా, గర్భిణీలకు సీమంతం నిర్వహించి అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జీసీడీఓ సునీత, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మహేందర్ కుమార్, డీపీఎం డాక్టర్ భాను ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రుబీనా, డెమో అశోక్ రెడ్డి, మెప్మా డీఎంసీ రజిత రాణి, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, గర్భిణీలు, చిన్నారులు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నిర్మూలనపై కేంద్ర బృందం సమీక్ష
## యాదగిరిగుట్టలో వైద్య సేవల పరిశీలన

**యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్23(వుదయం ప్రతినిధి):**



టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ బృందం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించి క్షయవ్యాధి నియంత్రణ చర్యలను సమీక్షించింది. ఈ సందర్భంగా సెంట్రల్ టీబీ డివిజన్, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కమిషనర్ డా. వీణా ధావన్, తెలంగాణ రాష్ట్ర టీబీ జాయింట్ డైరెక్టర్ డా. రాజేశం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్ యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో కలిసి టీబీ రోగులకు అందిస్తున్న చికిత్సలు, మందులు, పరీక్షల విధానాన్ని బృందం పరిశీలించింది. రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, టీబీ బాధితులు వైద్యులు సూచించిన విధంగా చికిత్సను క్రమం తప్పకుండా పూర్తి చేయడం అత్యంత కీలకమని సూచించారు. అనంతరం రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ కిట్లను పంపిణీ చేశారు.తదుపరి కేంద్ర బృందం కాచారం గ్రామంలో నిర్వహిస్తున్న టీబీ స్క్రీనింగ్ క్యాంపును సందర్శించి మొబైల్ ఎక్స్‌రే పరీక్షలు, స్క్రీనింగ్ విధానాన్ని పరిశీలించింది. గ్రామస్థులతో మాట్లాడి ఆరోగ్య సేవలపై అభిప్రాయాలు సేకరించింది. అనంతరం బృంద సభ్యులు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావును వారి చాంబర్‌లో కలసి జిల్లాలో టీబీ నిర్మూలన చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లాలో టీబీ రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. టీబీ నిర్మూలన దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర బృందం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సుమన్ కళ్యాణ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వంశీకృష్ణ, టీబీ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మత్తు విడనాడాలి.. బాల్య వివాహాలు రూపుమాపాలి
## జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత

**ఏటూరునాగారం, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :**




"మత్తు పదార్థాలు ఆరోగ్యానికి చేటు చేస్తే, బాల్య వివాహాలు సమాజ ప్రగతికి ఆటంకం కలిగిస్తాయి. వీటి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పోరాడాలి" అని ములుగు జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత పిలుపునిచ్చారు.గురువారం రోజున 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏటూరునాగారంలోని TGTWRS స్పోర్ట్స్ స్కూల్ మరియు ZPHS పాఠశాలల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ మనిషిని మృగంలా మారుస్తాయని, వాటికి యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు.టెక్నాలజీపై, సెల్‌ఫోన్లను విజ్ఞానం కోసం వాడాలే తప్ప, వ్యసనంగా మార్చుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వేసవి సెలవుల్లో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బాల్య వివాహం బ్రతుకు ఆగం: ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, ఆపదలో ఉన్న పిల్లల కోసం 1098 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. జెండర్ స్పెషలిస్ట్ స్వప్న 'భేటీ బచావో భేటీ పడావో' పథకం ప్రాముఖ్యతను, బాలల సంక్షేమ పథకాలను వివరించారు.కార్యక్రమం ముగింపులో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వాసం సాంబశివరావు, బానోత్ రాజు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో భూమి వారోత్సవాలు

**సత్తుపల్లి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి )**




ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని బి గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో భూమి వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కలు నాటడం, క్యాంపస్ శుభ్రత, జీరో ప్లాస్టిక్ డ్రైవ్, వ్యర్థాల నిర్వహణ, సుస్థిరత ప్రతిజ్ఞ, గ్రీన్ మరియు కమ్యూనిటీ అవుట్రీచ్ కార్యక్రమాల ద్వారా పర్యావరణ అవగాహన, సుస్థిరతలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్, రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ వారి సహకారంతో 2026 ఏప్రిల్ 22 నుండి 29 వరకు భూమి వారం సందర్భంగా భారత్ సస్టైనబిలిటీ మిషన్ 2026 కింద భారత్ పర్యావరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి గారు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు భారత్ సస్టైనబిలిటీ క్యాంపస్ మిషన్ 2026 అనేది విద్యాసంస్థలలో పర్యావరణ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఎర్త్ వీక్ (ఏప్రిల్ 22-29, 2026) సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించబడిన ఒక కార్యక్రమం. రీసెర్చ్ హైట్స్ ఫౌండేషన్ మరియు సంయుక్తంగా నిర్వచారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి. అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:పూటుకూరి.శేషారత్నకుమారి కళాశాల సైన్స్ & హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్.మీరాసాహెబ్ అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, జాతీయ సేవా పథకం ఆఫీసర్ బలుసుపాటి. సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యార్థినీ,విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.



# చట్టాల గురించి తెలుసుకోవాలి

- చీఫ్ లీగల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీపతి గౌడ్

నారాయణపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అప్పకపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం ఆర్థిక వ్యవ స్థకు వెన్నెముక అని, ఆహా రం, ఆధునిక పద్ధతులు గురించి, రైతులకు ప్రోత్సాహ కాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసా యన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలన్నారు. భూసార పరీక్షలు చేయించు కోవడం, పంటల బీమా గురించి తెలుసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించు కోవచ్చు.విత్తనాలు కొను గోలు చేసేటప్పుడు రసీదు కచ్చితంగా కలిగి ఉండా లన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాం గం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయం గా పొందుతారని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారి టీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. చిన్న పిల్లల కు 18 ఏళ్లు నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అది నేరమని అన్నారు. చట్టాల గురించి తెలుసుకుంటే తప్పులు చేసే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సుధాకర్, అబ్దుల గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ కమిషన్

## కమీషన్ పై హైకోర్టు తీర్పు తో ముఖ్య మంత్రి ,మంత్రులకు చెంప పెట్టు

- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

వికారాబాద్,ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):

కొడంగల్:కాళేశ్వరం ప్రాజెక్టు పై , కుట్ర తో "కూలేశ్వరం "అంటూ లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ విష ప్రచారాన్ని చిమ్ముతూ ,కారు కూతలు కూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ,సహచర మంత్రుల కు , పీసీ ఘోష్ కమిషన్ పై,హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంప పెట్టని, కొడంగల్ నియోజకవర్గ ,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో, నియోజకవర్గ ముఖ్య నాయకుల తో కల్సి ,మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయినైన కాళేశ్వరం ప్రాజెక్టును ,నిర్మించిన కేసీఆర్ ను ,ఎలాగైన బద్నాం చేయాలనే కుట్ర తో , మేడిగడ్డ లో కేవలం రెండు పిల్లర్లు కుంగితే,ప్రాజెక్టు మొత్తం కుంగి పోయినట్టు,లక్ష కోట్ల అవినీతి జరిగినట్టు, కాంగ్రెస్ నాయకులు అధికారం లోకి రాక ముందు నుండి నేటి వరకు,కాళేశ్వరం పై విష ప్రచారాన్ని చిమ్మారని కాంగ్రెస్ తీరు పై మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ధ్వజ మెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కేవలం రాజకీయ కక్ష తోనే, పీసీ ఘోష్ కమిషన్ వేసిందని, ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా అర్థ రహితమని,హై కోర్టు తీర్పు తో తేలి పోయిందని,అది పీసీ ఘోష్ కమిషన్ కాదు పీసీసీ కమిషనని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. నాల్గు వందల కోట్ల వ్యయం తో మరమ్మత్తు అయ్యే, మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర కుంగిన రెండు పిల్లర్ల ను, ప్రాజెక్టు కట్టిన,L &T కంపెనీ వారు తామే స్వంత ఖర్చు తో మరమ్మత్తు చేస్తామన్నా, ,అనుమతించక , కేవలం కేసీఆర్ పై బురద జల్లాలనే రాజకీయ దురుద్దేశ్యం తో, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు. చంద్రబాబు మెప్పు కై పాకు లాడుతూ,గోదావరి జలాలు ఆంధ్రకు తరలించడానికి, కుట్ర చేస్తున్నందునే, సీఎం రేవంత్ రెడ్డి కుంగిన పిల్లర్ల,మరమ్మత్తు చేపట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే అనుమానం వ్యక్తం



చేశారు.20 లక్షల ఎకరాలకు ,సాగు నీరందించే, అన్నదాతల పాలిట వర ప్రదాయిని,కాళేశ్వరం ప్రాజెక్టు లో, కుంగిన పిల్లర్లను వెంటనే మరమ్మత్తు చేసి,ఆయకట్టు అన్నదాతలను ,ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో అన్నదాతల ఆగ్రహానికి గురి కాక తప్పదని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. అదేవిధంగా ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు తక్షణం అమలు చేయాలని లేనిచో ప్రజల పక్షాన బారాస ఆందోళనలు తప్పవని, కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యాలను, భూ కబ్జాలను సైతం ,ఎక్కడికక్కడ అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికార పార్టీ కి అడుగులకు మడుగులొత్తుతూ, బారాస పార్టీ కార్యకర్తలను వేదిస్తున్న,అవినీతి అధికారులను రిటైర్ మెంటైన వదిలి పెట్టబోమని ..మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు..ఈ మీడియా సమావేశంలో కొడంగల్ మండల బారాస అధ్యక్షుడు దామోదర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మధుసుధన్ యాదవ్, పాల్గొన్నారు.




# ఆర్టీసీ కార్మికులను నష్టపరచాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయి

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

మహబూబ్ నగర్, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) :

ఆర్టీసీ కార్మికులను నష్టపరచాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఏపి మిథున్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో దగ్గర కార్మికులు చేస్తున్న సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కుట్రదారులను కార్మికులు నమ్మవద్దని ఆర్టీసీని కాపాడుకుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆర్టీసీని ప్రయివేట్ పరం చేయాలని కేసీఆర్ అండ్ కో భావించింది అని కేసీఆర్ కోసం కొందరు చేసే సమ్మెకు కార్మికులు సహకరించవద్దు అన్నారు. ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ అండగా ఉంటారని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు కోరుతున్న 32 అంశాలలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి క్లియరెన్స్ చేసిందని,గత పాలకులు ఆర్టీసీని నిర్వీర్యం చేసి,కార్మికులను రోడ్డున పడేస్తే నేడు ప్రజా ప్రభుత్వం సంస్థను బలోపేతం చేసిందన్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుంటే,ఓర్వలేక కొందరు కుట్రలు చేస్తున్నారని, కార్మిక సోదరులారా,చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ,జిల్లా మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు గోనెల శ్రీనివాస్ ,కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్ , నాయకులు చందు యాదవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం: కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ,ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):

పిల్లల చదువు పై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకున్నప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల జోగిపేట (బాలికలు)లో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తమ సూచనలు, సలహాలు అందించాలని, సమస్యలు ఉన్నపక్షంలో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమస్యలను స్వీకరించి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంపొందించేందుకు హాస్టల్‌లో ప్రతిరోజు ఒక గంటపాటు ఇంగ్లీష్‌లోనే మాట్లాడే విధానాన్ని అమలు చేయాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు, ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తోందని, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న సబ్జెక్టులను ఎంపిక చేసుకుని, తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు.అనంతరం 202526 విద్యాసంవత్సరంలో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ప్రిన్సిపాల్ రజని, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్రవంతి, డిప్యూటీ వార్డెన్ జ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నగరం గ్రామంలో డిఎల్పిఓ ఆకస్మిక తనిఖీ



మెదక్ ,ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):

నిజాంపేట్ మండలం నగరం గ్రామంలో గురువారం రోజున డిఎల్పిఓ సురేష్ బాబు పల్లె ప్రగతి పనులను అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, క్రిమటోరియం , పల్లెప్రకృతి వనం మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం యందు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏంపిఓ రజనీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, , చల్మెడ పంచాయతీ కార్యదర్శి వెంకట నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్ బాబు, ఉప సర్పంచ్ గుగ్లోత్ నాజం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్ విస్తరణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



కల్వకుర్తి, ఏప్రిల్ 23 (వు దయం):

పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో దాదాపు రూ. 3కోట్లతో చేపట్టిన రోడ్ విస్తీర్ణణ, కాలువ, డివైండర్ పనులకు గురువారం కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గారు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో కల్వకుర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు రాజేష్ కుమార్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# పాఠశాలల అభివృద్ధికి సహకారం అందిస్తా

- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల వుదయం ఏప్రిల్ 23:-

పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళల సహాయ సహకారాలు ఇస్తారని తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం యాలా ల మండల పరిధిలోని అగ్గనూరు, యాలాల మండల కేంద్రంలో ప్రహరీ గోడ నిర్మాణానం ,సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా అగ్గనూరు పాఠశాలలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత విద్యలో రానించాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ద్రావిన విద్యార్థులు విద్యాభివృద్ధిలో ప్రతిభ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# గృహప్రవేశంలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

- లబ్ధిదారులకు అభినందనలు
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలని ఆకాంక్ష

దౌల్తాబాద్, ఏప్రిల్ 23 (వుదయం):

దౌల్తాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద లబ్ధిదారులు గొల్ల పుష్ప, టింకు గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు సొంత ఇల్లు కల్పించడం ఎంతో ముఖ్యమని, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలని పేర్కొన్నారు. కొత్త ఇంట్లో ఆనందంగా జీవించాలని లబ్ధిదారులను ఆశీర్వదించారు.గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# పేదింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు





- సిద్దిపేట రూరల్‌లో గృహ ప్రవేశాలు ప్రారంభించిన పూజల హరికృష్ణ
- గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో మోసం చేసింది
- అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇల్లు అందిస్తాం

సిద్దిపేట, ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):

అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందించి పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గృహ ప్రవేశం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో తప్పుడు హామీలు ఇచ్చి పదేళ్ల పాటు పేదలను మోసం చేసిందని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న హరీష్ రావు గారికి పేదల ఇళ్ల సమస్య అప్పుడు ఎందుకు గుర్తుకు రాలేదు. అని ఆయన ప్రశ్నించారు. మాట తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ అని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు.తొర్నాల గ్రామానికి చెందిన శనిగరం లక్ష్మీశ్రీనివాస్, వాసూరి బాలవ్వయాదగిరి, కొత్తూరి రేణుకధర్మయ్య, దుంపటి దేవవ్వఎల్లయ్య దంపతులు తమ నూతన గృహాల్లోకి ప్రవేశించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిక్కల మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ కొత్తూరి నరహరి, గ్రామ శాఖ అధ్యక్షులు గూడ మహిపాల్, నేతలు అంజిరెడ్డి, గూడారి మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, స్వామి, బాబు, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, పూజాల గోపికృష్ణ, ఎర్ర మహేందర్, ఎర్రబోలు రాజిరెడ్డి, వాహబ్, రషద్, ఎల్లు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులపై పోలీసు ఉక్కుపాదం అప్రజాస్వామికం

- వంటేరు ప్రతాప్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోంది.
- రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో వద్ద ఆర్టీసీ సమ్మెకు
- బిఆర్ఎస్ సంఘీభావం

గజ్వేల్, (ప్రజ్ఞాపూర్), ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో వద్ద గత రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన నిరావధిక సమ్మెకు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం కార్మికుల ఆహ్వానం మేరకు సమ్మె శిబిరానికి చేరుకున్న ఆయన, ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని విమర్శించారు. శాంతియుతంగా సమ్మె చేసుకుంటున్న కార్మికుల టెంట్లను పోలీసులతో తొలగింపజేయడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి పథకం వెనుక కార్మికుల శ్రమ ఉచిత బస్సు ప్రయాణం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఆ పథకాన్ని విజయవంతం చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్ల కష్టాన్ని గుర్తించడం లేదు. 56 మంది పట్టే బస్సులో 100 మందికి పైగా ఎక్కించుకుని, ప్రాణాలకు తెగించి సేవలు అందిస్తున్న కార్మికులపై లాఠీఛార్జ్ చేయించడం అత్యంత దారుణం అన్నారు. ఆర్టీసీ కార్మికుల పొట్టకొట్టి ప్రైవేట్ బస్సులను నడిపించాలని చూడటం సరికాదని, అనుభవం లేని డ్రైవర్ల వల్ల ఏవైనా ప్రమాదాలు జరిగితే దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు కూడా కార్మికుల ఆగ్రహానికి గురికావొద్దని సూచించారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించిన చరిత్ర లేదు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మొండివైఖరి వీడి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి వైఖరి సరికాదు

- ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పాపన్నపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):

జనగణన విధులను సీనియర్లకు అప్పగించకుండా జూనియర్లకు అప్పగించడంపై పాపన్నపేట మండల పరిధిలోని పలు ఉపాధ్యాయ సంఘాలు ఎంఈఓ వైఖరిని తప్పుపట్టారు. గురువారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో వారు మీడియాతో మాట్లాడుతూ.. జనగణన 2027 డ్యూటీల విషయంలో ఎంఈఓ ఏకపక్ష నిర్ణయం కారణంగా సీనియర్ ఉపాధ్యాయులు జనగణనకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 15 మంది సీనియర్ ఉపాధ్యాయులు అర్హత ఉన్నప్పటికీ జన గణన విధులకు దూరమయ్యారని, మండలంలో 5 ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ కేవలం ఒక ఉపాధ్యాయ సంఘానికే ఎంఈఓ మద్దతు ఇస్తున్నారని, ప్రధాన జాబితాలను అన్నింటినీ కేవలం ఆ ఉపాధ్యాయ సంఘానికే పంపడం జరుగుతుందని, జనగణన డ్యూటీలో విషయంలో జూనియర్, సీనియర్ విషయమై అన్ని యూనియన్ సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కూడా మళ్లీ కేవలం ఒకే సంఘానికి ప్రాధాన్యతను ఇస్తూ వస్తున్నారని, ఎంఈఓ వైఖరిని అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఖండిస్తున్నామని ప్రకటించారు. ఇదే విషయమై ఎంఈఓ ప్రతాపరెడ్డిని వివరణ కోరగా డ్యూటీలో కేటాయింపు జిల్లా కలెక్టర్ పరిధిలో ఉందన్నారు.





వనపర్తి ,ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి
- అన్నిగ్రామ పంచాయతీలకు సొంత భవనాలు ఉండేలా ప్రాధాన్యతగా నిర్మాణానికి చర్యలు చేపట్టాలి : మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ
- పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దిశా కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, కో చైర్మన్ మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. వీరితోపాటు వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఉన్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ, అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సింది గా విజ్ఞప్తి చేశారు. హౌసింగ్ శాఖకు సంబంధించి జిల్లాలు మొత్తం 6,203 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో కేవలం 4864 ఇండ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా 1340 ఇండ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ఇండ్లు మంజూరు అయిన తర్వాత కూడా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించుకోకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక కారణాలవల్ల ఇండ్ల నిర్మాణం చేసుకోలేని వారు ఉంటే వారికి స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వారై ఉంటేనే వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని కాబట్టి వారందరూ ఇల్లు కట్టుకునే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి విద్యార్థులకు స్కాలర్షిప్లు పెండింగ్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏమైనా పెండింగ్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఖాళీ సీట్లు ఉంటేపంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ. 13 కోట్లతో మొత్తం 199 సీసీ రోడ్లు మంజూరు కాగా వాటిల్లో ఇంకా 25 సిసి రోడ్లు నిర్మాణం పెండింగ్లో ఉందని వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ భవనాలకు సంబంధించి మొత్తం 268 గ్రామపంచాయతీలకు గాను 158 గ్రామపంచాయతీలకు ఇప్పటికే భవనాలు ఉన్నాయని, మిగతా వాటిలో కొన్ని పురోగతిలో ఉన్నాయని, ఇంకా 29 గ్రామపంచాయతీలకు భవనాలు లేవని వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మిక శాఖకు సంబంధించి శ్రమ యోగి మాంధన్ యోజన అనే పథకాన్ని విస్తృతంగా ప్రమోట్ చేయాలని ఆదేశించారు. కార్మికులు కొంత నెలవారి మొత్తాన్ని చెల్లించడం ద్వారా విశ్రాంత దశలో లబ్ధి పొందెందుకు అవకాశం ఉంటుందని, కాబట్టి ఈ పథకం గురించి కార్మికులకు బాగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ పరిధిలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి సంబంధించి యువతలో అవగాహన కల్పించి, వారు ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం శ్రీ లో భాగంగా మంజూరు అయిన 21 పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న వాటిని కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించి ప్రజా ప్రతినిధులకు అందరికీ సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న రోడ్ల పనులను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం కావాల్సిన అటవీశాఖ అనుమతులు వేగంగా జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణం, పెబ్బేర్లో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ధనలక్ష్మి, ఇత్తర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి):

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహర్షి భగీరథ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గురువారం పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న భగీరథ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి ఒక గొప్ప తపస్వి అని అన్నారు.వారు చేసిన తపస్సును ప్రసన్నమై శివ పరమాత్ముడు గంగాదేవిని భూమికి పంపించాడనీ, అందుకే మనము గంగా నదిని భగీరథి అని కూడా పిలుస్తామని అన్నారు. భగీరథ మహర్షి గంగానదిని భూమికి తీసుకువచ్చి మానవాళి పాపాలను పోగొట్టేందుకు చేసిన కఠోర తపస్సు భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు. ఆయన చూపిన దీక్ష, సంకల్పం, నిస్వార్థ సేవా భావం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలను తొలగించేందుకు భగీరథ మహర్షి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఆ మహాపురుషుని జయంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నందుకు ఎంతో సంతోషమని కలెక్టర్ అన్నారు.ప్రజలందరికీ భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమతా, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, స్థానిక ప్రజాప్రతినిధులు, బి.సి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఓసీల కన్నా మూడు రెట్లు


# వెనుకబడిన దళిత, గిరిజనులు

- విద్య వెనుకబాటుతనానికి ప్రధాన కొలమానం..
- స్వతంత్ర నిపుణుల కమిటీ నివేదిక

వికారాబాద్, 23 (వుదయం బ్యూరో):

తెలంగాణలో మొత్తం 242 కులాలుండగా ఇందులో 10 సామాజికవర్గాలే రాష్ట్ర జనాభాలో 60 శాతానికిపైగా ఉన్నట్లు ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే2024లో తేలిందని స్వతంత్ర నిపుణుల కమిటీ వెల్లడించింది. ఈ పది కులాల్లో మాదిగ, ముస్లిం, ముదిరాజ్, లంబాడీ, యాదవ, రెడ్డి, గౌడ, మాల, మున్నూరు కాపు, పద్మశాలి ఉన్నట్లు పేర్కొంది. 10 లక్షలకు మించి జనాభా ఉన్న కులాలు 10 ఉండగా, 510 లక్షల మధ్య జనాభా ఉన్న కులాలు 6, లక్ష నుంచి 5 లక్షల మధ్య జనాభా ఉన్న కులాలు 24, 50 వేల నుంచి లక్ష మధ్య జనాభా ఉన్న కులాలు 16, 50 వేలలోపు జనాభా ఉన్న కులాల సంఖ్య 186 ఉన్నట్లు నిపుణుల కమిటీ తన నివేదికలో పేర్కొంది. సుమారు 3.55 కోట్ల మంది ప్రజల అభిప్రాయాలను, వారి జీవన ప్రమాణాలను విశ్లేషించిన స్వతంత్ర నిపుణుల బృందం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్రంలో వెనుకబాటుతనం కేవలం జనాభా ప్రాతిపదికన కాకుండా వారు ఎలా జీవిస్తున్నారనే అంశంపై ఆధారపడి ఉందని నివేదిక వెల్లడించింది. బుధవారం ఎంసీహెచ్ఆర్డీలో నిపుణుల బృంద సభ్యులైన కంచె ఐలయ్య, ప్రవీణ్ చక్రవర్తి, భాగ్యభుక్యా, దీప్తి, ఐఏఎస్ అధికారి గౌరవ్ ఉప్పల్ ఈ నివేదికను విడుదల చేశారు. రాష్ట్ర జనాభాలో అగ్రభాగం బీసీలదేనని వెల్లడించారు. రాష్ట్ర మొత్తం జనాభాలో బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటా 84.2 శాతం ఉందని, ఒక్క బీసీలే 56.4 శాతంతో అత్యధిక జనాభా కలిగిన సమూహంగా నిలిచారని నివేదిక పేర్కొంది. ఎస్సీలు 17.4 శాతం., ఎస్టీలు 10.4 శాతం, ఓసీలు 11.9 శాతం ఉన్నారని తెలిపింది. జనాభాపరంగా మాదిగ (10.3 శాతం), ముస్లిం (7.9 శాతం), ముదిరాజ్ (7.4 శాతం), లంబాడి (6.8 శాతం)లు అగ్రస్థానంలో ఉన్నారని వెల్లడించింది. 'కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్' (సీబీఐ) పేరిట 42 రకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని లెక్కించారు. ఓసీల వెనుకబాటుతనం సూచిక 31 పాయింట్లుగా ఉంటే, ఎస్సీలది 96, ఎస్టీలది 95 పాయింట్లుగా ఉంది. అంటే ఓసీల కంటే ఎస్సీ, ఎస్టీలు మూడు రెట్లు ఎక్కువ వెనుకబడి ఉన్నారు. అలాగే బీసీల వెనుకబాటుతనం 86 పాయింట్లు ఉండగా, రాష్ట్ర సగటు 81 పాయింట్లుగా నమోదైంది. వెనుకబాటుతనాన్ని నిర్ణయించడంలో విద్య అత్యంత కీలకమైన అంశమని నివేదిక తేల్చింది. ఇంగ్లిష్ మీడియం విద్య అందుబాటులో ఉన్న కులాలు సామాజికంగా మెరుగైన స్థితిలో ఉన్నాయని పేర్కొంది. పేదరికంలో ఉన్నప్పటికీ ఓసీ వర్గాలకు చెందిన 34 శాతం మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తుండగా.. ఎస్సీ, ఎస్టీల్లో ఆ సంఖ్య 5 శాతంమాత్రమే ఉందని తెలిపింది.

**10 లక్షలకు మించి జనాభా ఉన్న కులాల సంఖ్య 10**



**ఎస్సీ, ఎస్టీల్లో 45 శాతం మంది దినసరి కూలీలు..**

ఎస్సీ, ఎస్టీల్లో 45 శాతం మంది దినసరి కూలీలుగా జీవనం సాగిస్తుండగా, ఓసీల్లో కేవలం 9 శాతమే ఉన్నట్లు వెల్లడించింది. ప్రైవేట్ రంగ వృత్తుల్లో 30 శాతం వాటా ఓసీలదే కాగా, ఎస్టీల వాటా 4 శాతం, ఎస్సీల వాటా 14 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో 1.1 కోట్ల మంది రూ.2 లక్షల లోపు వార్షిక ఆదాయంతో గడుపుతుండగా, ఇందులో 58 శాతం మంది బీసీలే ఉండటం ఆందోళనకరమని నిపుణుల బృందం పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో 33 శాతం ఇళ్లకు ఇప్పటికీ మరుగుదొడ్ల వసతి లేదని, ఓసీల ఇళ్లలో 36 శాతం మందికి రిఫ్రిజిరేటర్లు ఉండగా, ఎస్సీల్లో ఆ సంఖ్య 16 శాతానికి పరిమితమైందని తెలిపింది.

**పట్టణీకరణ పెరిగినా తగ్గని కుల వివక్ష..**

పట్టణీకరణ పెరిగినప్పటికీ కుల వివక్ష తగ్గలేదని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక వెనుకబాటుతనం మధ్య అంతరం అలాగే ఉందని నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వ పథకాల్లోనూ కులాల వారీగా లబ్ధి భిన్నంగా ఉందని, ఎస్సీ, ఎస్టీలు ఉచిత బస్సు ప్రయాణం, ఇళ్ల పథకాల ద్వారా ఎక్కువగా ప్రయోజనం పొందుతుండగా, బీసీలు పెన్షన్లు, గృహజ్యోతి పథకాలపై ఆధారపడుతున్నారని వెల్లడించింది. ఓసీలు రైతు భరోసా, వ్యవసాయ ఉచిత విద్యుత్ ద్వారా ఎక్కువ లబ్ధి పొందుతున్నట్లు సర్వే వెల్లడించింది..



## ధాన్యం ఆరబెట్టిన తర్వాతే కేంద్రాలకు

- తీసుకురండి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి
- కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించాలి
- అధికారులకు, కేంద్రాల నిర్వాహకులకు ఆదేశం

సిద్దిపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):

జిల్లాలోని రైతులు వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్దే నిర్ణీత తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టిన తర్వాతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి విజ్ఞప్తి చేశారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల చిన్నకోడూర్ మండలం గోనెపల్లి పెద్ద కోడూరు గ్రామాల్లోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు.

**కేంద్రాల్లో వసతులపై ఆరా:**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, కాంటాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలి. ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు కేంద్రాల వద్ద చల్లని తాగునీటి వసతి కల్పించాలి. అకాల వర్షాల ముప్పు ఉన్నందున ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ షీట్లను అందుబాటులో ఉంచుకోవాలని, రాత్రి వేళల్లో ధాన్యంపై కవర్లు తప్పనిసరిగా కప్పాలని సూచించారు.

మిల్లుల వద్ద జాప్యం జరగకూడదు:

కేంద్రానికి కేటాయించిన రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసుకునే సమయంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తేమ శాతం రాగానే వెంటనే ధాన్యాన్ని లోడ్ చేసి మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. ఈ సమాచారాన్ని గ్రామాల్లోని ప్రతి రైతుకు చేరేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యాన్ని పొలాల్లోనే ఆరబెట్టి కేంద్రాలకు తేవాలి. ప్రతి కేంద్రం వద్ద టార్పాలిన్ షీట్లు తప్పనిసరి. నిబంధనల ప్రకారం వెంటనే తూకం, రవాణా చేపట్టాలి అన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా భగీరథ జయంతి

నారాయణపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :



నారాయణ పేట జిల్లా కలెక్ట రేట్ లోని వీసీ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం మహర్షి భగీరథ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీం ద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభగీరథ మహర్షి ఒక గొప్ప తపస్వి అని అన్నా రు. వారు చేసిన తపస్సును ప్రసన్నమై శివ పరమాత్ము డు గంగాదేవిని భూమికి పంపించాడనీ, అందుకే మనము గంగా నదిని భగీరథి అని కూడా పిలుస్తామని తెలిపారు. భగీరథ మహర్షి గంగానదిని భూమికి తీసుకు వచ్చి మానవాళి పాపాలను పోగొట్టేందుకు చేసిన కఠోర తపస్సు భారతీయ సంస్కృ తిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు. ఆయన చూపిన దీక్ష, సంకల్పం, నిస్వార్థ సేవా భావం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయక మని పేర్కొన్నారు.సమాజం లో ఉన్న అసమానతలు, అన్యాయాలను తొలగించేం దుకు భగీరథ మహర్షి అడు గుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపు నిచ్చారు. ముఖ్యంగా యువ త ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచిం చారు. ఆ మహాపురుషుని జయంతి సందర్భంగా శ్రద్ధాం జలి ఘటిస్తున్నందుకు ఎంతో సంతోషమని ఆయన పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీ అర్ వో ఎం.ఏ.రషీద్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయు లు సాగర్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, పట్టణ అధ్యక్షు డు విజయ్ సాగర్, సంఘం సభ్యులు ఆంజనేయులు, నరేందర్, వెంకటేష్, మన్నే లక్ష్మణ్, హన్మంతు, రవి, రాంపూర్ హన్మంతు, ప్రజా ప్రతినిధులు, బి.సి సంఘా ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీడీ స్క్రీనింగ్‌లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ హెచ్చరిక
- ఇంటింటికీ తిరిగి 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు చేయాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ కె. హైమావతి సమీక్ష

సిద్దిపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :

జిల్లా వ్యాప్తంగా అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహణలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని, అధికారుల అలసత్వం వల్ల ప్రజలకు సరైన వైద్య పరీక్షలు అందడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చేలా వ్యవహరిస్తే సహించేది లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని, వారికి సమయానికి వైద్యం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేస్తున్నాం అని కలెక్టర్ తెలిపారు.






**రేపటి నుండి చేపట్టాల్సిన చర్యలు:**

30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ బీపీ, షుగర్‌తో పాటు ఓరల్, బ్రెస్ట్ మరియు సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల వివరాలను వెంటనే సంబంధిత పీహెచ్‌సీ వైద్యాధికారి లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. వ్యాధులు నిర్ధారణ అయిన వారికి క్రమం తప్పకుండా మందులు, వైద్య సేవలు అందేలా చూడాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ బాయ్‌స్‌కు సైకిళ్ల పంపిణీ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి,ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):



సంగారెడ్డి పట్టణంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పేపర్ బాయ్‌స్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతో స్థానిక నాయకుడు జగ్గారెడ్డి గురువారం 27 మంది బాలురకు సైకిళ్లు పంపిణీ చేశారు. సంగారెడ్డి, మల్కాపూర్ ప్రాంతాల్లో వివిధ పత్రికలకు ఏజెంట్లుగా జీవనోపాధి పొందుతున్న ఇటీవల తమ పనికి సైకిళ్లు అవసరమని జగ్గారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించారు.ఆయన మాట్లాడుతూ, చదువుకుంటూనే పేపర్ పంపిణీ చేస్తూ ఉపాధి పొందుతున్న విద్యార్థులు ఉన్నారని, చదువు మానేసి పనిచేస్తున్న వారు కూడా ఉన్నారని తెలిపారు.చదువు మధ్యలో మానేసిన వారికి ఆసక్తి ఉంటే పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సైకిళ్లు కావాలని ఇప్పటికే మరో 500 మంది స్కూల్ విద్యార్థులు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. వారికి విడతల వారీగా సైకిళ్లు పంపిణీ చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పేపర్ బాయ్స్ పనిని సులభతరం చేయడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జనగణనకు తాసిల్దార్లు చిత్తశుద్ధితో పని చేయాలి





- మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, ఏప్రిల్ 23( వుదయం ):

జిల్లాలో జనగణన, డ్రైలాండ్‌వెట్‌ల్యాండ్ సర్వే, ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు, ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆధ్వర్యంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన ప్రక్రియలో తాసిల్దార్లు స్పష్టమైన అవగాహనతో, చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ప్రశ్నోత్తరాల రూపంలో తెలుసుకుని, సమర్థ జనగణన లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. శిక్షణ కీలకమని పేర్కొన్నారు.జిల్లాలోని 606 చెరువుల సంరక్షణలో భాగంగా డ్రైలాండ్‌వెట్‌ల్యాండ్ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర నిధుల అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, అటవీ, సాగునీటి శాఖల సమన్వయంతో సర్వే నిర్వహించాలని తెలిపారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రానున్న వానాకాలానికి రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొరత లేకుండా ముందస్తు బఫర్ స్టాక్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఇప్పటివరకు 525 కేంద్రాలు ప్రారంభించి 887 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత లేదని, మిల్లర్లు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. గృహ వినియోగ గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన నిల్వలు ఉంచాలని సూచించారు. భూభారతి, సాదా బైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సక్సెషన్, మ్యూటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్ తదితర మాడ్యూల్స్‌లో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఓటర్ మ్యాపింగ్ (SIR) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని, బీఎల్వోలు ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎఫ్ఓ జోజి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డీఎం జగదీష్, డిపిఓ యాదయ్య, పరిశ్రమల అధికారి ప్రకాశ్ రావు, సిపిఓ సురేష్, జిల్లా రవాణా అధికారి వెంకటస్వామి, డీఎం ఆర్టీసీ సురేఖ, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్‌తో పాటు తాసిల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మునిగడపలో 'హిందూ కుటుంబ మహాసమ్మేళనం

- కరపత్రాల ఆవిష్కరణ
- ఏప్రిల్ 27న భారీ కార్యక్రమం
- కొండపోచమ్మ దేవాలయంలో వాల్ పోస్టర్ల విడుదల

సిద్దిపేట/జగదేవపూర్, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :

హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా మునిగడప ఉప మండల స్థాయిలో ఈ నెల 27న (సోమవారం) నిర్వహించతలపెట్టిన "హిందూ కుటుంబాల మహా సమ్మేళనం" పోస్టర్లు, కరపత్రాలను బుధవారం సాయంత్రం కొండపోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. హిందూ సమ్మేళన సమితి మునిగడప ఉప మండల అధ్యక్షులు మరియు టీజేయూ జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి హైందవ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఆరెస్సెస్ సిద్దిపేట జిల్లా సేవా ప్రముఖ్ కాణమైన ఏగొండ, జగదేవ్‌పూర్ ఖండ కార్యవాహ కరుణాకర్ రెడ్డి హాజరై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని ఏకం చేసేందుకు, ధర్మ ప్రచారం కోసం ఈ మహాసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 27న జరిగే ఈ కార్యక్రమానికి హిందూ బంధువులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలరాజు, చంద్రమౌళి, రాజు, కిషన్, బీరయ్య, వేణు, శ్రీవర్ధన్‌రెడ్డి, సాత్విక్, స్థానిక మహిళామణులు, దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విద్యుత్ కొరతతో ఎండిపోతున్న వరి పంటలు

- రైతుల ఆందోళన
- పంటలు చివరి దశకు వచ్చాయి
- తప్పనిసరిగా *నీరు అందించాల్సిన సమయంలో ఎండు తున్న వరి పొలాలు.

దౌల్తాబాద్, ఏప్రిల్ 23 (వుదయం):



ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందే కీలక సమయంలో విద్యుత్ కొరత రైతులను తీవ్రంగా కలవరపెడుతోంది. వ్యవసాయానికి అవసరమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో నీటి అవసరం అధికమవుతున్నప్పటికీ, విద్యుత్ సరఫరా తగినంతగా లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. రోజుకు సగటున కేవలం 10 నుండి 12 గంటలపాటు మాత్రమే విద్యుత్ అందుతుందని, అది కూడా నిరంతరంగా కాకపోవడంతో మోటార్లు సక్రమంగా పనిచేయడం లేదని వారు తెలిపారు.ఈ సమస్యపై విద్యుత్ అధికారులను ప్రశ్నించగా, పైస్థాయి అధికారుల ఆదేశాల మేరకే సరఫరా కొనసాగుతోందని సమాధానం ఇస్తున్నారని రైతులు పేర్కొన్నారు. అధికారుల స్పందన పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న రైతులు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మే 10వ తేదీ వరకు కనీసం రోజుకు 15 గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, అలా చేస్తే పంటలను కాపాడుకోవడంతో పాటు సరైన దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వద్దేపల్లి రైతులు కోరుతున్నారు.

## నేడు తాండూర్ లో ఎమ్మెల్యే పర్యటన

- అంగన్వాడి టీచర్లకు మొబైల్ లో పంపిణీ....
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

తాండూర్, వుదయం న్యూస్ ఏప్రిల్ 23:-



తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లో పంపిణీ, తాండూరు నియోజకవర్గం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం పెద్దముల్ మండల కేంద్రంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మూడు గంటలకు కోట్ పల్లి మండలంలోని షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

- అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్, వుదయం ఏప్రిల్ 23 :



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అందుకే ఆ శాఖను ఆయన పరిధిలోనే కొనసాగుతుందని అన్నారు గురువారం తాండూరు నియోజకవర్గం యాలాల మండలం అగ్గనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 42 లక్షల రూపాయలతో అదనపు గదులను నిర్మించిన గదులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బు య్యాని మనోహర్ రెడ్డి పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విలువఆధారిత విద్యను విస్తరించడానికి, మెరుగైన, మౌలిక సదుపాయాలను అందించడానికి కొత్త భవనాలు నిర్మించడం జరుగుతుందని అన్నారు

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి గారే విద్య శాఖ పర్వేక్షిస్తున్నారని , విద్యార్థుల ఆరోగ్యం కూడా బాగుండాలని జూన్ నుండి "బ్రేక్ పాస్ట్" పథకంను ప్రారంభిస్తామని అన్నారు


విద్యార్థులందరూ బాగా చదువుకొని గురువులకు మీ కుటుంబ సభ్యులకు మీ గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు

అనంతరం నూతనంగా నిర్మించిన జోగు విజయలక్ష్మీ వెంకటప్ప ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- రైతులకు బోనస్‌తో పాటు వేగవంతమైన చెల్లింపులు

దౌల్తాబాద్, ఏప్రిల్ 23 (వుదయం):



యాసంగి సీజన్‌లో అన్నదాతలు శ్రమించి పండించిన పంటలను సకాలంలో విక్రయించుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. క్వింటాలుకు మొదటి రకానికి రూ. 2,389, రెండవ రకానికి రూ. 2,369 మద్దతు ధరతో పాటు సన్నాలపై రూ. 500 బోనస్ అందజేస్తూ రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు.వానకాలంలో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 72 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.27 కోట్ల రూపాయల మొత్తాన్ని రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. అలాగే సన్నాల కొనుగోలుకు కూడా ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు.ప్రతి రైతు 41 కిలోల బస్తా బరువుతోనే ధాన్యాన్ని విక్రయించాలని, ఎవరైనా అధిక తూకం పేరుతో రైతులను ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దౌల్తాబాద్ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం గొల్లపల్లి కనకయ్య , వైస్ చైర్మన్ మద్దెల స్వామి,స్థానిక సర్పంచ్ ముచ్చమర్రి అనురాధా రమేష్, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు నాగరాజు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## కాంటాక్ట్ లెన్సులు వాడుతున్నారా?

వివిధ కారణాల వల్ల కళ్లజోడు వాడడం ఇష్టం లేనివారు కాంటాక్ట్ లెన్సుల్ని వాడడం తెలిసిందే. అయితే వీటి వాడకం విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా దృష్టి లోపం తలెత్తే



ప్రమాదం ఉందంటోందో అమ్మాయి. ఇలా కాంటాక్ట్ లెన్సుల వాడకం విషయంలో తాను చేసిన ఓ చిన్న పొరపాటే తన కంటి చూపు కోల్పోయేలా చేసిందని చెబుతోంది. ఇలా తన అనుభవాల్ని, లెన్సులు ధరించినప్పుడు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల్ని ఇన్‌స్టా పోస్ట్‌ల రూపంలో పంచుకుంటూ కంటి ఆరోగ్యం విషయంలో అందరిలో అవగాహన పెంచుతోంది. ఈ నేపథ్యంలో కాంటాక్ట్ లెన్సులు వాడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం రండి.. అమెరికాకు చెందిన గ్రేస్ జామిసన్ అనే 20 ఏళ్ల అమ్మాయి ఇటీవలే ఓ టూర్‌కి వెళ్లింది. ఆమెకు కాంటాక్ట్ లెన్సులు ధరించడం ముందు నుంచే అలవాటు. అయితే 'అలవాటులో పొరపాటు'లా ఓ సందర్భంలో లెన్సులతోనే షవర్ చేసేసింది. ఫలితంగా కంటి ఇన్ఫెక్షన్ బారిన పడింది. డాక్టర్ దగ్గరికి వెళ్తే.. ఆమె చెప్పిన లక్షణాల్ని బట్టి చుక్కల మందు ఇచ్చారు. అది వాడితే సమస్య తీవ్రమైందే తప్ప తగ్గలేదు. ఈ క్రమంలోనే రోజులు గడిచే కొద్దీ కంటి చూపు కోల్పోయింది గ్రేస్. ఇలా సుమారు రెండు నెలల పాటు చీకట్లోనే ఉన్న ఆమె.. ఇప్పుడు తన సమస్యేంటో వైద్యులు నిర్ధరించడంతో ప్రస్తుతం సరైన చికిత్స తీసుకుంటోంది. 'ప్రస్తుతం చికిత్సకు నా కళ్లు ప్రతిస్పందిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే నెమ్మదిగా నా దృష్టి మెరుగుపడుతోంది.. కొద్దికొద్దిగా వెలుతురును చూడగలుగుతున్నా. అయితే గతంలో మాదిరిగా నా చూపును మెరుగుపరిచేందుకు డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు. అయితే ఒక్కమాట గుర్తుంచుకోండి.. లెన్సులు ధరించి స్నానం చేయడం, షవర్ చేయడం, ఈత కొట్టడం, సానా బాత్.. వంటి వాటికి దూరంగా ఉండండి. ఎందుకంటే నీటిలోని అతి సూక్ష్మ జీవులు లెన్సులకు అంటుకొని కంటి ఇన్ఫెక్షన్‌కు దారితీసే ప్రమాదం ఉంటుందని, ఇది తీవ్రమై ఒక్కోసారి కంటి చూపు కోల్పోయే ప్రమాదమూ లేకపోలేదని వైద్యులు చెప్పారు. అలాగే ఈ లెన్సుల్ని శుభ్రంగా, పొడిగా ఉన్న చేతులతోనే తాకాలి.. రోజూ ప్రత్యేకమైన ద్రావణంలో శుభ్రం చేయాలి.. అప్పుడే కంటి ఆరోగ్యాన్ని, చూపును మెరుగుపరచుకోవచ్చు..' అంటూ తన అనుభవాల్ని పంచుకుంటూ కంటి ఆరోగ్యం విషయంలో అందరినీ అలర్ట్ చేస్తోంది గ్రేస్. షవర్ చేయకపోవడం ఒక్కటే కాదు.. కాంటాక్ట్ లెన్సులు ధరించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుర్తుంచుకోవాల్సిన అంశాలు బోలెడున్నాయంటున్నారు నిపుణులు. కాంటాక్ట్ లెన్సులు ధరించి నిద్ర పోకూడదట! ఎందుకంటే దీనివల్ల కార్నియాకు ఆక్సిజన్ అందక ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంటుందంటున్నారు. స్నానం/షవర్, ఈత, సానా బాత్ చికిత్స.. వంటి పనులకు ముందు లెన్సుల్ని తొలగించడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. లెన్సుల్ని వాటి నిర్దేశిత సమయం కంటే ఎక్కువసేపు ధరించకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. సాధారణంగా రోజులో 10-12 గంటలకు మించకపోవడం మంచిదని సూచిస్తున్నారు. వైద్యులు సూచించిన నాణ్యమైన లెన్సుల్ని మాత్రమే ఉపయోగించాలి. అంతేకానీ వీటిలో సొంత వైద్యం పనికి రాదంటున్నారు నిపుణులు. ఒకరి లెన్సుల్ని ఒకరు ధరించడం కూడా ప్రమాదకరమే అంటున్నారు. రోజూ లెన్సుల్ని వైద్యులు సూచించిన ప్రత్యేకమైన ద్రావణంలో శుభ్రం చేయాలి. అలాగని వాటిని రుద్దకుండా కాసేపు ద్రావణంలో ఉంచి తీసి, పొడిగా తుడిచి లెన్స్ కేస్‌లో భద్రపరచాలి. అలాగే ఒకసారి వాడిన ద్రావణాన్ని మరోసారి వాడకూడదట! ఐ డ్రాప్స్ వాడే వారు డాక్టర్ సలహా మేరకు లెన్సులకు సరిపడే చుక్కల మందునే ఎంచుకోవాలి. ఇక ఏళ్ల తరబడి అవే లెన్సులు వాడకుండా.. ప్రతి మూడు నెలలకోసారి వాటిని మార్చడం ముఖ్యమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. ఆదరాబాదరాగా కాకుండా ప్రశాంతంగా ఒక చోట కూర్చొని లెన్సులు పెట్టుకోవడం మంచిదంటున్నారు. అలాగే లెన్సులు పెట్టుకున్నప్పుడు మేకప్ వేసుకోకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిలోని రసాయనాలు కూడా లెన్సులపై ప్రతికూల ప్రభావం చూపి కంటి ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందంటున్నారు.

ఇవన్నీ పాటిస్తూనే లెన్సుల వల్ల కళ్లలో ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎరుపెక్కడం/దురద/నొప్పి.. వంటి సమస్యలొచ్చినా వెంటనే లెన్సుల్ని తొలగించడం మంచిదంటున్నారు నిపుణులు. ఆపై డాక్టర్‌ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం వల్ల సమస్య తీవ్రం కాకుండా జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు.

## జుట్టు పొడిబారిపోయి గడ్డిలా ఉంటే..

వివిధ కారణాల వల్ల ఒక్కోసారి జుట్టు పొడిబారిపోయి గడ్డిలా మారుతుంది. అయితే ఈ సమస్య నుంచి విముక్తి పొందాలంటే రాత్రి పూట పడుకునే ముందు కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు. తద్వారా జుట్టుకు తేమనందించడంతో పాటు వివిధ రకాల జుట్టు సమస్యలకు చెక్ పెట్టచ్చని చెబుతున్నారు. ప్రత్యేకించి జుట్టు సంరక్షణ కోసం ఎలాంటి రసాయనాలు లేకుండా.. సహజ చిట్కాలు పాటించాలనుకునే వారు వీటిని ప్రయత్నించవచ్చని సూచిస్తున్నారు. జుట్టు ఆరోగ్యానికి వివిధ రకాల హెయిర్‌మాస్క్‌లు/ప్యాక్‌లు ప్రయత్నిస్తుంటాం. అయితే తేమ కోల్పోయి నిర్జీవమైన జుట్టును తిరిగి పూర్వపు స్థితికి తీసుకురావడంలో.. గుమ్మడికాయతో తయారుచేసిన హెయిర్ మాస్క్ ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం కొన్ని ఎర్ర గుమ్మడి కాయ ముక్కల్ని తీసుకొని.. అందులో రెండు టీస్పూన్ల తేనె వేసి ముద్దలాగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల



వరకు అప్లై చేసుకోవాలి. పడుకునే ముందు షవర్ క్యాప్ పెట్టుకొని.. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేయడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. జుట్టు ఆరోగ్యంగా ఎదగాలంటే ముందు కుదుళ్లు దృఢంగా ఉండాలి. అందుకోసం అప్పుడప్పుడూ కుదుళ్లను మృదువుగా మర్దన చేయడం అవసరం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో రెండు టీస్పూన్ల ఆలివ్ నూనెలో, రెండు గుడ్లలోని పచ్చసొనలు, కొద్దిగా కలబంద గుజ్జు వేసి మృదువైన మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కుదుళ్లకు పట్టించి పావుగంట పాటు మర్దన చేయాలి. పడుకునే ముందు జుట్టును పైకి ముడేసుకొని షవర్ క్యాప్ పెట్టేసుకోవాలి. ఇక మరుసటి రోజు ఉదయం గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే మంచి ఫలితం ఉంటుందట.

## మట్టి... మంచిదే!

రోగ్యాల బారినపడుతూ ఉంటారు అవునా? కారణం రోగనిరోధక శక్తి లేకపోవడమే. మట్టిలో సూక్ష్మక్రిములు ఉంటాయి, అవి పిల్లల అనారోగ్యానికి చేటు అని కంగారుపడతాం కానీ... అవే వాళ్ల ఆరోగ్యానికి చాలా



వేసవి సెలవులొస్తున్నాయంటే అమ్మలకు భయమే! పిల్లలు ఏ మట్టిలో ఆడతారో, ఏ అలర్జీలు కొని తెచ్చుకుంటారోనని. కాబట్టే, కఠినమైన నిఘా ఉంచుతారు లేదంటే శానిటైజర్లు వెంట పంపిస్తారు. హ్యాండ్ వాష్‌లతో పదే పదే చేతులు కడిగిస్తుంటారు. కానీ... ఏం పర్లేదు ఆడుకోనివ్వండి అంటారు నిపుణులు. కాలం మారినా, కాస్త వాతావరణం మారినా పిల్లలు అనా

మేలు చేస్తాయి. ఇవి వాళ్ల రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఎన్నిసార్లు వద్దన్నా మట్టిలోనే ఆడతారెందుకు అన్న అనుమానం చాలాసార్లే వచ్చుంటుంది కదూ! దీని కారణంగా వాళ్లలో సెరటోనిన్ విడుదలవుతుందట. కాబట్టే, ఆ ఆనందాన్ని సొంతం చేసుకోవాలని పదే పదే ఆడుతుంటారు. అంటే మానసిక ఆరోగ్యం కూడా. పైగా మట్టిని తవ్వడం, దానిలో నడవడం, వివిధ ఆకారాలు చేయడం వంటివన్నీ మోటార్ నైపుణ్యాలను పెంచడమే కాదు... వాళ్లనీ దృఢంగా మారుస్తాయి. మట్టిని తాకడం, వాసన పీల్చడం వంటివి ప్రకృతికి దగ్గర చేస్తాయి. సృజనాత్మకతను తట్టి లేపుతాయి. ఇది మెదడు ఎదుగుదలకీ మంచిదే. చూశారా ఎన్ని లాభాలో! వాటన్నింటికీ దూరం చేస్తున్నట్టే. కాబట్టి, ఆడుకోనివ్వండి. అలాగని మరీ అపరిశుభ్రంగా ఉంటే ప్రోత్సహించనక్కర్లేదు. క్లే ఆర్ట్‌లో చేర్చొచ్చు లేదంటే మీ గార్డెన్‌లోని మట్టితోనే ఆడుకోనిస్తే సరి.

## ఇంటి చల్లదనానికి ఈ చిట్కాలు...!

మండే ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరం ఏసీల్లోనే ఎక్కువ సమయం గడిపేస్తున్నాం. అయితే, ఈ అలవాటు కరెంటు బిల్లుని పెంచేయడమే కాదు... అనారోగ్యాలకీ దారితీయొచ్చట. మరి ఈ ఇబ్బంది లేకుండా ఇంటిని సహజంగా చల్లగా మార్చుకోవాలంటే... ఈ చిట్కాలు పాటించాల్సిందే. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, అలాగే సాయంత్రం సూర్యుడు అస్తమించిన తర్వాత ఇంటి కిటికీలు, తలుపులు పూర్తిగా తెరవాలి. దీనివల్ల స్వచ్ఛమైన గాలి ఇంట్లోకి ప్రవహిస్తుంది. అలానే ఉదయం 10 దాటాక వేడి గాలి ఇంట్లోకి రాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచడం కూడా అంతే అవసరం. అప్పుడే ఇల్లు సహజంగా చల్లగా ఉంటుంది.

ముదురు రంగులు వేడిని ఎక్కువగా ఆకర్షిస్తాయి. కాబట్టి కిటికీలకు లేత రంగులో (తెలుపు, లేత నీలం, గులాబీ) ఉండే కాటన్ కర్టెన్లను వాడాలి. కిటికీల బయట వెదురు చాపలు వేలాడదీసి, వాటిపై అప్పుడప్పుడు నీళ్లు చల్లుతుంటే ఇంట్లోకి వచ్చే గాలి ఏసీ లాగా చల్లగా మారుతుంది.

పచ్చదనమే... ఇంటికి చల్లదనం కూడా. వేడిని తగ్గించడానికి హాలు, పడకగది, వంటగది... వంటి చోట్ల కలబంద, స్నేక్ ప్లాంట్, మనీ ప్లాంట్, ఫిలడెండ్రాన్ వంటి రకాల్ని తెచ్చిపెట్టండి. ఇవి గాలిలోని వేడిని గ్రహించి, తేమను అందిస్తాయి. ఇంటి వాతావరణాన్ని చల్లబరుస్తాయి. సూర్యకిరణాల నుంచి పడే వేడి నేరుగా డాబా పైనుంచే ఇంట్లోకి వస్తుంది. కాబట్టి, డాబా పైన కూల్ రూఫ్ పెయింట్ (తెల్లటి రంగు) వేయడం లేదా మొక్కలతో టెర్రస్ గార్డెన్ ఏర్పాటు చేయడం వల్ల ఇంటి ఉష్ణోగ్రత తగ్గుతుంది. నేలను శుభ్రపరచడం... సాయంత్రం వేళ నేలను చల్లటి నీటితో లేదా రాళ్ల ఉప్పు కలిపిన నీటితో తుడవడం వల్ల గదిలోని ఉష్ణోగ్రత తగ్గిపోయి, ఇల్లు చల్లగా మారుతుంది. ఇదే సమయంలో పగటి పూట లైట్లు, అవెన్లు వంటి... ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్ని తక్కువగా వాడాలి. ఎందుకంటే అవి వేడిని పుట్టిస్తాయి. అంతేకాదు, వంటగదిలో వేడి బయటకు వెళ్లేలా ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పక వాడాలి. అప్పుడే ఇల్లు సహజంగా చల్లగా అవుతుంది.



## నిమిషాల్లో డెలివరీతో... చిక్కులెన్నో!


ఉదయం లేచి హడావుడిగా వంట చేస్తుంటాం..ఉప్పు డబ్బా తీసి చూస్తే, అయిపోయి ఉంటుంది. టక్కున ఈకామర్స్ సైట్లలో ఆర్డర్ పెట్టేస్తుంటాం. పిల్లాడి పాలపొడి అయిపోయినా, పూజకి పూలు లేకపోయినా, మందులు కావాలన్నా... అన్నింటికీ ఆన్‌లైన్ ఆర్డర్లే పరిష్కారం. పదినిమిషాల్లో వస్తువులు వచ్చేస్తాయి కాబట్టి, ఎంత మంచి సౌలభ్యమో అనుకుంటామే గానీ... ఇది మనకు ఎన్ని నైపుణ్యాల్ని దూరం చేస్తుందో మీకు తెలుసా? ఇప్పటివరకు స్వయంగా చేసుకునే పనులు... వంట చేయడం, సరకులు కొనుగోలు చేయడం, ప్రణాళిక ప్రకారం మందులు, పిల్లలకు కావాల్సిన వస్తువులు సమకూర్చుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతేనా, ఈ ఆన్‌లైన్ డెలివరీల వల్ల సహనం, ఓపిక తగ్గిపోతుంది. కోరుకున్నది, కావాల్సింది తక్షణమే కళ్లముందు వాలాలన్న భావనలు పెరిగిపోతున్నాయి. కెరియర్, బంధాల మీదా ఈ రకమైన నడవడిక ప్రభావం చూపిస్తుంది. శారీరక శ్రమ



తగ్గుతుంది. మంచివి ఎంపిక చేసుకునే సాకుతో స్క్రీన్ టైమ్ పెరుగుతోంది. ఇకపోతే ఆర్థిక కట్టుబాట్లని ఓ రకంగా నీరుగారుస్తున్నామనే చెప్పాలి. ఉప్పు కోసం మొదలైన షాపింగ్ ఉచిత డెలివరీ పేరుతో హద్దులు దాటుతుంది. అవసర, అనవసరాల ఆలోచన లేకుండా... ఏది పడితే అది కొనుక్కుంటూ ఇంటి బడ్జెట్‌కు చెల్లుచీటి పడుతుంది. అందుకే అవసరం మేరకే ఈ సౌలభ్యాల్ని వినియోగించుకుంటూ... మిగతా సమయాల్లో ఓ ప్రణాళికతో నడుచుకోవడమే మేలు అంటున్నారు నిపుణులు. మీరేం అంటారు?

## చూడచక్కటి స్వీటిది


ఉత్తర ప్రదేశ్‌లో 'పర్వల్ మిఠాయి' ప్రసిద్ధం. ఇది చూపులకు ఎంత ఆకర్షణీయంగా ఉంటుందో రుచిలోనూ అంతే భేష్ అనిపిస్తుంది. దాన్ని మనం కూడా రుచి చూద్దామా..పర్వల్ మిఠాయి కోసం – పంచదార పొడి – పావు కప్పు, పంచదార – ఒకటిన్నర కప్పు, మావా – 200 గ్రాములు, యాలకుల పొడి – పావు చెంచా, బాదం, పిస్తా పలుకులు – 2 చెంచాలు, జీడిపప్పులు – చారెడు, పర్వల్ – అర కిలో తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. పర్వల్ కాయలను కడిగి, చెక్కు తీయాలి. మధ్యలో నిలువుగా చీల్చినట్లు కోసి.. గింజల భాగాన్ని తీసేయాలి. వాటిని నాలుగైదు నిమిషాలు ఉడికించాలి. సెగ తీసేసి కొంతసేపు అలాగే ఉంచితే ఇంకాస్త మెత్తబడతాయి. తర్వాత నీళ్లు వార్చేయాలి. పంచదారలో కప్పు నీళ్లు పోసి వేడిచేయాలి. అందులో పర్వల్ వేసి, తునగకుండా కలియతిప్పుతూ రంగు మారే



వరకూ ఉడికించాలి. పాకం చిక్కగా అయ్యాక సెగ తీసేసి ఒక గంట పక్కనుంచాలి. జీడిపప్పును పొడి చేయాలి. మావాను చిదిపి కడాయిలో సన్న సెగ మీద కలియబెడుతుండాలి. మావా కరిగి, కాస్త రంగు మారాక దించేయాలి. అందులో యాలకుల పొడి, బాదం, పిస్తా పలుకులు, జీడిపప్పుపొడి, పంచదార పొడి వేసి బాగా కలపాలి. ఈ ఫిల్లింగ్‌ను పాకంలో నానిన ఒక్కో పర్వల్‌లో కూరాలి. అంతే.. రుచికరమైన 'పర్వల్ మిఠాయి' తయారైపోతుంది.

## బరువు తగ్గడానికి 30-30-30 రూల్!

అధిక బరువును తగ్గించుకొని ఫిట్‌గా మారడానికి ఒక్కొక్కరూ ఒక్కో ప్రయత్నం చేస్తుంటారు. డైటింగ్, చక్కటి పోషకాహారం తీసుకోవడం, వ్యాయామాలు చేయడం.. వంటివి చాలా మంది చేసేవే! అయితే ఇవి కూడా ఎలా పడితే అలా కాకుండా బ్యాలన్స్‌డ్‌గా చేసినప్పుడే ఆశించిన ఫలితం దక్కుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే 30-30-30 రూల్ చక్కగా పని చేస్తుందంటున్నారు. మరి, ఇంతకీ ఏంటీ నియమం? బరువు తగ్గించడంలో ఇది ఎలా సహాయపడుతుంది? తెలుసుకుందాం రండి... బరువు తగ్గడమనేది ఇలా అనుకుంటే అలా పూర్తయ్యే పని కాదు.. ఇందుకు కొన్ని నెలలు లేదా ఏళ్లు పట్టచ్చు. అయితే అప్పటిదాకా ఆగే ఓపిక లేని వాళ్లు క్రాష్ డైట్లు పాటిస్తూ, కఠినమైన వ్యాయామాలు చేస్తూ శరీరాన్ని ఇబ్బంది పెడుతుంటారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు తప్ప మరే ప్రయోజనం ఉండదు. ఇక మరికొంతమంది ఆహార నియమాలు లేదంటే వ్యాయామాలు.. ఈ రెండింట్లో ఏదో ఒకటి పాటిస్తూ బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటారు. నిజానికి ఇలాంటి అసమతుల్యత వల్ల బరువు తగ్గకపోగా, ఆరోగ్యం పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే బరువు తగ్గాలంటే ఆహార నియమాలు, వ్యాయామం, ఎలా తింటున్నాం?.. ఈ మూడూ ముఖ్యమే అంటున్నారు నిపుణులు. అది కూడా ఇవన్నీ బ్యాలన్స్‌డ్‌గా పాటించినప్పుడే.. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని, 30-30-30 రూల్ ఉద్దేశం కూడా ఇదే అంటున్నారు. బరువు తగ్గాలంటే మనం తీసుకునే ఆహారంలోని క్యాలరీల శాతం కూడా ముఖ్యమే అంటున్నారు నిపుణులు. శరీరం మండించే స్థాయి కంటే ఎక్కువ క్యాలరీలు తీసుకోవడం వల్ల అవి కొవ్వుగా రూపాంతరం చెందుతాయి. ఇలా శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోయి క్రమంగా బరువు పెరిగే అవకాశాలుంటాయి. కాబట్టి బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకున్న వారు తమకు రోజువారీ కావాల్సిన క్యాలరీల కంటే 30 శాతం తగ్గించి తీసుకోవాలంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారంలో క్యాలరీలు తగ్గిస్తే సరిపోదు.. ఒంట్లో అదనపు కొవ్వు నిల్వలు కరగాలంటే వ్యాయామం చేయడం కూడా ముఖ్యమే! అయితే కొంతమంది సమయం లేదనో, ఆహార నియమాలు పాటిస్తే సరిపోతుందనో ఎక్సర్‌సైజ్‌ను పక్కన పెట్టేస్తుంటారు. దీనివల్ల ఆశించిన ఫలితం దక్కదు. అందుకే 30-30-30 రూల్‌లో భాగంగా రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామానికి సమయం కేటాయించడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. దీనివల్ల జీవక్రియల రేటు పెరిగి.. శరీరంలో కొవ్వులు సులభంగా కరిగిపోతాయంటున్నారు. కాబట్టి బరువు, శరీరాకృతిని బట్టి.. నడక, జాగింగ్, ఈత.. వంటి సులభమైన వ్యాయామాలతో మొదలుపెట్టి స్ట్రెంత్ ట్రైనింగ్, పుషప్స్, కార్డియో.. ఇలా కాస్త కఠినమైన వ్యాయామాల్ని సాధన చేయాలి. ఇక కార్డియో, ఏరోబిక్స్ కలిపి సాధన చేస్తే బరువు తగ్గడం సులభమవుతుంది.. కండర సామర్థ్యం పెరుగుతుంది అంటున్నారు నిపుణులు. అలాగని అందరికీ అన్ని రకాల వ్యాయామాలు సరిపడచ్చు.. సరిపడకపోవచ్చు. కాబట్టి సంబంధిత నిపుణుల సలహా మేరకు మీ శరీరతత్వానికి సరిపడే వ్యాయామాల్ని ఎంచుకోవడం వల్ల మరిన్ని సానుకూల ఫలితాల్ని పొందచ్చు. తినేటప్పుడు టీవీ చూడడం, ఫోన్ చెక్ చేయడం, సోషల్ మీడియా లో చాటింగ్.. చాలామందికి అలవాటు! నిజానికి దీనివల్ల ఏకాగ్రత అంతా ఆయా గ్యాడ్జెట్స్ పైనే ఉంటుంది. ఫలితంగా ఎంత తింటున్నాం? కడుపు నిండిందా? అన్నది కూడా తెలియదు. ఇంకా ఆకలేస్తోందంటూ మోతాదుకు మించి ఆహారం లాగించేస్తుంటాం. బరువు పెరగడానికి/తగ్గకపోవడానికి ఇదీ ఓ కారణమే అంటున్నారు నిపుణులు. అందుకే తినేటప్పుడు ఏకాగ్రత అంతా మనం తీసుకునే ఆహారం పైనే పెట్టమంటున్నారు. ఈ క్రమంలో 30 నిమిషాల పాటు గ్యాడ్జెట్స్ అన్నీ పక్కన పెట్టి.. భోజనానికి సమయం కేటాయించమంటున్నారు. ఈ సమయంలో తీసుకునే ఆహారం రుచిని ఆస్వాదిస్తూ.. నెమ్మదిగా నములుతూ తినడం వల్ల.. ఆయా పదార్థాల్లోని పోషకాలు ఒంటికి పడతాయట! ఈ నియమం వల్ల మోతాదుకు మించి తినకుండా.. ఓ ముద్ద తక్కువగా తీసుకొని బరువును అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. బరువు తగ్గడానికి పాటించే ఆహార నియమాల్లో భాగంగా ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. కడుపు నిండినట్లుగా ఉండి ఎక్కువ సమయం ఆకలేయదు. తద్వారా ఏది పడితే అది తినకుండా జాగ్రత్తపడచ్చు.. బరువూ అదుపులో ఉంచుకోవచ్చు. ఈ క్రమంలో పాలు, పాల పదార్థాలు, కోడిగుడ్లు, బీన్స్, పప్పులు, క్వినోవా.. వంటివి ఆహారంలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. చక్కెరలు, ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను ఎంత దూరం పెడితే అంత మంచిది. ఒత్తిడికి గురైనప్పుడు కార్టిసాల్, గ్రెలిన్ వంటి హార్మోన్ల స్థాయులు పెరుగుతాయి. ఇవి ఆకలి కోరికల్ని పెంచుతాయి. కాబట్టి ఒత్తిడి దరి చేరకుండా జాగ్రత్తపడడం మంచిది అని సూచిస్తున్నారు నిపుణులు.



## భారత్ సమయం ఆసన్నమైంది: నీతా అంబానీ




భారత్ సమయం అసన్నమైందని రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ అన్నారు. న్యూయార్క్‌లో టైమ్ మ్యాగజైన్ నిర్వహించిన టైమ్ 100 సమిట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. టైమ్ మ్యాగజైన్ సీఈఓ జెస్సికా సిబ్లీతో జరిగిన ఇంటర్వ్యూలో నాయకత్వం అంశంపై నీతా మాట్లాడుతూ.. ప్రపంచానికి హార్డ్‌పవర్ అక్కర్లేదని, అది సాఫ్ట్ పవర్‌ను కోరుకుంటోందన్నారు. ఆ సాఫ్ట్ పవర్‌కు భారత్ ప్రతినిధిగా ఉందని పేర్కొన్నారు. పూర్తి ఇంటర్వ్యూ త్వరలో ప్రసారం కానుంది. ఈ లీడర్ షిప్ సమ్మిట్‌కు భారత సంప్రదాయ దుస్తుల్లో నీతా అంబానీ హాజరయ్యారు. భారత కళా వైభవాన్ని చాటి చెప్పేలా 'జమ్దానీ' చీరను ధరించారు.




# బికాజీ ఫుడ్స్ అధినేత కన్నుమూత




బికాజీ ఫుడ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, ప్రమోటర్ శివ్ రతన్ అగర్వాల్ (75) గురువారం కన్నుమూశారు. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. సాధారణ స్నాక్స్, స్వీట్స్ వ్యాపారాన్ని 'బికాజీ' పేరిట ఒక అంతర్జాతీయ బ్రాండ్‌గా అగర్వాల్ నెలకొల్పారని కంపెనీ పేర్కొంది. తనదైన వ్యూహాలతో కంపెనీకి బలమైన పునాదులు వేశారని, ఆయన అకాల మరణం కంపెనీకి తీరని లోటని తెలిపింది. స్కూల్ డ్రాపౌట్ To ₹13వేల కోట్ల సామ్రాజ్యం: రాజస్థాన్‌లోని బికనేర్‌లో జన్మించిన శివ్ రతన్ అగర్వాల్.. 1986లో తొలుత శివ్‌దీప్ ప్రొడక్ట్స్‌ను నెలకొల్పారు. 1993లో అదే బికాజీ ఫుడ్స్ ఇంటర్నేషనల్‌గా అవతరించింది. చదివింది ఎనిమిదో తరగతే అయినా బికనేర్ రుచులను తనదైన తయారీ, మార్కెటింగ్ వ్యూహాలతో అగర్వాల్ ముందుకు నడిపించారు. తద్వారా దేశంలోనే అతి పెద్ద ప్యాకేజ్డ్ స్నాక్స్ కంపెనీగా బికాజీని నిలిపారు. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.13,430 కోట్లుగా ఉంది. భారత్‌తో పాటు ఇతర దేశాల్లోనూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. భుజియా, నామ్‌కిన్, స్వీట్లు, ప్యాకేజ్డ్ స్నాక్స్‌ను విక్రయిస్తోంది. 2022లో ఐపీఓకు వచ్చింది. 2024 ప్రపంచ ఫోర్బ్స్ బిలియనీర్ లిస్టులో అగర్వాల్ స్థానం సంపాదించారు.

# కార్ల ఉత్పత్తిలో మారుతీ సుజుకీ ఆల్‌టైమ్ రికార్డు




ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ అరుదైన మైలురాయిని సాధించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మునుపెన్నడూ లేనివిధంగా 23.4 లక్షల కార్లను ఉత్పత్తి చేసింది. ఒక్క ఏడాదిలో ఇన్ని కార్లు తయారుచేసిన ఏకైక కంపెనీగా మారుతీ సుజుకీ నిలిచిందని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ స్థాయిలో కార్లను ఉత్పత్తి చేయగల సామర్థ్యం మారుతీ సుజుకీ మోటార్ కార్పొరేషన్‌కు మాత్రమే ఉందని కంపెనీ వెల్లడించింది. కొన్ని కంపెనీలు మాత్రమే ఈ స్థాయిలో కార్లను ఉత్పత్తి చేయగలవని మారుతీ సుజుకీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హిసాషి టకేయుచి పేర్కొన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా ఏర్పాటుచేసుకున్న ఎకోసిస్టమ్, ఉద్యోగులు, డీలర్లు, వెండర్ల మద్దతుతో ఇది సాధ్యమైందని చెప్పారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలు, జీఎస్టీ 2.0 కూడా కలిసొచ్చాయని తెలిపారు. ప్రస్తుత ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షల యూనిట్లకు పెంచడంతో పాటు భారత్‌ను ఎగుమతుల కేంద్రంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు. మారుతీ సుజుకీ దేశీయంగా 17 రకాల మోడళ్లను 650 వేరియంట్లలో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయిస్తోంది. కంపెనీకి ప్రస్తుతం హరియాణాలోని గురుగ్రామ్, మనేసర్, ఖర్కోడా, గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లో నాలుగు ప్లాంట్లు ఉన్నాయి. వీటి వార్షిక సామర్థ్యం 24 లక్షల యూనిట్లు. మరో 10 లక్షల ఉత్పత్తి సామర్థ్యంతో గుజరాత్‌లోని ఖోరజ్‌లో మరో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రణాళికలు రచిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో డిజైర్, ఫ్రాంక్స్, స్విఫ్ట్, ఎర్టిగా, బాలెనో మోడళ్లను అత్యధికంగా ఉత్పత్తి చేసినట్లు కంపెనీ తెలిపింది. ఒక్కో మోడల్‌ను 2 లక్షల కంటే అధిక యూనిట్లను ఉత్పత్తి చేసినట్లు పేర్కొంది.

# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ భారీ నష్టాలు చవిచూశాయి. ఇరాన్- అమెరికా మధ్య చర్చలపై నీలినీడలు కమ్ముకోవడం, హర్మూజ్ వద్ద దిగ్బంధనం కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. చమురు ధర బ్యారెల్ మళ్లీ




100 డాలర్ల ఎగువకు చేరడం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. దీంతో సెన్సెక్స్ 850 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,200 దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 77,983.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,516.49) నష్టాల్లో ప్రారంభమై.. రోజంతా అదే బాటలో పయనించింది. ఇంట్రాడేలో 77,574.18 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 852.49 పాయింట్ల నష్టంతో 77,664.00 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 205.05 పాయింట్ల నష్టంతో 24,173.05 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మళ్లీ 94 మార్కు దాటి 94.10కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బీఈఎల్ మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 103 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4688 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే యోచన లేదు: కేంద్రం



అసెంబ్లీ ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ జరుగుతున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. పెట్రోల్, డీజిల్ లీటరుకు రూ.25-28 మేర పెరగొచ్చంటూ వచ్చిన కొన్ని మీడియా కథనాలను కొట్టి పారేసింది. అలాంటి ప్రతిపాదనేదీ ప్రస్తుతం పరిశీలనలో లేదని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ 'ఎక్స్' వేదికగా పేర్కొంది. ''పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనేదీ పరిశీలనలో లేదు'' అని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ కోటక్ ఇన్‌స్ట్యూషనల్ ఈక్విటీస్ పేర్కొంది. ఏప్రిల్ 29న పోలింగ్ అనంతరం ఈ పెంపు ఉండొచ్చని అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ముడి చమురు భారీగా పెరిగిన నేపథ్యంలో పెంపు ఉంటుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో కేంద్రం దీనిపై వివరణ ఇచ్చింది. గత నాలుగేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించలేదని గుర్తు చేసింది. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా ఆ భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వం, చమురు సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపింది. పశ్చిమాసియాలో యుద్ధానికి ముందు 70 డాలర్లుగా ఉన్న బ్యారెల్ చమురు ధర ప్రస్తుతం 100 డాలర్ల పైనే ట్రేడవుతోంది.


# వాట్సప్‌లో మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జి సదుపాయం




ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. భారత్‌లోని వాట్సప్ యూజర్లు యాప్‌లోనే మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జి చేసుకునే వెసులుబాటును తెచ్చింది. ఇందుకోసం పేయూతో జట్టుకట్టింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు దశలవారీగా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వాట్సప్ వెల్లడించింది. జియో, ఎయిర్‌టెల్, వీఐ.. ఇలా ఏ నెట్‌వర్క్ వినియోగదారులైనా సంబంధిత ప్లాన్ ఎంపిక చేసుకుని చెల్లింపులు చేయొచ్చు. భారత్‌లోని వినియోగదారులు తమ రోజువారీ టాస్కులను సులువుగా చేసుకునేందుకు వీలుగా మొబైల్ రీఛార్జి సదుపాయాన్ని తీసుకొచ్చినట్లు మెటా ఇండియా డైరెక్టర్ రవి గార్గ్ పేర్కొన్నారు. మొబైల్ రీఛార్జి కోసం వేర్వేరు యాప్‌లపై ఆధారపడకుండా వాట్సప్‌లోనే రీఛార్జిని ఎంపిక చేసుకుని పేమెంట్ కూడా చేసే వెసులుబాటును తెచ్చినట్లు వెల్లడించారు. దీంతో పాటు రూపీ సింబల్‌ను కూడా హోమ్‌స్క్రీన్‌లో కనిపించేట్లు వాట్సప్ అందుబాటులోకి తెచ్చింది. వాట్సప్‌లో మొబైల్ రీఛార్జి చేయాలంటే తొలుత రూపీసింబల్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జి ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి. అందులో మీది గానీ, మీ కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ గానీ ఎంటర్ చేయాలి. ఆపరేటర్‌ను ధ్రువీకరించుకున్నాక మీకు నచ్చిన మొబైల్ రీఛార్జి ప్లాన్‌ను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. యూపీఐ, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు సాయంతో చెల్లింపులు చేయొచ్చు. వాట్సప్‌లో ఇప్పటికే యూపీఐ చెల్లింపులు, మెట్రో టికెట్ బుకింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.





## కోడ్ ఉల్లంఘించిన బర్గర్.. జరిమానా విధించిన రిఫరీ



స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై రాజస్థాన్ రాయల్స్ అద్భుత విజయం సాధించింది. రాయల్స్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్‌ను ఛేదించే క్రమంలో లఖ్‌నవూ 119 పరుగులకే ఆలౌటైంది. రాజస్థాన్ బౌలర్లు సూపర్ బౌలింగ్‌తో తమ జట్టును గెలిపించారు. నాలుగు ఓవర్లలో 27 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసిన నాండ్రీ బర్గర్‌పై మ్యాచ్ రిఫరీ నిర్ణయంతో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ జరిమానా విధించింది. మ్యాచ్‌లో ప్రత్యర్థి ఆటగాళ్లను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తేలడంతో ఈ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బర్గర్‌కు 10 శాతం మ్యాచ్ ఫీజులో జరిమానా విధిస్తూ ఐపీఎల్ ప్రకటనను జారీ చేసింది. ''రాజస్థాన్ బౌలర్ నాండ్రీ బర్గర్‌కు మ్యాచు ఫీజులో 10 శాతం జరిమానాగా విధించాం. ఒక డీమెరిట్ పాయింట్‌ను అతడి ఖాతాలో చేర్చాం. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలింది. ఆర్టికల్ 2.5 ప్రకారం.. మరో ఆటగాడిని కించపరిచేలా ప్రవర్తించడం, అనుచిత ప్రవర్తన, భాష, హావభావాలను ఉపయోగించినట్లు తేలితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బర్గర్ లెవల్ 1 ఉల్లంఘనకు పాల్పడినట్లు మ్యాచ్ రిఫరీ తీసుకున్న తుది నిర్ణయంతో ఈ జరిమానా విధించడం జరిగింది'' అని ఐపీఎల్ ప్రకటనలో పేర్కొంది.

# ఆ కుర్రాడిపై విమర్శలు

## అత్యంత దారుణం: ఇయాన్ బిషప్




గాయం నుంచి కోలుకుని వచ్చిన లఖ్‌నవూ యువ బౌలర్ మయాంక్ యాదవ్ పునరాగమనంలో భారీగా పరుగులు సమర్పించాడు. స్వల్ప స్కోర్లు నమోదైన రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో మయాంక్ 4 ఓవర్లలో వికెట్ తీసుకోకుండా 56 పరుగులు ఇచ్చాడు. మరీ ముఖ్యంగా చివరి ఓవర్‌లో 20 పరుగులు ఇవ్వడం గమనార్హం. మిగతా బౌలర్లంతా తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయగా.. మయాంక్ మాత్రం 14 ఎకానమీతో పరుగులు సమర్పించడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. లఖ్‌నవూ ఓడిపోవడానికి మయాంక్ బౌలింగ్ వైఫల్యమే ముఖ్య కారణమని నెట్టింట అభిమానులు తీవ్రంగా ట్రోల్ చేశారు. మయాంక్‌కు క్రికెట్ దిగ్గజం ఇయాన్ బిషప్ మద్దతుగా నిలిచాడు. అయితే, ఇయాన్ పెట్టిన పోస్టుకు మరో యూజర్ కాస్త ఘాటుగానే సమాధానం ఇచ్చాడు. ''మయాంక్ యాదవ్ గురించి వస్తోన్న నెగెటివ్ కామెంట్లు భయంకరంగా ఉన్నాయి. కేవలం 21 ఏళ్ల వయసులోనే (రెండేళ్ల కిందట) కెరీర్‌ను కోల్పోయే ప్రమాదం ఎదుర్కొన్నాడు. ఆ దెబ్బ నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ ఆడేందుకు వచ్చాడు. అతడికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉంది. మళ్లీ 150 కి.మీ వేగంతో బంతులు విసరడం నిజంగా అద్భుతం. ఈ 23 ఏళ్ల కుర్రాడు మరింత ఫిట్‌గా ఉండాలని ప్రార్థిద్దాం. బంతిపై నియంత్రణ తప్పకుండా వస్తుంది'' అని బిషప్ పోస్టు చేశారు. దీనికి ఓ యూజర్ రిప్లయ్ ఇచ్చారు. 'మయాంక్ యాదవ్ గాయాలపై వ్యక్తం చేస్తోన్న ఆందోళనలను అతిగా ప్రచారం చేయడం ఇకనైనా ఆపండి. ఇటీవల ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన ఆటగాళ్ల మాదిరిగా కామెంటేటర్ కెరీర్‌ను కొనసాగిస్తాడేమో. అతడి మంచి కోసం చేసే విమర్శలకు అనవసరంగా భావోద్వేగానికి గురికానక్కర్లేదు'' అని సదరు యూజర్ స్పందించారు. వీరిద్దరి కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి.

దాదాపు 353 రోజుల తర్వాత మయాంక్ యాదవ్ ఐపీఎల్‌లో తన తొలి మ్యాచ్‌ను ఆడటం గమనార్హం. గత సీజన్‌లోనూ కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే మయాంక్ కనిపించాడు. రెండు వికెట్లు పడగొట్టి 100 పరుగులు సమర్పించాడు. ఒక మ్యాచ్‌లో వికెట్ లేకుండా ఏకంగా 60 పరుగులు ఇచ్చాడు. అంతకుముందు 2024 సీజన్‌లోనూ 4 మ్యాచులు ఆడి ఏడు వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు.

# జాన్సన్ ఎంట్రీ ఖాయం.. ముకేశ్ చౌదరి ఆడటం కష్టం!




చెన్నై సూపర్ కింగ్స్ జట్టును బౌలర్ల కొరత తీవ్రంగా వెంటాడుతోంది. ఒక బౌలర్ స్థానంలో మరొకరు వచ్చారనుకొనేలోపే.. మరో పేసర్ జట్టుకు అందుబాటులో లేకుండా పోతుండటం గమనార్హం. వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్‌తో సీఎస్‌కే తలపడనుంది. ఈక్రమంలో ఇప్పుడంతా సీఎస్‌కే బౌలింగ్ యూనిట్ పైనే అందరి దృష్టి ఉంది. ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్ లైనప్ చాలా బలంగా ఉంది. భారీ హిట్టింగ్ చేసే బ్యాటర్లు ఉన్న ముంబయిని సీఎస్‌కే బౌలర్లు ఎలా అడ్డుకుంటారనేదే ఇక్కడి ఆసక్తికరమైన విషయం. మరోవైపు సీఎస్‌కే కీలక బ్యాటర్ ఆయుష్ మాత్రే కూడా జట్టును వీడిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ చెన్నై బౌలింగ్ యూనిట్‌ను ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ నడిపిస్తూ వచ్చారు. ఖలీల్ గాయం కారణంగా టోర్నీకే దూరమైపోయాడు. అతడి స్థానంలో ఆసీస్ యువ పేసర్ స్పెన్సర్ జాన్సన్ జట్టులోకి వచ్చాడు. అతడిని రూ. 1.50 కోట్లకు చెన్నై తీసుకుంది. ముంబయితో మ్యాచ్‌లో ఆడతాడని ఇప్పటికే సీఎస్‌కే బౌలింగ్ కోచ్ సిమ్మన్స్ వెల్లడించాడు. యువ బౌలర్ ముకేశ్ చౌదరి తల్లి ప్రేమ్ దేవి అనారోగ్యంతో బాధపడుతూ గత మంగళవారం ముంబయిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియల నిమిత్తం ముకేశ్ తన స్వగ్రామం రాజస్థాన్ లోని భిల్వారాకు వెళ్లాడు. సన్‌రైజర్స్‌తో గత శనివారం మ్యాచ్ అనంతరం నేరుగా అతడు భిల్వారా చేరుకున్నాడు. ముంబయితో మ్యాచ్ కోసం అతడు జట్టుతో వెళ్లలేదు. వాంఖడే వేదికగా మరికా సేపట్లో ముంబయి ఇండియన్స్‌తో బౌలింగ్ కాస్త బలహీనంగా ఉంది. ఇప్పుడు అతని రాకతో అటు ఫాస్ట్ బౌలింగ్ ఎటాక్ బలంగా మారనుంది. ఆకాశ్‌ను సీఎస్‌కే రూ. 30 లక్షలకు తీసుకుంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకు 17 మ్యాచ్‌లు ఆడి 23 వికెట్లు తీశాడు. ఇందులో ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. బెస్ట్ బౌలింగ్ గణాంకాలు 5/5. ముంబయి ఇండియన్స్‌కు ఆడుతూ చెపాక్ వేదికగా లఖ్‌నవూపై నిప్పులు చెరిగే బౌలింగ్ వేశాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్ చరిత్రలో బెస్ట్ బౌలింగ్ అతడిదే కావడం గమనార్హం.

# సీఎస్‌కేలోకి డెత్ ఓవర్ స్పెషలిస్ట్.. ఆయుష్ మాత్రేకు రీప్లేస్!



చెన్నై సూపర్ కింగ్స్ తలపడనుంది. ఈ క్రమంలో సీఎస్‌కే కీలక నిర్ణయం తీసుకుంది. గాయంతో లీగ్ నుంచి వైదొలిగిన ఆయుష్ మాత్రే స్థానంలో ఆకాశ్ మధ్వాల్‌కు అవకాశం కల్పించింది. ఆయుష్ బ్యాటర్ కాగా.. ఇప్పుడు తీసుకున్న ఆటగాడు పేసర్ కావడం గమనార్హం. తమ బౌలింగ్ యూనిట్‌ను మరింత బలోపేతం చేసుకొనేలా సీఎస్‌కే ఈ నిర్ణయం తీసుకుంది. ఎవరీ ఆకాశ్ మధ్వాల్? పేసర్ అయిన 32 ఏళ్ల ఆకాశ్ మధ్వాల్‌కు ఐపీఎల్‌లో ఆడిన అనుభవం ఉంది. ఉత్తరాఖండ్‌కు చెందిన ఆకాశ్ 2023, 2024 సీజన్లలో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడాడు. డెత్ ఓవర్లలో నాణ్యమైన బౌలింగ్ చేయడం మధ్వాల్ స్పెషాలిటీ. ఇప్పటికే సీఎస్‌కే పేస్

# కుక్‌కు ఏమీ తెలియదు.. నువ్వు భారత్‌లోనే ఉండు బెతెల్: కెవిన్ పీటర్సన్

ఆ ఇద్దరు ఇంగ్లాండ్‌కు కెప్టెన్లుగా చేసిన వారే. ఒకరేమో మంచి టెస్టు ప్లేయర్‌గా పేరు తెచ్చుకుంటే.. మరొకరేమో ఆల్‌ఫార్మాట్ కెప్టెన్. ఇప్పుడు తమ దేశానికి చెందిన ఓ యువ క్రికెటర్ కోసం చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. అసలేం జరిగిందంటే? ఇంగ్లాండ్‌కు చెందిన జాకబ్ బెతెల్‌ను ఆర్సీబీ తీసుకుంది. ఇంతవరకు ఒక్క మ్యాచ్‌లోనే ఆడించే అవకాశం ఇవ్వలేదు.



ఇంగ్లిష్ జట్టుకే చెందిన ఫిల్ సాల్ట్‌ను బరిలోకి దింపింది. ఇటు బెతెల్‌కు అవకాశం రాకపోవడంతో.. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌ను వదిలిపెట్టి వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలని సూచించాడు. దీనిపై మరో మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. ''అలిస్టర్ కుక్‌కు ఐపీఎల్ గురించి ఏమీ తెలియదు. . ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లతో గడిపే అవకాశం ఐపీఎల్‌తోనే వస్తుంది. జాకబ్ బెతెల్ విషయంలో కుక్ అభిప్రాయానికి విలువలేదు. జాకబ్.. నువ్వు భారత్‌లోనే ఉండు. ఒక్క మ్యాచ్‌లో ఆడే అవకాశం రాకపోయినా సరే.. ఇంగ్లాండ్‌కు వెళ్లొద్దు. నేర్చుకోవడానికి చాలా విషయాలు ఉంటాయి. నాణ్యమైన ప్లేయర్‌గా మారేందుకు ఇదొక మంచి అవకాశం'' అని పోస్టు చేశాడు. దీనిపైనా ఓ అభిమాని ప్రశ్నలు సంధించాడు. దానికి కూడా కెవిన్ పీటర్సన్ చక్కటి వివరణ ఇచ్చాడు. ''సారీ కేపీ.. నేను అలిస్టర్ కుక్ వాదనతో అంగీకరిస్తున్నా. రిజర్వ్ బెంచ్‌కే పరిమితమైతే ఇంకే నేర్చుకుంటారు? అతడు ఆడాల్సిందే. నెట్స్‌లో పరుగులు చేయలేం కదా..'' అన్న అభిమాని పోస్టుకు కెవిన్ స్పందిస్తూ.. ''ప్రపంచంలోనే అత్యుత్తమ ప్లేయర్లతో కలిసి ప్రాక్టీస్ చేయొచ్చు. అత్యుత్తమ ఆటగాళ్ల ప్రదర్శనను దగ్గర్నుంచి చూడొచ్చు. అత్యుత్తమ కోచ్‌లతో సంభాషించే అవకాశం. అంతర్జాతీయంగా బెస్ట్ ప్లేయర్లతో స్నేహం చేసే ఛాన్స్. భవిష్యత్తులో భారత పర్యటనకు వచ్చినప్పుడు ఇక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడొచ్చు. ఏప్రిల్‌లో కౌంటీ క్రికెట్ ఆడటం వల్ల ఏదైనా ఉపయోగం ఉంటుందని అనుకోవడం లేదు'' అని కెవిన్ పీటర్సన్ విశ్లేషించాడు.

# వుదయం సినిమా

MOVIE TIME!

# జెట్లీ ట్రైలర్ లాంచ్



**వుదయం సినిమా :** మైత్రి మూవీ మేకర్స్ ప్రజెంట్స్ సత్య, రితేష్ రాణా, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ 'జెట్లీ' అన్‌లిమిటెడ్ ఫన్, స్టైలిష్ యాక్షన్ ట్రైలర్ లాంచ్. కామెడియన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య, ఇప్పుడు హీరోగా దర్శకుడు రితేష్ రానాతో మళ్లీ జతకట్టి చేస్తున్న చిత్రం 'జెట్ లీ'. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా మరోసారి క్విర్కీ, డిఫరెంట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించబోతుందని ప్రామిస్ చేస్తోంది. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. మే 1న సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

## నిజ జీవితంలో బహుముఖ ప్రజ్ఞాశాలి

అఫ్సర్ ఆజాద్



ఒకవైపు వెండితెరపై తన నటనా నైపుణ్యంతో ప్రేక్షకులను అలరిస్తూనే, మరోవైపు నిజ జీవితంలో పేదలకు అండగా నిలుస్తున్నారు ప్రముఖ నటుడు, సామాజికవేత్త అఫ్సర్ ఆజాద్. స్వయంకృషితో వ్యాపారవేత్తగా ఎదిగి, సినిమాల్లో సత్తా చాటుతూ, సేవా కార్యక్రమాలతో సమాజానికి తన వంతు తిరిగి ఇస్తున్న అఫ్సర్ ఆజాద్ ప్రస్థానం ఎందరికో ఆదర్శనీయం.

**నేపథ్యం, విద్యాభ్యాసం**

అఫ్సర్ ఆజాద్ 1983 జూన్ 5న వికారాబాద్‌లో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు ఎండి బాబుమియా, రజియాబేగం. బీఏ (B.A) వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి, చిన్న వయసులోనే బాధ్యతలు భుజాన వేసుకుని శ్రమను నమ్ముకున్నారు.

**చిన్న వయసులోనే వ్యాపార రంగంలోకి..**

1998లో 15వ ఏటనే మోతీనగర్‌లో ఓ సమోసా కంపెనీని ప్రారంభించి వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తన పట్టుదలతో ఎదిగారు. ప్రస్తుతం మూసాపేట్‌లో 'అరేబియన్ మండి' హోటల్ నడపడంతూ, వ్యవసాయంలోనూ ఆసక్తిగా పని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**సినీ ప్రస్థానం: క్యారెక్టర్ ఆర్టిస్ట్ నుంచి హీరోగా, విలన్‌గా..**

వ్యాపారాలు చేస్తూనే తనకున్న నటనా ఆసక్తితో సినీ రంగంలోకి అడుగుపెట్టారు. 'సింహాచలం' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఆయన, తన ప్రతిభతో వరుస అవకాశాలు దక్కించుకున్నారు.

* తెలుగులో ప్రముఖ చిత్రాలు: అధినేత, సీమశాస్త్రి, సీమటపాకాయ్, ఇంట్లో దయ్యం నాకేం భయం, కాస్కో, సరైనోడు, మహానుభావుడు, భలేభలే మగాడివోయ్, బాబు బంగారం, శివకాశి, అధినాయకుడు, శ్రీమన్నారాయణ, ఎవడైతే నాకేంటి, రాజాబాబు, నాయకుడు, సత్యమేవ జయతే తదితర సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించారు.

**ఆజాద్ ఫౌండేషన్ - ఆపదలో అండగా..**

తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి ఖర్చు చేయాలనే సదుద్దేశంతో 2019లో 'ఆజాద్ ఫౌండేషన్' ను స్థాపించారు.

* కరోనా మహమ్మారి విజృంభించిన కష్టకాలంలో సుమారు 1,400 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు (గ్రాసరీ), అత్యవసర మందులు అందజేసి ప్రాణదాతగా నిలిచారు.


* నిరాదరణకు గురైన వృద్ధుల కోసం ఒక వృద్ధాశ్రమాన్ని సైతం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 22 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి సొంత బిడ్డలా అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నారు.

**వుదయం సినిమా :**

## నేడు ఉత్తమ చిత్రాల నిర్మాత ఏడిద నాగేశ్వరావు జయంతి



**ఉత్తమాభిరుచి గల నిర్మాత – తెలుగు సినిమా కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపిన నిర్మాత, తెలుగు సినిమాకు పూర్ణోదయ వెలుగులు పంచిన ఏడిద నాగేశ్వరరావు గారి 92 వ జయంతి. శంకరాభరణం, సీతాకోకచిలక, సాగర సంగమం, స్వాతిముత్యం, స్వయంకృషి చిత్రాలంటే పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ గుర్తుకువస్తుంది. కళాత్మక దృశ్య కావ్యాలను ప్రపంచానికి అందించిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ ఏడిద నాగేశ్వరరావు .**




**వుదయం సినిమా :** బాల్యం నుంచీ నటన అంటే చెప్పలేనంత ఇష్టం.కాకినాడ పి.ఆర్.కాలేజ్ లో శ్రీ వి.బి.రాజేంద్రప్రసాద్ (ప్రసిద్ధ నిర్మాత, నేటిమేటి నటుడు జగపతిబాబు తండ్రి). శ్రీ హరనాథ్ రాజ్ (60 వ దశకంలో ప్రసిద్దనటుడు) - శ్రీ ఏడిద నాగేశ్వరరావు గారి సహాధ్యయులు. వారు ముగ్గురూ, ఆ రోజుల్లో, కాకినాడలో కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ ఉండేవారు. శ్రీ నాగేశ్వరరావు నటన మీద మక్కువతో - నాటకాల్లో నటుడిగా, అనంతరం సినీనటుడిగా,తన సినీ ప్రస్థానం ప్రారంభించారు. సినీచిత్ర నిర్మాణరంగంపై దృష్టి సారించి 1976 లో స్నేహితులతో కలిసి మొదటి ప్రయత్నంగా, 'సిరిసిరిమువ్వ ' చిత్రాన్ని నిర్మాణనిర్వాహకుడిగా నిర్మించారు. హిరోయిన్ జయప్రద మూగది, హీరో చంద్రమోహన్ డప్పు కొట్టుకునేవాడు. పెద్ద తారాగణమేమీ లేదు. అందరూ పెదవి విరిచారు. ఫైట్లు లేవు...భారీ సెట్టింగులు లేవు... ప్రముఖ తారాగణం అంతకన్నా లేరు... కొనడానికి బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్స్ ఎవరూ ముందుకు రాలేదు.కానీ నిర్మాత శ్రీ ఏడిద నాగేశ్వరరావుగారు వీళ్లనెవరినీ నమ్ముకోలేదు కేవలం... కథను నమ్ముకున్నారు, సంగీతాన్ని నమ్ముకున్నారు, విశ్వనాథ్ ప్రతిభను నమ్ముకున్నారు. ఫలితం... మొదటి సినిమాయే బంపర్ విజయం సాధించింది. మూగపిల్లగా జయప్రద అభినయం, చంద్రమోహన్ అభినయ కౌశలం.. చిత్రాన్ని విజయపథంలో నడిపించాయి. శ్రావ్యమైన సంగీతం, సిరిసిరిమువ్వ పాటలు జనరంజకాలయ్యాయి. అంతేకాదు 'మాస్కో ఫిలిం ఫెస్టివల్' లో ప్రదర్శనకు ఎంపికయింది. ఈ చిత్రం సాధించిన విజయంతో, ఏడిద తన సొంత సంస్థ "పూర్ణోదయా "స్థాపించి తెలుగు చిత్ర పరిశ్రమలో ఎనలేని కీర్తిని ఆర్జించారు.1976 నుంచి 1992 వరకు వారు చిత్ర నిర్మాణంలో ఉన్నారు.

### చిత్రాల జాబితా

1) సిరిసిరిమువ్వ(1976)
2) తాయారమ్మబంగారయ్య (1979)
3) శంకరాభరణం(1980)
4) సీతాకోకచిలుక(1981)
5) సాగరసంగమం(1983)
6) సితార(1984)
7) స్వాతిముత్యం(1986)
8) స్వయంకృషి(1987)
9) స్వరకల్పన(1989)
10) ఆపద్బాంధవుడు (1992)


పైన తెలిపిన పది సినిమాల్లో కళాతపస్వి శ్రీ విశ్వనాథ్ ఆరుచిత్రాలకు దర్శకత్వం వహించారు. విలక్షణ దర్శకుడు 'వంశీ' రెండు చిత్రాలకు, ప్రసిద్ధ తమిళ దర్శకుడు శ్రీ భారతీరాజా ఒక చిత్రానికి, శ్రీ కొమ్మినేని శేషగిరి రావు ఒక చిత్రానికి దర్శకత్వం వహించారు.

## ఎవరే పాట హిట్ అవ్వాలి




**వుదయం సినిమా :** అనిశ్రీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద వెంకట కళ్యాణ్ మండవిల్లి సమర్పణలో శిరీష మండవిల్లి నిర్మాణంలో 'ఎవరే' ప్రైవేట్ ఆల్బమ్‌ని ఆనంద్ తెరకెక్కించారు. ఈ ఆల్బమ్‌కి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ బాధ్యతల్ని ఆనంద్ నిర్వర్తించారు. ఎస్ ఎస్ వర్దన్ మ్యూజిక్ అందించిన ఈ ఆల్బమ్‌లో వెచలపు కృష్ణ, రిద్ది అనామిక చరణ్ నటించారు. ఈ పాటను మే ఒకటో తేదీన క్రేజీ ఎన్ క్యాచీ యూట్యూబ్ ఛానెల్‌లో రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు ఈ పాటకు సంబంధించిన రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్జున్ అంబటి, సింగర్ సాకేత్, రాంబాబు గోసాల ముఖ్య అతిథిగా విచ్చేశారు.

## వేదవ్యాస్ ప్రారంభం



**వుదయం సినిమా:** కొత్తగా చిత్ర నిర్మాణ రంగంలోకి ప్రవేశించే ప్రతి సంస్థ తమ బ్యానర్ రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తుంది. తమ బ్యానర్ కు సంబంధించిన లోగోను, టైటిల్ ను చాలా ఆర్టిస్ట్ గా రూపొందించుకునేందుకు ప్రయత్నిస్తారు సదరు నిర్మాణ సంస్థ అధినేతలు . అలాగే బ్యానర్ అనౌన్స్మెంట్ కు ముందు సెంటిమెంటల్ గా దైవ దర్శనం చేసుకుని లోగో ప్రతులను దేవుడి ముందు ఉంచి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు . కాగా ప్రస్తుత విషయానికి వస్తే ప్రముఖ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో కె . అచ్చిరెడ్డి సమర్పణలో నూతన నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి నిర్మిస్తున్న "వేదవ్యాస్ " చిత్రం బ్యానర్ ఆవిష్కరణ ఫిలిం నగర్ లోని సాయిబాబా దేవాలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. మాజీ శాసనసభ్యులు, కె . పి . ఆర్. ఐటీ విద్యాసంస్థల అధినేత, బిజినెస్ మ్యాన్ అయిన కొమ్మూరి ప్రతాపరెడ్డి తమ బ్యానర్ కు "సాయి ప్రగతి ఫిలిమ్స్ "అని నామకరణం చేసుకొని చిత్ర దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, సమర్పకులు అచ్చిరెడ్డి లతో కలిసి సంప్రదాయబద్ధంగా పంచకట్టులో దేవాలయానికి విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి బ్యానర్ ను ఆవిష్కరించారు. తమ ఇష్టదైవమైన సాయిబాబా సమక్షంలో ఈ ముగ్గురు ప్రముఖులు పంచకట్టులో కనిపిస్తున్న ఫోటోలు వారి ఫేస్ బుక్, వాట్సప్ గ్రూపులలో వైరల్ అవుతున్నాయి.

## గాయపడ్డ సింహం ఆనందాన్ని ఇచ్చింది: జేడీ చక్రవర్తి



**వుదయం సినిమా :** డిఫరెంట్ ఎంటర్టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం' తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. గాయపడ్డ సింహం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్టర్ జేడి చక్రవర్తి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

క్యారెక్టర్ ఆర్క్‌లో ఏదైనా చాలెంజ్ ఉంటే ఏ నటుడికైనా చాలా ఎక్సైటింగ్‌గా ఉంటుంది. ధర్మా క్యారెక్టర్ గ్లింప్స్ రిలీజ్ అయినప్పుడు ఒక విషయం చెప్పాను, మళ్లీ అదే చెబుతున్నాను. కమల్ హాసన్ గారు చేసిన క్యారెక్టర్లు ప్రపంచంలో ఎవ్వరూ చేయలేదు. అయితే 'గాయపడ్డ సింహం'లో యాక్టర్‌గా కాదు, క్యారెక్టర్ పరంగా ఆయనకు రాని అదృష్టం నాకు వచ్చిందని భావిస్తున్నాను. అలాంటి ఒక డిఫరెంట్ క్యారెక్టర్ ఇందులో చేశాను. ఒకే క్యారెక్టర్ ఫస్ట్ హాఫ్‌లో ఒక షేడ్, సెకండ్ హాఫ్‌లో మరో షేడ్ ఉండటం మామూలే. కానీ ఫస్ట్ హాఫ్, సెకండ్ హాఫ్ రెండింటిలో ఒకే విధంగా కనిపిస్తూ, రెండు షేడ్స్‌లో కనిపించడం నన్ను చాలా ఎక్సైట్ చేసింది. అది ఎలా అనేది మీరు సినిమా చూసి తెలుసుకోవాలి. అలా చేయడానికి నేను చాలా కష్టపడ్డాను అని చెప్పడం లేదు. కథలోనే ఆ బలం, మ్యాజిక్ కుదిరింది.

## గ్లామర్ డోస్ పెంచిన బ్యూటీ



**వుదయం సినిమా :** ప్రముఖ నటి రితిక నాయక్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఢిల్లీకి చెందిన ఈ యువతి మోడలింగ్ రంగం నుండి సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈమె 'అశోక వనంలో అర్జున కల్యాణం' అనే చిత్రంతో వెండితెరకు పరిచయం అయింది. ఈ సినిమాలో ఈ నటికి మంచి పాత్ర దొరకడం, ఈ చిత్రం కూడా ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ చిత్రం ద్వారా ఈమెకు తెలుగులో మంచి క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత రితిక 'హాయ్ నాన్న' సినిమాలో ఓ చిన్న పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. కొంతకాలం క్రితం ఈ నటి 'మిరాయ్' సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ మంచి విజయం సాధించడంతో ఈమె క్రేజ్ భారీగానే పెరిగింది. ఈ బ్యూటీ ఎక్కువ శాతం స్కిన్ షో చేయకుండా క్లాస్ అండ్ డీసెంట్ పాత్రలతోనే ఆకట్టుకుంది. సినిమాలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలో కూడా ఇంతకాలం పాటు ఈమె స్కిన్ షో జోలికి పోలేదు.

కానీ ఇప్పుడు మాత్రం ఈ చిన్నది రూటు మార్చింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీట్ పుట్టిస్తోంది. ఈమెకు సంబంధించిన ఫోటోలు పెద్ద ఎత్తున వైరల్ కావడం కూడా జరుగుతోంది.

## అగధ సింహా గా శ్రవణ్ రెడ్డి



**వుదయం సినిమా :**

ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రూపొందుతోన్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో మహాదేవి గా కామాక్షి భాస్కర్ల నటించారు. ఆమె పాత్ర ను ఇటీవలే రివీల్ చేశారు. ఈసారి ఇందులో కీలకమైన సింహా పాత్ర ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో శ్రవణ్ రెడ్డి 'సింహ'గా కనిపిస్తున్నారు. 'డర్టీ హరి' చిత్రంతో శ్రవణ్ రెడ్డి ని తెలుగు చిత్రసీమకు ఎంఎస్ రాజే పరిచయం చేశారు. చీకటి, పొగతో నిండిన నేపథ్యంలో, శ్రవణ్ రెడ్డి చేతిలో మండుతున్న కాగడాను పట్టుకుని ఉండగా, ఆ చీకటిని చీల్చుకుంటూ వస్తున్న ఏకైక కాంతి మూలం దాని జ్వాల మాత్రమే అని ఈ పోస్టర్ చిత్రీకరిస్తుంది. అతని తీవ్రమైన చూపు, అప్రమత్తమైన భంగిమ, మరియు నాటకీయమైన లైటింగ్ చూస్తే, సింహ భయం, రహస్యం, మరియు తెలియని శక్తుల మధ్య ప్రయాణిస్తున్న వ్యక్తి అని సూచిస్తున్నాయి. అతని చుట్టూ ఉన్న నీడలు మరియు అతను మోస్తున్న ప్రచండ జ్వాల, అతని పాత్ర ఒక ప్రమాదకరమైన మార్గంలో ఉందని, బహుశా సత్యాన్ని అన్వేషిస్తున్నాడని లేదా మానవ అవగాహనకు మించిన దేనినో ఎదుర్కొంటున్నాడని సూచిస్తున్నాయి.

## పెద్ది కోసం శ్రుతిహాసన్




**వుదయం సినిమా:** ప్రత్యేకగీతం మినహా 'పెద్ది' సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఇక ప్రత్యేకగీతం చిత్రీకరణకు రంగం సిద్ధమైంది. ఆ పాటలో ఆడిపాడనున్న కథానాయిక అన్వేషణ ఎట్టకేలకి పూర్తయింది. అగ్ర కథానాయిక శ్రుతిహాసన్ ఆ పాట కోసం రంగంలోకి దిగనున్నారు. మృణాల్ ఠాకూర్ మొదలుకొని పలువురు కథానాయికల పేర్లని చిత్రబృందం పరిశీలించింది. చివరికి శ్రుతిని ఖరారు చేసింది. ఈ నెల 26 నుంచే హైదరాబాద్ శివార్లలో తీర్చిదిద్దిన ప్రత్యేక సెట్‌లో పాటని చిత్రీకరించనున్నారు. శ్రుతిహాసన్ ప్రత్యేకగీతాల్లో ఆడిపాడటం కొత్తేమీ కాదు. ఇదివరకు 'ఆగడు' సినిమాలో 'జంక్షన్‌లో...' అంటూ మహేశ్‌బాబుతో కలిసి సందడి చేశారు. తెలుగులో ఆమె చేస్తున్న రెండో ప్రత్యేకగీతం 'పెద్ది' సినిమాలోనే. శ్రుతిహాసన్ ఇదివరకు రామ్‌చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో నటించారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్, జాన్వీ కపూర్ జంటగా రూపొందుతున్న 'పెద్ది' సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.

## నేడు ప్రేక్షకుల ముందుకు అప్సర



**వుదయం సినిమా :** ధర్మ కీర్తిరాజు హీరోగా నిఖిత స్వామి హీరోయిన్‌గా ఏప్రిల్ నేడు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం అప్సర. కె ప్రవీణ్ నాయక్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు శంకర్ రామ్ రెడ్డి నిర్మాత, పి కె హెచ్ దాస్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు రేణు కుమార్ సంగీతం అందించగా గిరీష్ కుమార్ ఎడిటర్. లవ్ ఏమోషన్ సెంటిమెంట్ ఇలా అన్నీ అప్సర సినిమాలో ఉండబోతున్నాయని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు, ఫ్యామిలీ మొత్తం కలిసి చూడదగ్గ సినిమాగా దర్శకుడు కె ప్రవీణ్ నాయక్ ఈ సినిమాను తెరకెక్కించారు. రేణు కుమార్ అందించిన సాంగ్స్ అన్నీ కుడా సినిమాకు హైలెట్ కాబోతున్నాయి, ధర్మ కీర్తిరాజు మరియు నిఖిత స్వామి కెమెస్ట్రి సినిమాకు అదనపు ఆకర్షణ కానుంది.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.